ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 29.05.2025 | సంపుటి :11 సంచిక : 310 | పేజీలు :12 వెల : రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## మెగా రాకెట్ మళ్లీ విఫలం

**వరుసగా మూడోసారి.. గాల్లోనే పేలిపోయిన ఎలాన్ మస్క్ 'స్టార్‌షిప్'**

**బ్రౌన్స్‌విల్(జనంసాక్షి):** అంతరిక్ష రంగంపై మరింత పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తోన్న అమెరికా వ్యాపార దిగ్గజం ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ సంస్థకు మరో ఎదురు దెబ్బ తగిలింది. సుదూర అంతరిక్ష యాత్రల కోసం ఈ సంస్థ రూపొందించిన స్టార్‌షిప్ మెగా రాకెట్ మళ్లీ విఫలమైంది. తొలుత ఇది విజయవంతంగానే నింగిలోకి దూసుకెళ్లినా.. దాదాపు అరగంట తర్వాత

మిగతా 2లో..



## దేశాన్ని వీడేదిలేదు

**'నన్ను చంపి.. ఇక్కడే పాతిపెట్టండి'..**

**అధికారం కోల్పోయే ముందు హసీనా వ్యాఖ్యలు**

వార్త 2లో

# ఒక తరం నిరుద్యోగులు

# మోసపోయారు

**గత పాలకులు గొర్రెలు,బర్రెలు మేపుకొమ్మన్నారు: సీఎం రేవంత్**



- విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న గత బీఆర్‌ఎస్ సర్కారు
- ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేశారు
- కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ
- భారాస నేతలను ఎక్కడికక్కడ నిలదీయండి
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు
- ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన సీఎం

**హైదరాబాద్(జనంసాక్షి):** గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్‌ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

మిగతా 2లో..

## తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా



# ఏకే సింగ్

**సిఫార్సు చేసిన సుప్రీం కోర్టు కొలీజియం**

**తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ టి.వినోద్‌కుమార్ మద్రాస్ హైకోర్టుకు బదిలీ**



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. ఆయన ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితు లయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

**కాళేశ్వరం నోటీసుల నేపథ్యం..**

**తాజా రాజకీయ పరిణామాలపై**

## కేసీఆర్, హరీశ్ మంతనాలు



2లో



## యాసంగి పంటనష్టం పరిహారం మంజూరు

2లో

**నష్టపోయిన 5,528 ఎకరాలకు రూ. 51.52 కోట్లను విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం**

**పరిహారం నేరుగా రైతుల ఖాతాల్లో జమ**



**ఎన్డీఎస్ఏ నివేదిక కాదది..**

## ఎన్డీఏ నివేదిక

**కేసీఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు: కేటీఆర్**

**హైదరాబాద్(జనంసాక్షి):** మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోపణలను ఎల్ అండ్ టీ ఖండించడం సంతోషమన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్‌ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ- సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ- పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని

మిగతా 2లో..

## 14 పంటలకు మద్దతు ధర పెంపు

**కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10-11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ భారీగా పెంచినట్లు ఆయన తెలిపారు. ఇందులో

మిగతా 2లో..

# యువత జీవితాల్లో వెలుగులు నిండాలి



- తెలంగాణ రాష్ట్ర జిడిపి పెరగాలి
- పర్యవేక్షణకు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించండి
- జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా సాంక్షన్ లెటర్‌ల పంపిణీ
- రాజీవ్ యువ వికాసం అమలుపై కలెక్టర్లతో డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష

**హైదరాబాద్(జనంసాక్షి):** రాష్ట్రంలోని లక్షలాదిమంది యువత శక్తి సామర్థ్యాలపై అపార విశ్వాసంతో ప్రభుత్వం వేల కోట్ల పెట్టుబడి సాయం చేస్తుంది, ఈ సహాయంతో యువత జీవితాల్లో వెలుగులు నిండాలి అదే సందర్భంలో రాష్ట్ర జిడిపి సైతం పెరిగేందుకు అవకాశం ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం సాయంత్రం మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి రాజీవ్ యువ వికాసం అమలు ప్రగతిపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. గత పది సంవత్సరాల కాలంలో కార్పొరేషన్ల ద్వారా మొక్కుబడిగా కార్యక్రమాలు నిర్వహించారు. కానీ ప్రజా ప్రభుత్వం మనసుపెట్టి రూపొందించిన రాజీవ్ యువ వికాసం గతానికి చాలా భిన్నంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. మొత్తం ఎనిమిది వేల కోట్ల పెట్టుబడితో ఐదు లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తున్నాము. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో పెద్ద ఎత్తున మానవ వనరుల వినియోగం జరుగుతుంది, వ్యాపార కార్యకలాపాలు విస్తృతంగా జరుగుతాయి తద్వారా రాష్ట్ర జిడిపి పెద్ద ఎత్తున పెరిగే అవకాశం ఉంది కాబట్టి యావత్ యంత్రాంగం ఈ పథకాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని డిప్యూటీ సీఎం అధికారులను కోరారు. ఆర్థిక సహాయం అందించాం, పని పూర్తయింది అని కాకుండా

మిగతా 2లో..



## ఎన్టీఆర్ నుంచి ప్రేరణ పొందాం

: ప్రధాని నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళి అర్పించారు. ఆయన తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడు.. దార్శనికత ఉన్న నాయకుడు అని కొనియాడారు.సినిమాల్లో ఎన్టీఆర్ పోషించిన పాత్రలను ఇప్పటికీ ప్రజలు తలచుకుంటూనే ఉంటున్నారని చెప్పారు. సమాజ సేవ, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేశారన్నారు. ఆయన నుంచి ప్రేరణ పొందినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేస్తోందని వివరించారు.



## ఈ సారి కుంభవృష్టే..


- ఐఎండీ అంచనా
- తేరుకున్న ముంబై.. కేరళ ఉక్కిరిబిక్కిరి
- బంగాళాఖాతంలో అల్పపీడనం..

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఈ సారి దేశంలో పుష్కలంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేస్తోంది.జూన్ నెలలో సాధారణం కంటే ఎక్కువ వానలు కురిసి, గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది. దీర్ఘకాలిక సగటు (166.9 మి.మీ.)తో పోలిస్తే 108% వర్షాలు

మిగతా 2లో..

# ట్రంప్, పుతిన్‌లు చర్చలకు కలిసిరావాలి





- కూర్చొని మాట్లాడుకుని సమస్యను పరిష్కరించుకుందాం
- నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటా.. జెలెన్‌స్కీ కీలక ప్రతిపాదన



**కీవ్(జనంసాక్షి):** రష్యా-ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణకు ప్రయత్నాలు జరుగుతోన్న తరుణంలో పుతిన్ సేనలు విరుచుకుపడుతున్నాయి.ఉక్రెయిన్ ఈశాన్య సుమీ ప్రాంతంలోని నాలుగు సరిహద్దు గ్రామాలను మాస్కో సీజ్ చేసింది. ఈ నేపథ్యంలో రష్యా దండయాత్రను ఆపడానికి శతవిధాలా ప్రయత్నిస్తున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజాగా కీలక ప్రతిపాదన చేశారు. "ద్వైపాక్షిక చర్చలకు పుతిన్‌కు ఇష్టం లేకపోతే.. త్రైపాక్షిక చర్చలైనా ఫర్వాలేదు. ఏ తరహా సమావేశానికి అయినా నేను సిద్ధమే" అని జెలెన్‌స్కీ ప్రతిపాదించారు. తనతోపాటు పుతిన్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కలిసి చర్చల్లో పాల్గొనాలనే ఉద్దేశంలో ఆయన పిలుపునిచ్చారు. అలాగే శాంతి ఒప్పందానికి రాకుండా ముందుకు వెళ్తున్న రష్యాపై అమెరికా ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. పుతిన్ దూకుడుపై అమెరికా అధ్యక్షుడు అసహనం వ్యక్తంచేస్తోన్న సంగతి తెలిసిందే. ఆయన నిప్పుతో ఆడుకుంటున్నారని అన్నారు. "ఇక్కడ నేను లేకుండా ఉండిఉంటే రష్యాకు చాలా చెడు జరిగి ఉండేది. చాలా చాలా నష్టం జరిగి ఉండేది. ఈ విషయాన్ని పుతిన్ తెలుసుకోవడం లేదు"

మిగతా 2లో..

## చెడు అంటే మూడో ప్రపంచ యుద్ధమేనా?

**ట్రంప్‌పై రష్యా మాజీ అధ్యక్షుడి ఆగ్రహం**


**మాస్కో(జనంసాక్షి):** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ నిప్పుతో ఆడుకుంటున్నారని, తాను అధ్యక్షుడి స్థానంలో లేకుంటే రష్యాకు చాలా చెడు జరిగి ఉండేదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై రష్యా మాజీ అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెడు ఏదైనా జరుగుతుందంటే అది కేవలం మూడో ప్రపంచ యుద్ధమే అని తాను నమ్ముతున్నట్లు దిమిత్రి పేర్కొన్నారు. ఈ విషయాన్ని ట్రంప్ అర్థం చేసుకుంటారని భావిస్తున్నట్లు

మిగతా 2లో..

**51 రాష్ట్రంగా చేరితే**

# గోల్డెన్ డోమ్ ఫ్రీ

- లేకుంటే 61 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది
- కెనడాకు ట్రంప్ ఆఫర్



**వాషింగ్టన్(జనంసాక్షి):** భవిష్యత్తులో అమెరికా గగనతలంలోకి ఏ క్షిపణీ ప్రవేశించకుండా, ఏ అణ్వాయుధమూ సమీపించకుండా 'గోల్డెన్ డోమ్ అనే అత్యంత ఆధునిక రక్షణ వ్యవస్థ నిర్మించేందుకు అగ్రరాజ్యం సిద్ధమైన సంగతి తెలిసిందే.ఈ ప్రాజెక్టులో చేరేందుకు పొరుగు దేశమైన కెనడా కూడా ఆసక్తి కనబర్చింది. దీనిపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ.. మరోసారి విలీన డిమాండ్‌ను లేవనెత్తారు. తమ దేశంలో 51వ రాష్ట్రంగా కెనడా చేరితే.. గోల్డెన్ డోమ్‌ను ఉచితంగా పొందొచ్చని వ్యాఖ్యానించారు. లేదంటే 61 బిలియన్ డాలర్లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. "అద్భుతమైన గోల్డెన్ డోమ్ వ్యవస్థలో కెనడా భాగం కావాలని నేను కోరుకుంటున్నా. ఇదే విషయాన్ని దేశానికి చెప్పా. అయితే విడిగా ఉంటూ ఈ వ్యవస్థలో చేరాలంటే కెనడాకు 61 బిలియన్ డాలర్ల మేర ఖర్చవుతుంది. అదే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరితే.. ఒక్క డాలర్ కూడా చెల్లించాల్సిన

మిగతా 9లో..

**పాకిస్థాన్ సరిహద్దు రాష్ట్రాల్లో**

## మాక్ డ్రిల్!



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో మే 29న మాక్‌డ్రిల్ నిర్వహించేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. గుజరాత్, పంజాబ్, రాజస్థాన్, జమ్మూ కశ్మీర్‌లోని ఆయా జిల్లాల్లో అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన తీరుపై స్థానికులకు అవగాహన

మిగతా 2లో..

## రాజ్యసభకు కమల్‌హాసన్

**ఎంఎన్‌ఎం-డీఎంకే అధికారిక ప్రకటన**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్‌ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. ఈ విషయాన్ని డీఎంకే-ఎంఎన్‌ఎం ఖరారు చేశాయి.ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో ఆరు, అస్సాంలో రెండు సీట్లు

మిగతా 2లో..

జనంసాక్షి www.janamsakshi.org
గురువారం 29.05.2025

# మెగా రాకెట్ మళ్లీ విఫలం

అది గాల్లోనే పేలిపోయింది. స్టార్‌షిప్ రాకెట్ ఇలా పేలిపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం.అమెరికా కాలమానం ప్రకారం.. మంగళవారం రాత్రి 7.36 గంటలకు టెక్సాస్‌లోని బ్రౌన్స్‌విల్ తీరంలోని వేదిక నుంచి స్పేస్‌ఎక్స్ దీన్ని ప్రయోగించింది. పునర్వినియోగం కోసం అభివృద్ధి చేసిన 123 మీటర్ల పొడవైన ఈ భారీ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. కొన్ని నిమిషాల తర్వాత తొలిదశలో బూస్టర్ ఈ రాకెట్ నుంచి విడిపోయి భూమికి దిశగా ప్రయాణం మొదలుపెట్టింది. కానీ, స్పేస్‌ఎక్స్ కంట్రోలర్స్‌కు బూస్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో ప్రణాళిక ప్రకారం.. నియంత్రిత్వ రీతిలో భూమిని తాకకుండా.. సముద్రంలో పడిపోయింది. మరోవైపు స్టార్‌షిప్ తన ప్రయాణాన్ని కొనసాగించి.. అంతరిక్షాన్ని చేరుకుంది. కానీ, నిర్ణీత కక్ష్యలోకి చేరుకున్న తర్వాత స్టార్‌షిప్ పేలోడ్‌లోని శాటిలైట్లను ప్రవేశపెట్టేందుకు వీలుగా తలుపులు తెరుచుకోలేదు. దాదాపు అరగంట తర్వాత స్టార్‌షిప్ కూడా నియంత్రణ కోల్పోయింది. గింగిరాలు తిరుగుతూ భూ వాతావరణంలోకి ప్రవేశించింది. కాసేపటికే హిందూ మహాసముద్రంలో కుప్పకూలింది. దీనిపై స్పేస్‌ఎక్స్ స్పందించింది. దీని నుంచి పాఠాలు నేర్చుకుంటామని తెలిపింది.కాగా.. స్టార్‌షిప్ మెగా రాకెట్ పేలిపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. ఈ ఏడాది జనవరి, మార్చిలో చేపట్టిన ప్రయోగాల్లోనూ ఈ భారీ రాకెట్లు గాల్లోనే పేలిపోయాయి. అయితే, గత రెండు సార్ల కంటే ఈ దఫా రాకెట్ ఎక్కువ దూరం ప్రయాణించిందని స్పేస్‌ఎక్స్ వెల్లడించింది.

## ఎన్డీఎస్‌ఏ నివేదిక కాదది.. ఏన్డీఏ నివేదిక

కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు-లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీ-వల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టు-కుని ఎన్డీఎస్‌ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్‌ఎస్పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్-బీజేపీ.. ఇటీవల బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ- అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్‌ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్‌ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితో పాటు- కాంగ్రెస్-బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం' అని ఎక్స్‌లో కేటీఆర్ రాసుకొచ్చారు.

# సనా ఎయిర్ పోర్టులో విధ్వంసం

### హూతీల ఆధ్వర్యంలోని ఆ విమానాశ్రయంలో చివరి విమానాన్ని కూడా ధ్వంసం చేశాం: ఇజ్రాయెల్


**యెమెన్(జనంసాక్షి):**యెమెన్‌లోని హూతీల రెబల్స్ ఆధీనంలోని సనా ఎయిర్ పోర్టుపై ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు విరుచుకుపడ్డాయి. అక్కడ ఉన్న విమానాలను ధ్వంసం చేసినట్లు ఇజ్రయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ప్రకటించారు. మంగళవారం హూతీ రెబల్స్ ఇజ్రాయెల్‌లోని లక్ష్యాలపై రెండు క్షిపణులతో దాడులు చేశారు. దీంతో టెల్ అవీవ్ ప్రతీకార దాడులు చేపట్టింది."మా ఎయిర్ ఫోర్స్ జెట్లు సనా ఎయిర్ పోర్టులోని హూతీ ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు చేశాయి. వారికి ఉన్న చివరి విమానాన్ని కూడా ధ్వంసం చేశాయి. ఇది వారికి స్పష్టమైన సందేశంతోపాటు.. మా పాలసీ ఏమాత్రం మారలేదన్న విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఇజ్రాయెల్‌పై ఎవరైతే దాడులు చేస్తారో వారు భారీ మూల్యం చెల్లించాల్సిందే" అని పేర్కొన్నారు. మరోవైపు హూతీ రెబల్స్ ఆధ్వర్యంలో మీడియా సంస్థలు కూడా సనా విమానాశ్రయంపై దాడులను ధ్రువీకరించాయి. ఈ ఏడాది మే నెలలో హూతీ రెబల్స్ ప్రయోగించిన క్షిపణులు బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో పడ్డాయి. దీంతో నాడు కొన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి. యెమెన్‌లోని హూతీ రెబల్స్ పాలస్తీనాలోని హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడులు చేపట్టిన విషయం తెలిసిందే. దీనికి తోడు ఈ బృందం ఎర్ర సముద్రంలో నౌకలను లక్ష్యంగా చేసుకోవడంతో.. అమెరికా సంకీర్ణ దళాలు కూడా యెమెన్‌ను లక్ష్యంగా చేసుకొన్నాయి. గత నెల చివర్లో ఆఫ్రికా నుంచి వచ్చిన అక్రమ వలసదారులతో నిండిన యెమెన్ కారాగారంపై అమెరికా జరిపిన దాడిలో 68 మంది మరణించారని, మరో 47 మంది గాయపడ్డారని హూతీ తిరుగుబాటుదారులు వెల్లడించారు. హూతీ తిరుగుబాటుదారుల ప్రాబల్యమున్న సాదా గవర్నరేటులో ఈ దాడి జరిగింది. ఈ కారాగారంలో బందీలంతా ఇథియోపియా తదితర ఆఫ్రికా దేశాల నుంచి సౌదీ అరేబియాకు అక్రమంగా వలసవెళ్తూ పట్టుబడిన వారు.

## తెలంగాణ కాంగ్రెస్ నేతలతో మీనాక్షి నటరాజన్ సమీక్ష

హైదరాబాద్(**జనంసాక్షి**): తెలంగాణ కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సమావేశమయ్యారు. హైదర్‌గూడలోని క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఆమె సమీక్ష నిర్వహిస్తున్నారు. ఇవాళ ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్, మల్కాజిగిరి లోక్‌సభ స్థానాల నేతలతో ఆమె సమావేశం ఏర్పాటు చేశారు. తొలుత ఆదిలాబాద్ లోక్‌సభ స్థానాల నేతలతో సమీక్షించారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులతో మీనాక్షి నటరాజన్ విడివిడిగా సమావేశం కానున్నారు.

# ఒక తరం నిరుద్యోగులు మోసపోయారు





చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోఠిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్‌ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్‌ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు.

## యాసంగి పంటనష్టం పరిహారం మంజూరు

**హైదరాబాద్,మే28(జనంసాక్షి):**తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆసరాగా నిలిచింది. రైతులకు ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పంట నష్ట పరిహారం నిధులను బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇటీవల వడగంట్ల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 29 జిల్లాల్లోని 5,528 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ అంచనా నివేదిక ప్రచారం ప్రభుత్వం రూ. 51.52 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మే నెలకు పంట నష్టపరిహారం నిధులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి తుమ్మల ప్రకటించారు.

కాళేశ్వరం నోటీసులు నేపథ్యం..

# తాజా రాజకీయ పరిణామాలపై కేసీఆర్, హరీశ్ మంతనాలు

**గజ్వెల్(జనంసాక్షి):** కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్‌రావుతో సమాలోచనలు జరిపినట్లు- సమాచారం.విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు-, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు-, కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏమిటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా ఆయన చర్చించినట్లు సమాచారం. మొత్తంగా సమాధానాలు సిద్ధం చేసుకుని కమిషన్ ముందుకు హాజరయ్యేలా కెసిఆర్ సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

## ట్రంప్, పుతిన్‌లు చర్చలకు కలిసిరావాలి

అని వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడి చేసిన సంగతి తెలిసిందే దానిపై కూడా ట్రంప్ తీవ్రంగా స్పందించారు."పుతిన్‌తో నాకు మంచి సంబంధాలే ఉన్నాయి. కానీ కొన్ని సార్లు ఆయనకు ఏం అవుతుందో అర్థం కావట్లేదు. పూర్తిగా పిచ్చిపట్టినట్లుగా ప్రవర్తిస్తున్నారు. అవసరం లేకపోయినా చాలా మందిని చంపేస్తున్నారు. ఇక్కడ నేను కేవలం సైనికుల గురించే మాట్లాడట్లేదు. కారణం లేకపోయినా ఉక్రెయిన్ నగరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్నారు. ఆయన ఉక్రెయిన్‌లో కొంత భూభాగాన్ని కాదు.. ఆ దేశం మొత్తాన్ని స్వాధీనం చేసుకోవాలని కోరుకుంటున్నారు. ఆయన దృష్టిలో అది సరైనదే కావొచ్చు.. కానీ, అది రష్యా పతనానికే దారితీస్తుంది" అని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రష్యా, ఉక్రెయిన్‌లు తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభిస్తాయని కొన్నిరోజుల క్రితం ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ ఆయన ప్రకటనకు తగ్గట్టుగా అడుగులు పడలేదు. దాంతో అధ్యక్షుడి మాటల్లో ఆ చికాకు కనిపిస్తోంది.

# దేశాన్ని వీడేదిలేదు

**'నన్ను చంపి.. ఇక్కడే పాతిపెట్టండి'..**

**అధికారం కోల్పోయే ముందు హసీనా వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ(**జనంసాక్షి**):బంగ్లాదేశ్ లో రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ జరిగిన ఆందోళనలతో నాటి ప్రధాని షేక్ హసీనా దేశం వీడిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆమె భారత్‌లో తలదాచుకుంటున్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌కు చెందిన అంతర్జాతీయ క్రైమ్ ట్రైబ్యునల్ ఆమెతోపాటు పలువురు మాజీ మంత్రులు, సలహాదారులు, మిలటరీ అధికారులపై అరెస్టు వారెంట్‌లు జారీ చేసింది. తాజాగా ఈ కేసులో విచారణ సందర్భంగా చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం ట్రైబ్యునల్‌కు కీలక విషయాలు వెల్లడించారు. దేశంలో అల్లర్లు తీవ్రమవ్వడంతో గతేడాది ఆగస్టు 4వ తేదీన సైనికాధికారులు హసీనా నివాసానికి వెళ్లి ఆమెను రాజీనామా చేయాల్సిందిగా కోరినట్లు ఇస్లాం పేర్కొన్నారు. అయితే అప్పటి అధికార అవామీ లీగ్ పార్టీకి చెందిన పలువురు అగ్ర నాయకులు దీనిని వ్యతిరేకించినట్లు తెలిపారు. ప్రధాని పదవి నుంచి వైదొలగాలని పార్లమెంట్ స్పీకర్ షిరిన్ షర్మిన్ చౌదరి సైతం ఆమెకు సూచించినట్లు చెప్పారు. అయినప్పటికీ దేశాన్ని వీడాలనే సూచనను హసీనా అంగీకరించలేదన్నారు. పారిపోవడం కంటే తనను అక్కడే కాల్చి చంపేయమని.. గణబంధన్‌లోనే పాతిపెట్టమని సైనికాధికారులను కోరినట్లు తెలిపారు. ఇష్టం లేకపోయినా.. అధికారుల ఒత్తిడి మేరకు తప్పని పరిస్థితుల్లో ఆమె దేశం వీడారని ట్రైబ్యునల్‌కు తెలిపారు. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా చోటుచేసుకున్న ఆందోళనల నేపథ్యంలో గతేడాది ఆగస్టు 5న షేక్ హసీనా స్వదేశాన్ని వీడి భారత్‌కు చేరుకొన్నారు. మరోవైపు ఆమెపై 100కు పైగా కేసులున్నాయి. ఇప్పటికే ఇంటర్నేషనల్ క్రైమ్ ట్రైబ్యునల్ ఆమెపై అరెస్టు వారెంట్ జారీ చేసింది. ప్రస్తుతం ఈ కేసు విచారణ కొనసాగుతోంది. ఈ క్రమంలోనే హసీనాను తమకు అప్పగించాలంటూ యూనస్ నేతృత్వంలోని బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం పలుమార్లు భారతకు దౌత్య సందేశాలు పంపింది.

# యువత జీవితాల్లో వెలుగులు నిండాలి

లబ్ధి పొందిన యువత లాభాలు ఆర్చిస్తున్నారా ?లేదా? ఎవరికైనా ఎక్కడైనా చిన్నచిన్న ఇబ్బందులతో వ్యాపారం నిర్వహించలేకపోతే అధికారులు జోక్యం చేసుకొని వారి వ్యాపారాలను పునరుద్ధరించాలని డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ల్లో సపోర్టు సిస్టం చక్కగా కొనసాగుతుంది అదే తరహాలో రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి పొందిన వారిని నిరంతరం పర్యవేక్షించేందుకు, అవసరమైన సహాయం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని డిప్యూటీ సీఎం సూచించారు. మొదటి సంవత్సరం ఈ పథకాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని భవిష్యత్తులో మరింతగా విస్తరించుకుందామని అధికారులకు సూచించారు. కోరి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాల పాటు యువత ఆశలు అడి ఆశలుగా మిగిలిపోయాయి, వారి జీవితాల్లో భరోసా కల్పించాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను మరియు క్యాబినెట్ సహచరుడు అయిన మంత్రి పొన్నం ప్రభాకర్, నాడు ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఉన్న రామకృష్ణారావు సుదీర్ఘ ఆలోచనలు చేసి రాజీవ్ యువ వికాసం పథకానికి రూపకల్పన చేశామని డిప్యూటీ సీఎం వివరించారు. ప్రభుత్వ ఆలోచనను అర్థం చేసుకొని సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ శ్రీధర్, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, కార్పొరేషన్ల ఎండీలు అంతా స్పందించి పథకాన్ని చివరి దశకు చేర్చినందుకు అందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఇదే కమిట్మెంట్తో ముందుకు పోతే ప్రభుత్వం ఆశించిన ఫలితాలు నూటికి నూరు శాతం సాధిస్తాం అన్నారు. జూన్ 2న సాయంత్రం నాలుగు నుంచి ఐదు గంటల మధ్య ప్రతి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్ యువ వికాసం పథకం కింద ఎంపికైన లబ్ధిదారులందరికీ శాంక్షన్ లెటర్లు అందజేయాలని సూచించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా , సాంస్కృతిక కార్యక్రమం, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఈ సందర్భంగా హాజరైన వారందరికీ వివరించాలని డిప్యూటీ సీఎం సూచించారు. ప్రజా ప్రభుత్వం ఎస్సీ కేటగిరి చట్టాన్ని తీసుకువచ్చింది ఆ చట్టం మేరకు రాజీవ్ వికాసం లబ్ధిదారుల ఎంపిక జరిగేలా, బీసీ కార్పొరేషన్ ద్వారా కూడా బీసీ జనాభా దామాషా ప్రకారం ఎంపిక జరగాలని అందుకు తగిన విధంగా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభకు కమల్‌హాసన్..

వీటిల్లో ఉన్నాయి. తమిళనాడుకు చెందిన అన్బుమణి రామదాస్, ఎం. షణ్ముగమ్, ఎన్. చంద్రశేగరన్, ఎం.మహమ్మద్ అబ్దుల్లా, పి.విల్సన్, వైగో ఎగువసభ పదవీకాలం జులై 25తో ముగిసింది. ప్రస్తుతం ఆ రాష్ట్ర అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దాంతో నాలుగు స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంటుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. విపక్ష ఇండియా కూటమిలో ఎంఎన్‌ఎం భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్‌ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఆయన 2018లో ఎంఎన్‌ఎం పార్టీని స్థాపించారు. అవినీతి, వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు, గ్రామాల సాధికారత కోసం దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్నాడీఎంకేకు ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల బలంతో ఒక్క రాజ్యసభ ఎంపీ గెలుస్తుంది. ఒకవేళ మరో అభ్యర్థిని కూడా గెలిపించుకోవాలని భావిస్తే అది భాజపా, పీఎంకే ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. భాజపా ప్రస్తుతం అన్నాడీఎంకే పక్షానే ఉంది. తప్పకుండా ఇరుపార్టీలు సహకరించుకునే అవకాశం ఉంది.

## పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్!

కల్పించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సరిహద్దు రాష్ట్రాలకు కేంద్రం సూచించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పౌర సన్నద్ధతపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మే 7న దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు.

## చెడు అంటే మూడో ప్రపంచ యుద్ధమేగా..

తెలిపారు. పుతిన్‌పై ట్రంప్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు వెల్లడించారు. రష్యా.. ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణకు సంబంధించి చర్చలు జరుగుతున్నప్పటికీ మాస్కో కీవ్‌పై భారీ వైమానిక దాడులకు పాల్పడుతోంది. కేవలం మూడు రోజుల్లోనే రష్యా తమ దేశంపై 900లకు పైగా డ్రోన్ దాడులకు పాల్పడినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఈ దాడులను చూస్తుంటే పుతిన్‌కు యుద్ధాన్ని ఆపే ఉద్దేశం ఉన్నట్లు లేదని అన్నారు. కీవ్‌పై మరిన్ని క్షిపణులు ప్రయోగించడానికి మాస్కో సన్నద్ధం అవుతున్నట్లు నిఘా వర్గాలు తెలిపాయని వాపోయారు. ఇకనైనా దాడులకు పాల్పడకుండా రష్యాను కట్టడి చేసేందుకు అమెరికా, యూరప్‌లు ఆ దేశంపై కఠిన ఆంక్షలు విధించాలని కోరారు.ఈ విషయంపై తాజాగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడుతూ..పుతిన్‌పై తీవ్ర విమర్శలు చేశారు.

# ఈ సారి కుంభవృష్టే..



కురుస్తాయని తెలిపింది. జూన్ నుంచి సెప్టెంబరు మధ్య సగటు (87 మి.మీ.) కంటే 106% వర్షపాతం నమోదవుతుందని పేర్కొంది. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా, చుట్టుపక్కల ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువగాబీ వాయవ్య భారతదేశంలో సాధారణంగా, ఈశాన్య రాష్ట్రాల్లో తక్కువగా వర్షాలు పడతాయని తెలిపింది. మధ్య, దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో కూడా సాధారణ సగటుకు మించిన వానలు పడతాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. మరోవైపు పసిఫిక్ ప్రాంతంలో ఎల్‌నినో తటస్థంగా ఉంది. ఈసారి రుతుపవనాలపై ఎల్‌నినో ప్రభావం చూపబోదని ఐఎండీ తెలిపింది. రుతుపవనాలు వచ్చీ రావడంతోనే కుండపోత వానలు పడిన ముంబయిలో 24 గంటల వ్యవధిలో 106 మి.మీ. సగటు వర్షపాతం నమోదైంది. సోమవారంతో పోలిస్తే మంగళవారం పరిస్థితి కొంత మెరుగుపడింది. సబర్బన్ రైళ్లు, బస్సులు ఆలస్యంగానైనా నడుస్తున్నాయి. దక్షిణ ముంబయిలోని పలు ప్రాంతాలు ఇంకా వరదనీటిలోనే ఉన్నాయి. కేరళలో భారీ వానలు మంగళవారం కూడా సాధారణ జనజీవనాన్ని స్తంభింపజేశాయి. వృక్షాలు కూలిపోయి రైలుపట్టాలపై పడటంతో అనేక రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. నీటమునిగిన ప్రాంతాల నుంచి ప్రజల్ని పడవల్లో తరలిస్తున్నారు. తిరువనంతపురం సమీపంలోని కల్లార్ వద్ద భారీ కొండచరియలు విరిగిపడటంతో రహదారులపై రాకపోకలకు అంతరాయం తప్పలేదు. మహారాష్ట్రలోని మరాఠ్వాడా ప్రాంతంలో వరద ఉధృతికి కొట్టుకుపోవడం వల్ల నలుగురు, విద్యుదాఘాతం వల్ల ఒకరు చనిపోయారు. తిరువనంతపురం, కొల్లం, అలప్పుజ, ఎర్నాకుళం, కోజికోడ్, కన్నూర్ తదితర జిల్లాలకు ఆరెంజ్ ఎలర్ట్ జారీ అయింది. కేరళలో పంటలు నీటిలో కొట్టుకుపోయి రూ.కోట్లలో నష్టం వాటిల్లింది.

**బంగాళాఖాతంలో అల్పపీడనం..**

వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా తీరానికి సమీపంలో మంగళవారం అల్పపీడనం ఏర్పడింది. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అల్పపీడనం పశ్చిమబెంగాల్ వైపు కదులుతూ గురువారంలోగా తీవ్ర అల్పపీడనంగా బలపడుతుందని అంచనా. గురువారంనాటికి వాయుగుండంగా బలపడొచ్చని కొన్ని మోడళ్లు సూచిస్తున్నాయి. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలకు అవకాశముందని ఐఎండీ తెలిపింది. బీ మంగళవారం ఉదయం నుంచి రాత్రి 7 గంటల వరకు శ్రీకాకుళం జిల్లా రావివలసలో 80 మి.మీ., విజయనగరం జిల్లా రాజాంలో 87.25 మి.మీ. వర్షం కురిసింది.

# 14 పంటలకు మద్దతు ధర పెంపు

భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్‌పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్‌పీ కోసం రూ.2.7లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లుతో పాటు అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు.మరోవైపు, ఏపీలోని బద్వేల్- నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది.

**ఏ పంటకు ఎంఎస్‌పీ ఎంత పెంచారంటే..**

వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్‌పై కనీస మద్దతు ధర కేంద్రం పెంచింది. వీటిలో వరి



సాధారణ, గ్రేడ్- ఏలకు రూ.69 పెంచగా.. జొన్నలు రూ. 328బీ సజ్జలు రూ.150బీ రాగులు రూ.596బీ మొక్కజొన్న రూ.175బీ కందిపప్పు రూ.450బీ పెసర రూ.86బీ మినుములు రూ.400బీ వేరుశెనగ రూ.480బీ పొద్దుతిరుగుడు రూ.441బీ సోయాబీన్ రూ.436బీ కుసుమలు రూ.579బీ వలిశలు (గడ్డినువ్వులు) రూ.820బీ పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధరను పెంచారు.

# సరస్వతీ పుష్కర పనుల్లో చేతివాటం

- రూ.25 కోట్ల పనుల్లో లోపించిన నాణ్యత..
- కాళేశ్వరంలో వెక్కిరిస్తున్న అభివృద్ధి పనులు..
- విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/మహాదేవపూర్, (జనంసాక్షి):** మంత్రి ఇలాఖాలో చేసిన అభివృద్ధి పనులు చూపరులను వెక్కిరిస్తున్నాయి.. పనులు పూర్తిచేసిన 20 రోజులకే పగుళ్లు బారుతున్నాయి.. రూ.25 కోట్లతో సరస్వతి పుష్కరాల పేరా అభివృద్ధి నిధులు మంజూరు అయితే ఆ పనులు నాణ్యత లేకుండా నిర్మించి కోట్లను కొల్లగొట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. కొన్ని ఏళ్ల పాటు శాశ్వతంగా ఉండేలా నిర్మించాల్సిన అభివృద్ధి పనులు ఆదిలోనే పగుళ్లు ఏర్పడి నాణ్యతకు తిలోదకాలు ఇస్తున్నాయి.. అటు పాలకులు, ఇటు అధికారులు పర్యవేక్షణ చేయని కారణంగా కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేసి చేతులు దులుపుకున్నారనే విమర్శలు స్థానికంగా గుప్పుమంటున్నాయి.. రాష్ట్రంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఒక మంత్రి ఇలాఖాలో ఇటువంటి దారుణ పరిస్థితి ఉండడం వెనుక మతలబు ఏమిటని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు..

**నాణ్యతా లోపం.. పర్యవేక్షణ లేని వైనం..**

అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. పర్యవేక్షణ చేయాల్సిన అధికారులు పట్టించుకోవడమే మానేశారు. వారు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండడంతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజాధనం వృథా అవుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం సరస్వతి పుష్కరాలను పురస్కరించుకుని అభివృద్ధి పనుల నిర్వహణకు రూ.25కోట్లు మంజూరయ్యాయి. మంథని ఎమ్మెల్యే, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సరస్వతి పుష్కరాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినా పనుల్లో నాణ్యత లోపించి విమర్శల పాలవుతున్నారు. నిర్లక్ష్యపు పనులతో ప్రభుత్వానికి తన అసమర్థతను చాటి చెప్పుకున్నట్లు అయింది. కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం, గోదావరి నది ప్రధాన ఘాటు, సరస్వతి ఘాటు వద్ద వివిధ అభివృద్ధి పనులు చేపట్టగా పుష్కరాలు ముగిసిన కొద్దిరోజులకే అభివృద్ధి పనులు పగుళ్లు బారుతున్నాయి. చాలా చోట్ల పనుల్లో నాణ్యత కొరవడినట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. సీసీ పనుల్లో తక్కువ సిమెంట్, ఎక్కువ ఇసుక కలిపి నాణ్యత లేకుండా ఆగమాగం పనులు నిర్వహించి చేతులు దులుపుకు న్నారు. కొద్దిరోజులకే అవి పగుళ్లు బారి పగిలిపోయే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**పైన పటారం లోన లొటారం..**

కాళేశ్వరం అభివృద్ధి పనులు ఆగమేఘాల మీద చేయించి, హడావుడిగా రంగులు అద్ది, కనుచూపుకు బాగానే వేసినట్లు అనిపిస్తున్నా 'పైన పటారం లోన లొటారం' అన్న చందంగా పనుల పరిస్థితి ఉంది. ఇప్పటికే కొన్నిచోట్ల చేసిన సీసీ పనుల్లో పెచ్చులూడి కనిపిస్తోంది. కమీషన్లకు కక్కుర్తి పడుతుండడంతోనే పనుల్లో నాణ్యత లోపించిదనే విమర్శలు వినిపిస్తు న్నాయి. సరస్వతి ఘాటు వద్ద సుమారు 20రోజుల క్రితం కాంట్రాక్టర్లను ఒత్తిడికి గురిచేసి కోట్లాది రూపాయల నిధులతో సీసీతో మెట్లు నిర్మించారు. ఆ వెంటనే రంగులు అద్దించారు. ప్రస్తుతం ఆ మెట్లు పగుళ్లు ఏర్పడి దర్శనమిస్తున్నాయి. శాశ్వత ప్రాతిప దికన నిర్మించిన ఇలాంటి పనులు ఆదిలోనే పగుళ్లు బారడం విమర్శలకు తావిచ్చినట్లు అయింది. మరి ఓ మంత్రి ఇలాఖాలో ఇలాంటి నాణ్యత లేని పనులు నిర్మించడం ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చినట్లు అయింది.

## బంగాళాఖతంలో బలపడిన అల్పపీడనం

**విశాఖపట్నం, మే28 (జనంసాక్షి) :** బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడిందని వాతావరణ శాఖ తెలిపింది. ఏపీలో పూర్తిగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. వాయవ్య బంగాళాఖాతంలో అల్పపీడనం బలపడింది. ఇది ఉత్తర దిశగా కదులుతూ రాబోయే 24 గంటల్లో వాయుగుండంగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. దీని ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో ఉత్తర కోస్తాలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. ఈ నెల 26న మహబూబ్‌నగర్‌లోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. ఇవి ఆదిలాబాద్ వరకు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## మున్నూరుకాపును మంత్రివర్గంలోకి తీసుకోవాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు చోటు కల్పించాలి
- టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి విజ్ఞప్తి



**హైదరాబాద్, మే 28 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని బిసి జనాభాలో అత్యధిక శాతం ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు త్వరలో విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో సిఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు బి.మహేష్ కుమార్ గౌడ్ లకు విజ్ఞప్తి చేశారు. గతంలో అన్ని ప్రభుత్వాలు మున్నూరు కాపులకు మంత్రివర్గంలో చోటు కల్పించాయనీ, తెలంగాణలో అత్యధిక జనాభా కలిగి ఉండి, ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసే శక్తిగా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి ప్రస్తుత మంత్రివర్గంలో చోటు లేకపోవడం దురదృష్టకరమని, ఈసారి విస్తరించబోయే రాష్ట్ర మంత్రివర్గంలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మున్నూరు కాపుల కృషి ఎంతో ఉందనీ, నామినేటెడ్ పోస్టుల్లోనూ సముచిత స్థానం కల్పించాలని శేర్ నర్సారెడ్డి కోరారు.

## ఎంజెపి డిగ్రీ సీట్ల కేటాయింపు జాబితా విడుదల

- ఇంటర్‌లో మెరిట్ ఆధారంగా సీట్ల కేటాయింపు
- సీటు వచ్చిన విద్యార్థులు జూన్ 6వ తేదీ లోగా రిపోర్ట్ చేయాలి
- గడువు తేదీ లోగా రాకపోతే సీటు రద్దు
- అందుబాటులో 9260 సీట్లు
- ఎంజేపి సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు



**హైదరాబాద్, మే 28 (జనంసాక్షి) :** బీసీ గురుకుల డిగ్రీ కాలేజీలో 2025-26 విద్యా సంవత్సరానికి అర్హత సాధించిన విద్యార్థుల జాబితా వెబ్ సైట్ లో అందుబాటులో ఉందని సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ జాబితా అభ్యర్థుల మెరిట్, సీటు లభ్యత (సీటు మ్యాట్రిక్స్), వారు ఇచ్చిన ప్రాధాన్యతల ఆధారంగా తయారు చేయబడిందని ఆయన తెలిపారు . విద్యార్థులు తమ సీటు కేటాయింపు స్థితిని అధికారిక వెబ్‌సైట్ **https://tgrdccet.cgg.gov.in/TGRDCWEB/** లేదా **https://mjptbcwreis.telangana.gov.in** ద్వారా తెలుసుకోవచ్చు అని ఆయన పేర్కొన్నారు. సీటు కేటాయింపు పొందిన విద్యార్థులు 30.05.2025 నుండి 06.06.2025 లోగా తమకు కేటాయించిన కళాశాలకు వెళ్లి అవసరమైన డాక్యుమెంట్లు ఇచ్చి అడ్మిషన్ లో తీసుకోవాలని ఆయన తెలిపారు. నిర్ణీత గడువు లోగా హాజరుకాకపోతే సీటు రద్దు అవుతుందన్నారు. ఇది మొదటి జాబితా మాత్రమే అని, ఇంకా ఖాళీ సీట్లు ఉంటే మరిన్ని కేటాయింపులు చేస్తా మన్నారు. మొదటి జాబితా లో సీటు రాకపోయిన విద్యార్థులు తదుపరి జాబితాను వెబ్‌సైట్‌లో చూడవచ్చని, ఇంకా సమాచారం కోసం 040-23328266 నంబర్‌కి కాల్ , లేదా **mjptbcwreis14@gmail.com** కు మెయిల్ పంపించాలని ఆయన కోరారు.

## బహుముఖ ప్రజ్ఞాశాలి సురవరం ప్రతాపరెడ్డి


- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి
- తెలుగు యూనివర్సిటీ నూతన లోగో ఆవిష్కరణ




**హైదరాబాద్, మే 28 (జనంసాక్షి) :** బహుముఖ ప్రజ్ఞాశాలి, తెలంగాణ పోరాటం, సామాజిక స్ఫూర్తి ప్రధాత సురవరం ప్రతాప రెడ్డి అని, అంత గొప్ప వ్యక్తి పేరు తెలుగు యూనివర్సిటీకి పెట్టడం హర్షనీయమని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. బుధవారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం ఆడిటోరియంలో సురవరం ప్రతాప రెడ్డి 129వ జయంతి సభకు చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి పేరు ఉమ్మడి రాష్ట్రంలోనే తెలుగు యూనివర్సిటీకి పెట్టాల్సిందని అభిప్రాయ పడ్డారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంతటి గొప్ప వ్యక్తి పేరు తెలుగు యూనివర్సిటీకి పెట్టడం చరిత్రాత్మకం అని అన్నారు. కవి, రచయిత, ప్రముఖ సంపాదకులు, సామాజికవేత్త, ఎమ్మెల్యేగా ఇలా అనేక రంగాల్లో సురవరం ప్రతాపరెడ్డి చేసిన సేవలు అజరామరం అని చిన్నారెడ్డి పేర్కొన్నారు. సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అయిన సురవరం ప్రతాపరెడ్డి గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చిన్నారెడ్డి అన్నారు. ప్రస్తుతం గ్రంథాలయాలు ఈ స్థాయిలో ఉన్నాయంటే సురవరం శతాబ్దం క్రితం వేసిన పునాదే కారణం అని చిన్నారెడ్డి తెలిపారు. రెడ్డి హాస్టల్స్ నిర్వహించడమే కాకుండా ఇతర సామాజిక వర్గాల హాస్టల్స్ ఏర్పాటుకు తోడ్పాటును అందించిన మహనీయులు సురవరం అని, దళితులు, ఇతర వర్గాల అభ్యున్నతి కోసం సురవరం పాటు పడ్డారని చిన్నారెడ్డి వివరించారు. ఈ నేపథ్యంలో సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నూతన లోగో ను చిన్నారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, తెలంగాణ సాహిత్య పరిషత్ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎల్లూరి శివారెడ్డి, తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వెలుదండ నిత్యానంద రావు, అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మూర్తి, ప్రముఖ కవి, రచయిత సంగిశెట్టి శ్రీనివాస్, సురవరం ప్రతాపరెడ్డి కుమారులు సురవరం విష్ణు వర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొని సురవరం ప్రతాపరెడ్డి గురించి మాట్లాడారు.

## భూ సర్వేలో సర్వేయర్లది కీలకమైన పాత్ర

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ రూరల్, మే28 (జనంసాక్షి) :** భూ సర్వేల నిర్వహణలో సర్వేయర్లది ముఖ్యమైన పాత్ర అని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్లో సర్వే కిట్లను అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ వారికి కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని అమలు చేస్తుందని అన్నారు.ఈ చట్టాన్ని అనుసరించి భూ సమస్యలను సర్వేయర్లు పరిష్కరించాలన్నారు. శిక్షణ కాలంలో అధికారుల నుంచి అన్ని విషయాలను సమగ్రంగా తెలుసుకొని క్షేత్రస్థాయిలో భూ సర్వేలు పకడ్బందీగా నిర్వహించాల న్నారు. కాగా జిల్లాలో 113 మంది లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజులపాటు ఉదయం, సాయంత్రం రెండు పూటలా శిక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వేయర్ సుదర్శన్,లైసెన్స్ సర్వేయర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ములుగు ప్రతినిధి, మే 28(జనంసాక్షి) :** సీజనల్ వ్యాధుల పట్ల వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో వర్షాకాలంలో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంపై జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మీటింగ్ నిర్వహించారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగు చికెన్ గునియా మెదడు వాపు మొదలగు కీటక జనిత వ్యాధుల పట్ల సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని, కీటక జనిత వ్యాధుల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు గ్రామ గ్రామాన నిర్వహించాలని వైద్య ఆరోగ్యశాఖను కోరారు. ములుగు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ ప్రొవైడర్స్, ఆర్బి ఎస్కే వైద్యాధికారులు, ఎంసిఎచ్ వైద్యాధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, జిల్లా మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రాపిడ్ యాక్షన్ టీమ్మును ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఆంటీ లార్వా ,ఆంటీ అడల్స్ లాంటి ముందస్తు చర్యలపై సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా తయారు చేసుకోవాలని,హై రిస్క్ గ్రామాలను గుర్తించాలని తెలుపుతూ, దోమతెరలను పంపిణీ, మలేరియా వ్యాధి నిర్ధారణ ఆర్డిటి పరీక్షల కిట్లను, డెంగు కిట్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిల్వలు ఉంచాలని ప్రోగ్రాం ఆఫీసర్లకు సూచించారు. ఆంటీ లార్వా ఆంటీ అడల్స్ వినియోగించే టీమో పాస్, మలాథియాన్, పైరిత్రిన్ రసాయనాలను సమకూర్చుకొని ఆంటీ లార్వా ఆంటీ అడల్స్ కార్యాచరణను అమలు చేయాలని తెలిపారు. వరద ముంపు గ్రామాలలో, ప్రసవానికి దగ్గరలో వున్న గర్భిణీ స్త్రీలను తరలించుటకు వీలుగా ముందస్తు ప్రణాళికలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వారిగా తయారు చేసుకొవాలని, గర్భిణీ స్త్రీల జాబితాను జిల్లా ప్రధాన ఆస్పత్రి సూపర్డెంట్ కు మరియు ఎటునాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరిఇన్ డెంట్ పంపించాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల మందులను కూడా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనిల్వ ఉంచుకోవలని మెడికల్ ఆఫీసర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీశ్, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ ఐటీడీఏ, ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ క్రాంతి కుమార్, కమ్యూనిటీకి హెల్త్ సెంటర్ ఏటూరు టనాగారం సూపరిండెంట్ డాక్టర్ సురేష్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ చంద్ర కాంత్, డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, మానిటరింగ్ సూపర్వైజర్స్ వెంకట్ రెడ్డి, సురేష్ బాబు, సబ్ యూనిట్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, జిల్లా స్టోర్ ఫార్మసీ ఆఫీసర్ వినోదర్, డీఈవో కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వివాహేతర సంబంధంతో ఆత్మహత్య


**గద్వాల, మే 28(జనంసాక్షి) :** వివాహేతర సంబంధం ఆత్మహత్యకు దారితీసింది. ఈ కారణంగా ఒకరు ఆత్మహత్య చేసుకోగా, మరొకరు ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న సంఘటన జోగులాంబ గద్వాల్ జిల్లా రాజోలిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజోలికి చెందిన మహిళ (32)కు భర్త, కుమార్తె ఉన్నారు. ఇదే గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న పుల్లన్నతో మహిళకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నెల 12న ఇద్దరూ గ్రామం విడిచి వెళ్లిపోయారు. ఈ ఘటనపై అప్పట్లో స్థానిక పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. కుమార్తెను చూడాలనిపించి మహిళ.. ఈనెల 25న గ్రామానికి వచ్చి ఇష్టపూర్వకంగానే అతనితో వెళ్లినట్లు పోలీసుల ఎదుట చెప్పింది. దీంతో ఇద్దరినీ పోలీసులు ఇళ్లకు పంపించారు. ఈ క్రమంలో రెండు కుటుంబాల మధ్య గొడవలు జరగడంతో 27న పుల్లన్న ఎలుకల మందు తాగడంతో కర్నూలు ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ విషయం తెలియడం, మరో వైపు భర్త కూడా తీవ్రంగా బాధపడుతుండటంతో మనస్తాపానికి గురైన మహిళ.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ

- దండుగులను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, మే 28 (జనంసాక్షి) :** మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌నగర్‌లో మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ కలకలం సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడి కుటుంబాన్ని లేఖలో లక్ష్యంగా చేసుకున్నారు. రూ.50 లక్షలు ఇవ్వకపోతే కూన రవీందర్‌గౌడ్ కుమారుడు కూన రాఘవేందర్ గౌడ్‌ను చంపుతామని అందులో పేర్కొన్నారు. రెండు ఇళ్లను బాంబులతో పేల్చేస్తామని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ముందు వస్తువులు ధ్వంసం చేసి అక్కడ లేఖను ఉంచారు. ఈ క్రమంలో జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టుల లేఖ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న మావోయిస్టుల పేరుతో నిందితులు లేఖ రాశారు. వారిని కూన రాఘవేందర్‌గౌడ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజు, అతడి స్నేహితుడిగా గుర్తించారు. నిందితుల వద్ద నాటుబాంబులు, 3 సెల్‌ఫోన్లు, 2 బెదిరింపు లేఖలను స్వాధీనం చేసుకున్నారు. నాటుబాంబులను వారు విజయనగరంలో కొనుగోలు చేసినట్లు తెలిసింది. కారుపై ఎరుపు రంగు టవల్‌లో లేఖ పెట్టి వెళ్లిపోయారు. ఘటన ఈ నెల 21న జరిగినట్లు రాఘవేందర్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల్లో ఓ వ్యక్తి మాస్క్ ధరించి వచ్చినట్లు గుర్తించారు. తాజాగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.

## బాసర ఆర్జీయూకెటిలో నోటిఫికేషన్ విడుదల



**బాసర, మే 28(జనంసాక్షి) :** ఆర్జీయూకేటీ- బాసర, మహబూబ్ నగర్ సెంటర్ లలో ఆరు సంవత్సరాల సమీకృత విద్యా విధానంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించుటకు అడ్మిషన్ నోటిఫికేషన్ ను వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ విడుదల చేశారు. గ్రామీణ పేద విద్యార్థులకు 2008వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ విశ్వవిద్యాలయం సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ఏర్పాటయిందని, తదనుగుణంగా ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నామని తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేద విద్యార్థులు పొందుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. నోటిఫికేషన్ వివరాలు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యూ. ఆర్ జి యు కే టి. ఏసి. ఇన్ వెబ్ సైట్ ను సందర్శించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఓయస్డి ప్రొఫెసర్ మురళీ దర్శన్, కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్, కో కన్వీనర్ డాక్టర్ దేవరాజు, అసోసియేట్ డీన్ డాక్టర్ విటల్, మంతపురి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడిగా పాక వెంకట సత్యనారాయణ

- ప్రమాణం చేయించిన ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ, మే 28 (జనంసాక్షి) :** రాజ్యసభ సభ్యుడిగా బిజెపికి చెందిన పాక వెంకట సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం మధ్యాహ్నం సత్యనారాయణ చేత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్‌ఖడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్, ఎంపీ లక్ష్మణ్, ఏపీ మంత్రి సత్య కుమార్ హాజరయ్యారు. విజయసాయి రెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖాళీ స్థానానికి పాక సత్యనారాయణ అభ్యర్థిని బీజేపీ ప్రకటించింది. ఏపీ నుంచి బీజేపీ ఎంపీగా పాక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏప్రిల్ 2028 వరకు సత్యనారాయణ పదవిలో కొనసాగనున్నారు. 1961లో ఏపీలోని భీమవరంలో పాక సత్యనారాయణ జన్మించారు. 15ఏళ్ల వయస్సులోనే అంటే 1976లో ఆయన ఆర్‌ఎస్‌ఎస్‌లో చేరారు. ఆర్‌ఎస్‌ఎస్‌లో పాక సత్యానారాయణ క్రియాశీలకంగా పనిచేశారు. 1980లో బీజేపీలో చేరిన పాక.. ఆ తరవాత భీమవరం మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 1996 లోక్‌సభ ఎన్నికల్లో నరసాపూర్ నుంచి బీజేపీ తరపున పోటీ- చేసి ఓడిపోయారు. ఆ తరువాత 2006 ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ- చేసి ఓటమిని చవిచూశారు. 2006 నుంచి 2010 వరకు భీమవరం జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. అలాగే 2012 నుంచి 2018 వరకు ఏపీ బీజేపీ అధికార ప్రతినిధిగా ఉన్నారు. అలాగే 2014లో ఉమ్మడి ఏపీ ఎన్నికల మేనిఫెస్టో ముసాయిదా కమిటీ- సభ్యుడిగా ఉన్నారు. 2018 నుంచి 2021 వరకు బీజేపీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడిగా పాక సత్యనారాయణ పనిచేశారు. ప్రస్తుతం ఆయన బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ- చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఇక.. విజయసాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి కూటమి ప్రభుత్వం పాక సత్యనారాయణను నామినేట్ చేసింది. 2025, మే 6న ఆయన ఏకగ్రీవంగా ఎన్ని-కై-నట్లు- కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ క్రమంలో ఈరోజు రాజ్యసభ సభ్యుడిగా పాక సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు.

## 12 లక్షలు లంచం డిమాండ్

- ఆర్ఐ కృష్ణను అరెస్ట్ చేసిన ఎసిబి

**రంగారెడ్డి, మే 28 (జనంసాక్షి) :** అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో లంచగొండి అధికారి చిక్కాడు. పట్టాదార్ పాస్ పుస్తకంలో 7 గుంటల స్థలం నమోదుకు లంచం డిమాండ్ చేసిన ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణని అధికారులు అరెస్ట్ చేశారు. రూ.12లక్షలు ఇస్తే భూమిని పాస్‌బుక్‌లో నమోదు చేస్తానని బాధితుడిని కృష్ణ బెదిరించాడు. ఆర్ఐతో మాట్లాడిన కాల్ రికార్డులను బాధితులు ఎసిబి అధికారులకు ఇచ్చారు. దీంతో ఆర్ఐ కృష్ణను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు.





# బొగ్గు పెల్లకే నోరుంటే.. అదే మునీర్ గొంతుక

సింగరేణి అపూర్వ కార్మికోద్యమాల నేల.. మందమర్రి, బెల్లంపల్లి, రామకృష్ణాపురం మరియు శ్రీరాంపూర్ బొగ్గు గనుల ప్రాంతం లో మునీర్ నిర్వహించిన పాత్ర మనందరిని అబ్బుర పరుస్తుంది . ఒక జర్నలిస్ట్ గాను, గతం లో కమ్యూనిస్టుపార్టీ కార్మికసంఘాలలో అతని చొరవ లేని సంఘటన ఒక్కటీ లేదంటే అతిశయోక్తి కాదు.

కార్మికుల సమస్యలను ముందుగానే పసిగట్టి ఎలుగెత్తి చాటడం లో అతనిది ఒక ప్రత్యేక మైన శైలి. విప్లవ కార్మిక సంస్థ సింగరేణి కార్మిక సమాఖ్య ఒక్క స్టేట్మెంట్ ద్వారానో, ఒక్క వాల్ పోస్టర్ ద్వారానో లేదా ఒక కరపత్రం ద్వారానో పిలుపునిచ్చిన అనేక సమ్మెలు విజవంతం కావడం వెనక ఇక్కడి లోకల్ విలేఖరుల ప్రమేయం ఎంత ఉందో ఇక్కడి కార్మికులకు తెలియని విషయం కాదు.


అప్పుడు మునీర్ పేరును పోలీసులు పలుమార్లు ప్రత్యేకంగా ప్రస్తావించడం గురుంచి అనేక దిన పత్రిక ల్లో వచ్చేది. కార్మికరంగంలో అతనికున్న అపార అనుభవం పత్రికారంగంలో అతని స్థానాన్ని ఎక్కడికో తీసుకెళ్లింది. ఒక గ్రామీణ విలేఖరి ఒక రాష్ట్ర స్థాయికి ఎదగడం అంత ఆషామాషీ వ్యవహారం కాదు. అతని జీవితం, అతని అనుభవం కొత్త తరాలకు మనిషి ఎలా జీవించాలో, ఎలా కష్టాలను అధిగమించుకుంటూ.. ముందుకు సాగాలో తెలియజేస్తుంది.

తన వెంట కుంటుంబాన్ని, మిత్రుల్ని నడిపించడంలో మునీర్ వ్యక్తిత్వం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. బహుశా , అదే మునీర్ జీవిత విజయ రహస్యం కావచ్చు. సమాజంలో ఒక శక్తి లాగా ఎదిగిన (larger than life..అని ఇంగ్లీష్‌లో అంటారు) మునీర్ లాంటి వ్యక్తుల గురుంచి తెలుసుకోవడం అంటే అప్పటి ,ఇప్పటి సమాజాన్ని అర్థం చేసుకోవడానికి ఒక మంచి అవకాశం మనకు అంది వచ్చినట్టే.. తన జీవితం మొత్తం సమాజం తోనే ముడిపడి ఉందని మనసా వాచా నమ్మిన వ్యక్తి మునీర్. అదే సమయంలో సమాజం పట్ల తన బాధ్యత ఏమిటో స్పష్టంగా గుర్తెరిగినవాడు కూడా. అందుకే రాజకీయాల పట్ల చాలా అప్రమత్తంగా ఉండేవాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగాన నడిచాడు.

మునీర్ కి శత్రువులు చాలా తక్కువ. ఎందుకంటే అందరి తో కలిసిపోవడం అతనికి వెన్నతో పెట్టిన విద్య.అలాగని ప్రవాహం తో పాటు కొట్టుకుపోయే వారితో కాకుండా ప్రవాహానికి ఎదురు నడిచే వారితో కలిసి నడవడం ..అతను ప్రత్యేకంగా అలవాటు చేసుకున్న కొత్త ఒరవడి. దాంతో అతను ఎప్పుడూ వార్తల్లో నిలిచే వ్యక్తే అయ్యాడు.దీన్ని కొందరు వక్రీకరించి మునీరును బ్రతకనేర్చిన వాడు ..అని ఆడి పోసుకునేవాళ్ళు కూడా ఉన్నారు. మనిషి రూపం తప్ప సారాన్ని పట్టించుకోని వాళ్ళ మాటలు ఇంతకంటే భిన్నంగా ఉండే అవకాశమే లేదు. ప్రస్తుత సమాజం లో ఒక ముస్లిమ్ కు ఉండే స్థానం ఏమిటో మనకందరికి తెలుసు. అతను రెండో తరగతి పౌరుడు. ఎవ్వరికి కోపం వచ్చినా తట్ట ,బుట్ట సర్దుకొని పాకిస్థాన్ వెళ్ళి పోవాల్సిన వాళ్ళు. పోలీసులు దృష్టి లో టెర్రరిస్టులు గా ముందుగానే ముద్ర వేయబడ్డ వాళ్ళు. ఇన్ని అపవాదుల్ని మూటగట్టుకున్నవాళ్ళు తల ఎత్తుకుని తిరగడం ఒక ఎత్తు. సమాజానికి తలమానికం కావడం మరో ఎత్తు. నమ్మిన ఆశయాల పట్ల మొక్కవోని ధైర్యం తో కొనసాగడం అందరికీ సాధ్యం కాదు. కొందరికి మాత్రమే ఆ విద్య తెలుసు. అందుకే మునీర్ పేరు ఒక్క నామవాచకమే కాదు. అది సింగరేణి ప్రాంతంలో సర్వనామం కూడా..!



# బంగ్లాదేశ్‌లో రాజకీయ సంక్షోభం



బంగ్లాదేశ్‌లో రాజకీయ పరిస్థితులు మళ్లీ సంక్షోభ దిశగా పయనిస్తున్నాయి. గత ఏడాది ఆగస్టులో షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడం, విద్యార్థి ఉద్యమాలు, సైనిక జోక్యం, తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు వంటి ఘటనలు దేశాన్ని ఒక కొత్త రాజకీయ గందరగోళంలోకి నెట్టాయి. ప్రస్తుతం, తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనిస్ రాజీనామా ఆలోచనలో ఉన్నారనే వార్తలు, సైనిక పాలన అంతం కావచ్చనే ఊహాగానాలు సామాజిక మాధ్యమాల్లో, ముఖ్యంగా యూట్యూబ్‌లో వైరల్‌గా మారాయి. ఈ వ్యాసం బంగ్లాదేశ్ రాజకీయ పరిణామాలను, యూనిస్ రాజీనామా ఊహాగానాలను, సైనిక పాలన అవకాశాలను రేఖామాత్రంగా వివరిస్తుంది.

2024 ఆగస్టులో, ఉద్యోగ రిజర్వేషన్ విధానంపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో షేక్ హసీనా ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేసి భారత్‌కు పారిపోయారు. ఈ ఉద్యమంలో సైన్యం కీలక పాత్ర పోషించింది. నిరసనకారులను అణచివేయకుండా, హసీనాను సురక్షితంగా భారత్‌కు తరలించడంలో సైన్యం సహాయపడింది. అనంతరం, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, గ్రామీణ్ బ్యాంక్ వ్యవస్థాపకుడు మహమ్మద్ యూనిస్‌ను తాత్కాలిక ప్రభుత్వాధినేతగా నియమించారు. యూనిస్ నాయకత్వంలో ఎన్నికలు నిర్వహించి, సంస్కరణలు చేపట్టాలనే హామీతో ప్రభుత్వం ఏర్పడింది. అయితే, ఈ హామీలు నెరవేరకపోవడం, రాజకీయ పార్టీల మధ్య సమన్వయం లేకపోవడం, సైనిక నాయకత్వంతో విభేదాలు యూనిస్ ప్రభుత్వాన్ని సంక్షోభంలోకి నెట్టాయి.

మే 23, 2025 నాటి వార్తల ప్రకారం, మహమ్మద్ యూనిస్ తన పదవికి రాజీనామా చేసే యోచనలో ఉన్న ట్లు సమాచారం. ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా రాజకీయ పార్టీల మధ్య సఖ్యత లేకపోవడం, ఎన్నికల నిర్వహణపై సైన్యం ఒత్తిడి చేయడం చెప్పబడుతోంది. నేషనల్ సిటిజన్ పార్టీ (ఎన్‌సీపీ) నాయకుడు నహిద్ ఇస్లామ్, యూనిస్ రాజీనామా గురించి ఆలోచిస్తున్నట్లు తాను విన్నానని, రాజకీయ పార్టీలు ఐక్యంగా లేకపోతే పనిచేయలేనని యూనిస్ తెలిపారని బీబీసీతో చెప్పారు.

యూనిస్‌పై ఒత్తిడి పెరగడానికి కారణాలు బహుముఖీనం గా ఉన్నాయి. మొదట, ఆయన ఎన్నికల నిర్వహణలో జాప్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) వంటి ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల తేదీని ఖరారు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసనలు చేపట్టాయి. రెండవది, యూనిస్ తీసుకున్న కొన్ని నిర్ణయా లు వివాదాస్పదంగా మారాయి. ఉదాహరణకు, మయన్మా ర్ సరిహద్దులో 'మానవతా కారిడార్' ఏర్పాటు ప్రతిపాదన, శిక్షపడిన ఇస్లామిస్ట్ నాయకుల విడుదల, బంగ్లాదేశ్ రైఫిల్స్ తిరుగుబాటుదారులకు క్షమాభిక్ష వంటి చర్యలు సైన్యంలో అసంతృప్తిని రేకెత్తించాయి.

అయితే, కొందరు నిపుణులు యూనిస్ రాజీనామా ఊహాగానాలను వేరే కోణంలో చూస్తున్నారు. రాజీనామా బెదిరింపుగా యూనిస్ మద్దతును కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు భావిస్తున్నారు. యూనిస్‌కు విద్యార్థి నాయకులు, పౌర సమాజం నుంచి గణనీయమైన మద్దతు ఉంది, ముఖ్యంగా "మార్చ్ ఫర్ యూనస్" వంటి నిరసనల ద్వారా ఇది స్పష్టమవుతోంది.

సైనిక పాలన గురించిన చర్చ బంగ్లాదేశ్‌లో కొత్త కాదు. షేక్ హసీనా ప్రభుత్వం కూలిన తర్వాత సైన్యం తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించింది. అయితే, యూనిస్‌తో ఆర్మీ చీఫ్ జనరల్ వకార్-ఉజ్-జమాన్ మధ్య విభేదాలు తీవ్రమవుతున్నాయి. ఎన్నికల జాప్యం, యూనిస్ సైనిక సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ కమ్రుల్ హసన్ అమెరికా రాయబారితో చర్చలు జరపడం వంటి అంశాలు సైన్యంలో అసంతృప్తిని పెంచాయి. ఈ నేపథ్యంలో, సైన్యం మరోసారి అధికారం చేపట్టే అవకాశం గురించి ఊహాగానాలు ఉన్నాయి.

మార్చి 2025లో యూనిస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు జరిగే అవకాశం ఉందని, ఆర్మీ చీఫ్ నేతృత్వంలో అత్యవ సర సమావేశం జరిగిందని వార్తలు వచ్చాయి. జనరల్ వకార్ డిసెంబర్ 2025 నాటికి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారని, యూనిస్ నిర్ణయాలను "అస్వీకార్యం" గా పేర్కొన్నారని హిందీ వార్తలు తెలిపాయి. ఈ పరిస్థితి సైనిక తిరుగుబాటు లేదా పూర్తి సైనిక పాలన వైపు దారితీసే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

అయితే, సైనిక పాలన అంతం కావడం లేదా కొత్తగా ఏర్పడడం అనేది పూర్తిగా రాజకీయ పార్టీల సహకారంపై, అంతర్జాతీయ ఒత్తిళ్లపై ఆధారపడి ఉంటుంది. గతంలో సైన్యం నిరసనకారులను అణచివేయకుండా హసీనాను తప్పించడంలో సహాయపడిన చరిత్ర ఉంది, కానీ ప్రస్తు తం సైన్యం యూనిస్‌ను వ్యతిరేకిస్తూ ఎన్నికల ఒత్తిడి చేయ డం వివాదాస్పదంగా మారింది యూనిస్ రాజీనామా ఊహాగానాలు కేవలం ఒత్తిడి కారణంగానే కాక, రాజకీయ వ్యూహంగా కూడా ఉండొచ్చు. ఆయన నోబెల్ గ్రహీతగా, అంతర్జాతీయ సమాజంలో మంచి గుర్తింపు ఉన్న వ్యక్తి. రాజీనామా బెదిరింపు ద్వారా ఆయన రాజకీయ పార్టీలను, సైన్యాన్ని ఒకే వేదికపైకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారని నిపుణులు భావిస్తున్నారు. అయితే, ఇది విఫలమైతే, యూనిస్ స్థానంలో కొత్త నాయకత్వం లేదా సైనిక జోక్యం అనివార్యం కావచ్చు. సైన్యం అధికారం చేపడితే, తాత్కాలిక స్థిరత్వం వచ్చే అవకాశం ఉన్నప్పటికీ, దీర్ఘకాలంలో ప్రజాస్వామ్యానికి హాని కలిగే ప్రమాదం ఉంది. బంగ్లాదేశ్ చరిత్రలో సైనిక పాలనలు (1975, 1982, 2007) ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరిచాయి. ప్రస్తుతం సైన్యం ఎన్నికల డిమాండ్ చేస్తున్నా, దాని ఉద్దేశాలపై అనుమానాలు ఉన్నాయి. జనరల్ వకార్ రాజకీయ లక్ష్యాలు కలిగి ఉండొచ్చనే ఊహాగానాలు కూడా ఉన్నాయి.

బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభంలో అమెరికా, చైనా, భారత్ వంటి దేశాల పాత్ర కూడా కీలకంగా ఉంది. యూనిస్ సైనిక సలహాదారు అమెరికా రాయబారితో చర్చలు జరపడం సైన్యంలో అసంతృప్తిని రేకెత్తించింది. షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందడం, చైనాతో యూనిస్ సన్నిహిత సంబంధాలని ఆరోపించడం భౌగోళిక రాజకీయాలను సంక్లిష్టం చేస్తోంది.

చివరిగా...మహమ్మద్ యూనిస్ ఒక ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్తగా అంతర్జాతీయ గుర్తింపు పొందిన వ్యక్తి అయినప్పటికీ, రాజకీయ నాయకత్వంలో ఆయన ఎదుర్కొంటున్న సవాళ్లు ఆయన అనుభవ లేమిని సూచిస్తున్నాయి. రాజకీయ పార్టీలను ఏకం చేయడం, సైన్యంతో సమన్వయం కుదర్చడం వంటి అంశాల్లో ఆయన విఫలమవుతున్నారు. రాజీనామా బెదిరింపు ఒక వ్యూహంగా ఉపయోగపడవచ్చు, కానీ ఇది సైన్యం జోక్యానికి దారితీస్తే, బంగ్లాదేశ్ మరోసారి అస్థిరతలోకి జారిపోయే ప్రమాదం ఉంది.

సైనిక పాలన తాత్కాలికంగా శాంతిని తీసుకొచ్చినా, దీర్ఘకాలంలో ప్రజాస్వామ్య సంస్థలను బలహీనపరుస్తుంది. బంగ్లాదేశ్ ప్రస్తుత పరిస్థితి నుంచి బయటపడాలంటే, రాజకీయ పార్టీలు, సైన్యం, పౌర సమాజం మధ్య సమన్వయం అవసరం. యూనిస్ లేదా సైన్యం ఎవరు నాయకత్వం వహించినా, పారదర్శక ఎన్నికలు, సంస్కరణలు, ప్రజలకు భద్రత కల్పించడంపై దృష్టి సారించాలి. అంతర్జాతీయ ఒత్తిళ్లను సమతుల్యం చేస్తూ, బంగ్లాదేశ్ స్వతంత్రంగా తన మార్గాన్ని నిర్ణయించుకోవాలి బంగ్లాదేశ్ రాజకీయ సంక్షోభం ఒక సమస్యాత్మక దశలో ఉంది. మహమ్మద్ యూనిస్ రాజీనామా, సైనిక పాలన గురించిన ఊహాగానాలు దేశ భవిష్యత్తును అనిశ్చితంలో నెట్టాయి. ఈ సంక్షోభం నుంచి బయటపడాలంటే, అన్ని వర్గాలు ఐక్యంగా కృషి చేయాలి. లేకపోతే, బంగ్లాదేశ్ మరోసారి రాజకీయ, సామాజిక అస్థిరతలో కూరుకుపోయే ప్రమాదం ఉంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

# భారత్‌లో మావోయిస్టుల ఉద్యమం తీరుతెన్నులు

జనంసాక్షి

మావోయిస్టు ఉద్యమం, నక్సలిజం అని కూడా పిలవబడే ఈ సాయుధ ఉద్యమం, భారతదేశంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను ఎదుర్కొనేందుకు దశాబ్దాలుగా గ్రామీణ ప్రాంతాల్లో కార్మికులు, రైతులు, గిరిజనుల హక్కుల కోసం పోరాడుతోంది. చైనా నాయకుడు మావో జెడాంగ్ సిద్ధాంతాల నుండి ప్రేరణ పొందిన ఈ ఉద్యమం, భూస్వామ్యం, పెట్టుబడిదారీ విధానాలను వ్యతిరేకిస్తుంది.

1967లో పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్‌బరీలో గిరిజన రైతుల తిరుగుబాటుతో ఈ ఉద్యమం ప్రారంభమైంది, ఇది కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్-లెనినిస్ట్) ఏర్పాటుకు దారితీసింది. మావో యొక్క "గ్రామీణ ప్రాంతాల నుండి నగరాలను చుట్టుముట్టడం" సిద్ధాంతం దీని పునాదిగా నిలిచింది. 1980లలో ఆంధ్రప్రదేశ్‌లో పీపుల్స్ వార్ గ్రూప్ ఏర్పడి, గిరిజన ప్రాంతాల్లో విస్తరించింది. 2004లో, పీపుల్స్ వార్ గ్రూప్ మరియు మావోయిస్ట్ కమ్యూనిస్ట్ సెంటర్ ఆఫ్ ఇండియా కలిసి కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్)ను స్థాపించాయి, దీనిని భారత ప్రభుత్వం నిషేధిత సంస్థగా ప్రకటించింది. ఈ ఉద్యమం ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్, బీహార్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని "రెడ్ కారిడార్"లో బలంగా వ్యాపించింది.

2025 నాటికి, మావోయిస్టు ఉద్యమం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటోంది. "ఆపరేషన్ కగార్" మరియు "ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్" వంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కూంబింగ్ కార్యక్రమాలు ఉద్యమాన్ని బలహీనపరుస్తున్నాయి. 2025 మేలో ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సీపీఐ (మావోయిస్ట్) జనరల్ సెక్రటరీ నంబల కేశవ రావుతో సహా 27 మంది మావోయిస్టులు హతమయ్యారు. 2025 మొదటి నాలుగు నెలల్లో 718 మంది లొంగిపోగా, తెలంగాణలో "పోరు కన్నా ఊరు మిన్న" కార్యక్రమం ద్వారా 8 మంది లొంగిపోయారు, 20 మంది అరెస్టయ్యారు. మావోయిస్టులు శాంతి చర్చలకు విజ్ఞప్తి చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఆయుధాలు అప్పగించాలని షరతు విధిస్తోంది.

మావోయిస్టు సిద్ధాంతం చైనా (1949లో కమ్యూనిస్ట్ పాలన), నేపాల్ (1996-2006లో రాజరిక రద్దు, 2008లో ప్రభుత్వంలో భాగం), పెరూలో షైనింగ్ పాత్ (1980లలో బలం, 1990లలో బలహీనత), మరియు ఫిలిప్పీన్స్‌లో న్యూ పీపుల్స్ ఆర్మీ వంటి దేశాల్లో వ్యాపించింది. భారతదేశంలో, మావోయిస్టులు గెరిల్లా యుద్ధం, గిరిజన సమీకరణ, సమాంతర పాలన, ఐఈడీ దాడులు, మరియు గిరిజన హక్కుల ప్రచారంతో ప్రభుత్వ దమనకాండకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. అయితే, నాయకత్వ క్షీణత, గిరిజన మద్దతు తగ్గుదల, మరియు ప్రభుత్వ "సమాధాన్" వ్యూహం వారిని బలహీనపరుస్తోంది.

గత 15 నెలల్లో 400 మందికి పైగా మావోయిస్టులు ఎన్‌కౌంటర్లలో హతమయ్యారు. మానవ హక్కుల సంస్థలు ఈ ఎన్‌కౌంటర్లను నకిలీవని ఆరోపిస్తూ, సామాన్య గిరిజనులను మావోయిస్టులుగా చిత్రీకరిస్తున్నారని వాదిస్తున్నాయి. గిరిజన మద్దతు తగ్గుతున్నప్పటికీ, ప్రభుత్వ అభివృద్ధి పథకాలు దీనికి కారణమవుతున్నాయి.

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్, 9849328496

# చిన్నారుల పాలిట శాపం... సెల్‌ఫోన్ వాడకం



*సెల్‌ఫోన్‌లు ఈ రోజుల్లో రోజువారీ జీవితంలో అనివార్యమైన సాధనాలుగా మారాయి. అయితే, వీటి నుండి వెలువడే రేడియో ఫ్రీక్వెన్సీ వికిరణం మానవ శరీరంపై హానికరమైన ప్రభావాలను చూపుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ వికిరణం మెదడు సంబంధిత వ్యాధులు, క్యాన్సర్, మానసిక వత్తిడి వంటి ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా, పిల్లలు మరియు గర్భిణీ స్త్రీలు ఈ వికిరణం వల్ల అధిక ప్రమాదానికి గురవుతారు.*

పెద్దలైన, పిల్లలైనా, చిన్న పిల్లలైనా ఈ రోజుల్లో స్మార్ట్ ఫోన్ వాడకం తప్పనిసరిగా మారింది.కడుపుకు తిండి, కంటికి నిద్ర అక్కర్లేదన్నట్టుగా ప్రతి ఒక్కరు ఫోన్ లలో తల మునకలవుతున్నారు.ఫలితం అవసరం కన్నా ఎక్కువగా సెల్ ఫోన్ అనర్థాలను కొని తెచ్చుకోవడమే జరుగుతుంది. పెద్దల సంగతేమో కానీ చిన్నారుల పాలిట సెల్ ఫోన్ వాడకం డేంజర్ గా మారుతుంది.మారం చేస్తున్నారనో అన్నం తినడం లేదనో పిల్లలకు సెల్ ఫోన్ ఇస్తూ వారి జీవితాన్ని చీకటి చేస్తున్నామనేది పెద్దలు గమనించడం లేదు.జారుడుమెట్లల స్మార్ట్ ఫోన్లు పిల్లల జీవితాన్ని అగాథంలోకి నెట్టేస్తున్నాయి.తెలిసి తెలియని మనసులోనే ఎంతోమంది చిన్నారులు స్మార్ట్ ఫోన్‌లకు బానిసలు అవుతున్నారు. కలర్ఫుల్ బొమ్మలు, వీడియో గేమ్స్, యానిమేషన్స్ చూడడానికి ఆనం దంగానే ఉన్న పొద్దొస్తమానం సెల్‌ఫోన్ వాడడం వలన పిల్లల కంటి చూపు పోయే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

భారతదేశంలో సోషల్ మీడియా వాడకం ఈ సంవత్సరం గణనీయంగా పెరిగింది. ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియా వినియోగిస్తున్నటువంటి వారిలో భారతదేశం వాటా 32.2% అంటే 46 కోట్ల మంది మనదేశంలో సోషల్ మీడియాను వినియోగి స్తున్నారు.ఈ రోజుల్లో స్మార్ట్ ఫోన్ అనేది ప్రతి ఒక్కరికి అవసరమైన వస్తువుగా మారిం ది. ఆధునిక టెక్నాలజీని వాడేస్తూ స్మార్ట్ ఫోన్ ద్వారానే అన్ని పనులు చకచకా చేసుకుం టున్నారు యూజర్స్. బ్యాంకు ట్రాంజాక్షన్స్ ఇందులో మరీ ముఖ్యమైన అంశం.

ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి దగ్గర స్మార్ట్ ఫోన్ ఉండి ఆ ఫోన్ ద్వారానే కాలాక్షపం చేస్తున్నారు. ఎంతలా అంటే అవసరానికి మించి ఎక్కువగా దానికి అడిక్షన్ గా మారుతున్నారు. ఏది ఏమైనా కంట్రోల్ గా ఉండాలి కానీ మనం దాన్ని కంట్రోల్ లోకి వెళ్ళకూడదు కాబట్టి స్మార్ట్ ఫోన్ ని ఎంత తక్కువగా వాడితే అంత బెటర్ అని డాక్టర్లు చెబుతున్నారు. పిల్లలు మొదలుకొని పెద్దల వరకు ప్రతి ఒక్కరూ ఇంస్టాగ్రామ్, యూట్యూబ్,ఫేస్బుక్, వాట్సప్‌ల ద్వారా అప్పటివరకు ఆనందాన్ని ఆస్వాదిస్తున్నారు. రోజులో ఇంతసేపు స్మార్ట్ఫోన్లు వాడుతున్నారు దాన్ని నెమ్మదిగా తగ్గిస్తే చాలా మంచిది. తెలువని యాప్ లను డౌన్లోడ్ చేసుకోకుండా తెలిసిన యాప్ లను మాత్రమే డౌన్లోడ్ చేసుకోవాలి. యాపులకు నోటిఫికేషన్లను ఆఫ్ చేయాలి అలా అయితేనే నోటిఫికేషన్‌లు అనేటు వంటివి రెగ్యులర్‌గా రావు. ఫోన్ వినియోగం వేకువ జాము నుంచి మొదలై రాత్రి 12 దాటినా కూడా చూస్తూ ఉంటారు ఆ విధంగా నిద్రలేమి కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది కాబట్టి దాన్ని అధిగమించేందుకు ఎక్కువ గా వాడకుండా నిర్దిష్ట సమయంలో నిద్రపోవాలి. ఫేస్బుక్ వాట్సప్ సహా కొన్ని సోషల్ మీడియా యాప్స్ ఈమెయిల్ మెసేజ్‌లకు రిప్లై ఇవ్వడానికి రోజుల్లో ఏదో ఒక టైం పెట్టుకోండి. చిన్నపిల్లలకు స్మార్ట్ ఫోన్‌కు దూరంగా ఉంచితే చాలా మంచిది. సోష ల్ మీడియాలో వచ్చేటువంటి ముఖ్యమైన వార్తలు అప్డేట్స్ కోసం నిత్యం ఫోన్ చూస్తూ ఉంటారు అలా కాకుండా కాసేపు వాటిని పక్కన పెట్టి మీ ఇష్టాలపై దృష్టి పెట్టండి.

పిల్లలు ఫోన్ కు అడిక్ట్ అవ్వకుండా జాగ్రత్త పడాలి.మీ పిల్లలు ఏ యాప్ ఎక్కువగా యూజ్ చేస్తున్నారో తెలుసుకొని వారు పక్కదారి పట్టకుండా చూసుకునేటువంటి బాధ్యత తల్లిదండ్రులది. ఫోన్లు ఎంతసేపు వాడుతున్నారో చూడాలి. ఫోన్ వినియోగం గురించి కొన్ని రూల్స్ పెట్టుకోండి. నిర్దిష్ట సమయాన్ని గనుక అనుకున్నట్లయితే ఆ సమయంలోగా ఫోన్‌లో ఇంపార్టెంట్ వాటిని చూసి పక్కన పెట్టాలి. పిల్లలకు ఫోను చేతికి ఇవ్వకూడదు.పిల్లలు స్కూల్ కి, కళాశాలకు వెళ్లేటప్పుడు వారు ఫోన్ తీసుకెళ్లకుండా జాగ్రత్తపడాలి. అప్పుడే చిన్నపిల్లలు టీనేజ్ పిల్లలు సోషల్ మీడియా యాప్స్‌లో అభ్యంతరకర పోస్టులను చేయకుండా జాగ్రత్తపడాలి, చూడకుండా జాగ్రత్త పడాలి వారికి అర్థమయ్యే విధంగా కూర్చోబెట్టుకొని వారికి వివరించాలి. అప్పుడే ఈ స్మార్ట్ ఫోన్ లకు అడిక్షన్ కారు.

### గర్భిణీ స్త్రీలపై ప్రభావం

గర్భిణీ స్త్రీలు సెల్‌ఫోన్‌ను అతిగా ఉపయోగిస్తే, పుట్టబోయే బిడ్డలపై వికిరణం ప్రభావం చూపుతుంది. కాలిఫోర్నియాలో నిర్వహించిన అధ్యయనంలో, గర్భధారణ సమయంలో సెల్‌ఫోన్ వాడిన తల్లుల బిడ్డలలో 50% మంది వికిరణ ప్రభావానికి గురైనట్లు తేలింది. ఈ బిడ్డలు ఏడేళ్ల వయస్సు వచ్చేసరికి అసాధారణ ప్రవర్తన మరియు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు.

### పిల్లలపై సెల్‌ఫోన్ వికిరణం ప్రభావం

సెల్‌ఫోన్ వినియోగం భారతదేశంలో రోజురోజుకీ పెరిగిపోతోంది. గేమ్‌లు, సంగీతం, సినిమాలు వంటి వాటికోసం పిల్లలు సెల్‌ఫోన్‌లను అతిగా ఉపయోగిస్తు న్నారు. అయితే, ఈ అలవాటు వారి ఆరోగ్యంపై తీవ్ర పరిణామాలను కలిగిస్తుందని అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది.

### ప్రమాదాలు:

- సెల్‌ఫోన్‌ల నుండి వెలువడే రేడియో ఫ్రీక్వెన్సీ కిరణాలు చిన్న పిల్లల సున్నితమైన మెదడు కణజాలాన్ని దెబ్బతీస్తాయి.
- మూడు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు సెల్‌ఫోన్‌లను పూర్తిగా దూరంగా ఉంచాలని నిపుణులు సూచిస్తున్నారు.
- అధిక వినియోగం వల్ల ఆలోచనా శక్తి మందగించడం, జ్ఞాపకశక్తి నష్టం, తల నొప్పి, మానసిక వత్తిడి, చదువులో ఏకాగ్రత లోపం వంటి సమస్యలు తలెత్తుతాయి.
- బ్రిటన్ హెల్త్ ప్రొటెక్షన్ ఏజెన్సీకి చెందిన సర్ విలియం స్టీవార్ట్ నిర్వహించిన పరిశోధనలో, సెల్‌ఫోన్ వికిరణం పిల్లల మెదడు కణాలను దెబ్బతీస్తు ందని తేలింది.
- ఆస్ట్రేలియా, చైనా, అమెరికా వంటి దేశాల్లో పిల్లల్లో అసాధా రణ ప్రవర్తన, నిద్రలేమి, ఆకలి మందగించడం వంటి లక్షణాలు గమనించబడ్డాయి.

### సూచనలు:

- పిల్లలకు సెల్‌ఫోన్‌లను అత్యవసర సందర్భాల్లో మాత్రమే ఉపయోగి ంచేలా చూడాలి.
- పాఠశాలల్లో సెల్‌ఫోన్‌లు, మ్యూజిక్ సిస్టమ్‌ల వాడకాన్ని నిషేధించాలని ఆస్ట్రేలియా మెడికల్ అసోసియేషన్ సూచిస్తోంది.
- పెద్దలపై సెల్‌ఫోన్ వికిరణం ప్రభావం





# అక్షర కీర్తి

ఆమె నిన్న మొన్నటి దాక
బాధలన్నీ భరించిన మాములు స్త్రీ
నేడు వాటినే తన
కవితా వస్తువులుగా మలిచి
అస్త్రాలుగా సంధించి
విశ్వ వేదికగా వనితల వాణినీ
కర్ణాటక నుండి ఖండంతరాలలో
కాంతి వంతం చేసిన సాహసీ
మైనారిటీల వెతలకు దారి దీపమై
సమాన హక్కులు,
సమన్యాయంకొరకు ఆమే కలం
అణవ్వస్త్రమై మండుతుంది
విశ్వాసం లేని
జీవిత భాగస్వాములు,
పట్టించుకోని తల్లిదండ్రులు
తప్పుదారి పట్టించే పిల్లలు
వృధా భరిత జీవన శైలులు
ఆమె కథలు.
ఆమే కవిత్వం
మహిళా లోకపు
నిరంతర చైతన్య దీప్తి
అందరి మనసులు గెలుచుకున్న
హార్ట్ లాంప్ ఆమె సాహితీ కీర్తి
భాను విరచిత కథా సంపుటి
సాహిత్య వినీలాకాశంలో
భారతావనినీ తేజోవంతం
గావించిన వెన్నెల వెలుగులు.
కన్నడ వాణినీ నలుదిశల
పరిమళభరితం చేసిన
అక్షర దీపం ఆమె..
ఇప్పుడు ఆమే చూపిన దారి
హసన్ అంతటా ధరహాసమై
వెలుగొందుతుంది
భాను రచనా ప్రవాహం
మహిళల ఆత్మ గౌరవప్రతీకలై
సాహిత్య జ్యోతిని చిరస్థాయిగా
వెలిగిస్తూవుండాలి

అనితకృష్ణ
9490876621

# ఐఐఐటితో మారనున్న జడ్చర్ల రూపురేఖలు

- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, మే 28 (జనం సాక్షి) :** జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో ఐఐఐటీ ఏర్పాటుతో జడ్చర్ల రూపురేఖలు మారనున్నాయని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లాకు మంజూరైన ఐఐఐటి జీవో ఎంఎస్ నెంబర్ 24, తేదీ 28మే2025 ఆర్జీయూకేటీ మహబూబ్ నగర్ పత్రాలను మీడియాకు విడుదల చేసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వాటిలో జడ్చర్ల ముందుండగా నూతనంగా మంజూరైన ఐఐఐటి ద్వారా మరింతగా ముందుకు సాగనుందని, జిల్లాకు మంజూరైన ఐఐఐటి మండలంలోని చిట్టెబోయినపల్లి శివారు సర్వే నెం. 1లో 21 ఎకరాల 26గుంటలు, మహబూబ్ నగర్ అర్బన్ మండలం 3 సర్వే నెంబర్లలో 20ఎకరాల 6గుంటల భూమి కేటాయించారు. కేటాయించిన భూమి 44వ నెంబరు జాతీయ రహదారికి సమీపంలో ఉండటంతో ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందే



అస్కారం కలుగుతుంది. ఐఐఐటి జడ్చర్ల, మహబూబ్ నగర్ శివార్లలో ఏర్పాటు చేసేందుకు స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి తీవ్రంగా కృషిచేశారు. అందుకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సైతం ఆమోదించటం పట్ల జడ్చర్ల వాసులు అభినందనలు తెలియజేస్తున్నారు. వాస్తవానికి



గత ప్రభుత్వ హయాంలో జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాల, జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో ఏదో ఒకటి ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయాల్సి ఉండేది కానీ అది జరగలేదు. నేడు ఐఐఐటి మండల శివారులో ఏర్పాటు చేయడంతో పాటు నియోజక అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డ కుటుంబానికి ఆర్థికసాయం

- ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**కృష్ణ, మే 28 (జనం సాక్షి) :** పెళ్లి చేసుకున్న ప్రతి ఆడబిడ్డ కుటుంబానికి ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల కేంద్రం రైతు వేదిక వద్ద కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేదారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక్క క్రిష్ణ మండలానికి ఇప్పటి వరకు సుమారు 400 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశరని అన్నారు. అదేవిధంగా 18 సంవత్సరాలు నిండని ఏ అమ్మాయికైనా 21 సంవత్సరాలు నిండని ఏ అబ్బాయి కైన వివాహం చేయరాదని అది చట్టరీత్యా నేరమని అన్నారు. కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న ప్రతి ఒక్క అర్హులు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లకు అప్లికేషన్ పెట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు , పోలీస్ సిబ్బందిలు, లబ్ధిదారులు, మండల అధ్యక్షులు రాజప్ప గౌడ, పల్లే సురేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్, సంతోష్ పాటిల్ , విజప్ప గౌడ , విజయ్ గౌడ్, ఎస్ లింగప్ప, నారాయణ, లక్ష్మి నారాయణ, షేకప్ప గౌడ, సిద్రం, తదితరులు, , కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అమ్మరాదు



**కుల్కచర్ల, మే 28 (జనం సాక్షి) :** నకిలీ విత్తనాలను అమ్మరాదని, ఎమ్మార్పీ ధరలకే విత్తనాలను అమ్మాలని విత్తన జిల్లా అంతర్గత తనిఖీ అధికారి, కొడంగల్ ఏడిఏ శంకర్ రాథోడ్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండలంలోని వివిధ విత్తన డీలర్ల షాపుల్లో విత్తన, ఎరువుల, పురుగు మందుల లైసెన్స్, రికార్డులను తనిఖీలు చేశారు. అనంతరం షాప్ యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలు బిల్ లేకుండా అమ్మరాదని,ఎరువులు, పురుగు మందులు రసీదు ఇవ్వకుండా అమ్మరాదని చెప్పారు. రైతులకు కావాల్సిన విత్తనాలు ముందుగానే అందుబాటులో ఉంచాలని, వానకాలం కోసం ఎరువుల నిల్వలను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వీరాస్వామి పాల్గొన్నారు.

## ఫిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలి

- సీపీ సుధీర్ బాబు

**మల్కాజిగిరి, మే 28 (జనంసాక్షి) :** రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నే రెడ్ మెట్ లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో మల్కాజిగిరి, ఎల్బీనగర్, మహేశ్వరం, యాదాద్రి భోనగిరి జోన్ ల డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, ఎసిపిలు, సీఐలతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. శాంతిభద్రతలు, నేర దర్యాప్తులకు సంబంధించిన కీలక అంశాలపై పనితీరు మరియు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న మొత్తం కేసులను త్వరితగతిన పరిష్కరించడం, నేర నివారణ వ్యూహాలపై సమగ్రమైన సమీక్ష సమావేశం నిర్వహించి దర్యాప్తు సమగ్రవంతంగా జరిగే విధంగా, నేరస్తులకు శిక్షలు పడే విధంగా దర్యాప్తు చేయాలని సూచించారు. పోలీస్టేషన్లలో ఉన్న వర్టికల్స్ పనితీరు సక్రమంగా ఉండాలని వాటిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని అధికారులను సూచించారు. బ్లూ కోల్ట్, డయల్ 100 మీద ప్రతిరోజు రివ్యూ చేసుకోవాలని సూచించారు. కేసులు మరియు కౌంటర్ కేసులలో అసలు నిందితులను ఎలా గుర్తించాలి, అట్టి కేసుల విచారణను ఎలా చేపట్టాలి మరియు బాధితులకు ఎలా న్యాయం చేయాలి అనే



విషయాలను చాలా నిర్మాణాత్మకంగా వివరించారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని పెట్రోలింగ్, చెక్-పోస్టుల వద్ద భారీ బందోబస్త్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పివి పద్మజా, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, భువనగిరి డిసిపి అక్షన్ష్ యాదవ్ , డీసీపీ మహేశ్వరం సునీతా రెడ్డి, డిసిపి ఎస్బి జి నర్సింహారెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ లు, ఎసిపిలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్రసాధనలో జర్నలిస్టు ఫోరం పాత్ర చారిత్రాత్మకం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, మే 28 (జనం సాక్షి) :** తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదంతో తెలంగాణ జర్నలిస్టు ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 31 న హైదరాబాద్ లోని జల విహార్ లో నిర్వహిస్తున్న 25 వసంతాల రజతోత్సవాల సంబురాల పోస్టర్లను, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టియు డబ్ల్యూజె) 143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బొమ్మ అమరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డమీది బాలరాజ్ గౌడ్ కాప్రా సర్కిల్ అధ్యక్షుడు గోపాల్ గౌడ్, ఆధ్వర్యంలోఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధన కోసం జర్నలిస్టులు పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ నాయకత్వంలో రజతోత్సవ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా టీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు దొమ్మాటి కిరణ్ కుమార్, సత్యనారాయణ, రాజేష్,రాము,శ్రీకాంత్,నరేష్,కృష్ణ శ్రీను సురేష్ నాగేంద్రబాబు మాజీ కృష్ణంరాజు హరిబాబు. తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి బ్యూరో, మే 28 (జనంసాక్షి) :** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం ఉదయం శ్రీరంగాపూర్ మండలంలోని శేరిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు. ఇప్పటివరకు ఇంకా వరి కోతలు ప్రారంభించని రైతులు వెంటనే కోతలు ప్రారంభించి వడ్లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ లు అందుబాటులో ఉన్నాయని, వర్షానికి వడ్లు తడిచిపోకుండా కప్పి ఉంచాలని తెలియజేశారు. లారీల కొరత లేదని, తేమ శాతం 17 వరకు ఉన్నా వెంటనే తూకం వేసి లారీల్లో ఎక్కించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. హమాలిల కొరత లేకుండా చూసుకోవాలని ధాన్యం తరలింపు వేగంగా జరగాలని సూచించారు. ఒక్క శేరిపల్లి గ్రామానికి, ఒకేరోజు 10 లారీలు పెట్టడం జరిగిందని, అవసరమైతే ఇంకొన్ని లారీలు సమకూర్చుతామని రైతులకు భరోసా కల్పించారు. నైరుతి రుతుపవనాలు రాష్ట్రానికి 15 రోజులు ముందుగా రావడం వల్ల రైతులు కొంత ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ వాతావరణ మార్పు కు అనుగుణంగా రైతులు సైతం పంట కోతలు త్వరగా ప్రారంభించి కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసే వరకు వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్ లు కప్పి ఉంచాలని రైతులను సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, రైతులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి

**మొయినాబాద్, మే 28 (జనం సాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను చిత్తశుద్ధితో అమలు చేయడం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జీ భీమ్ భరత్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నక్కలపల్లి, తోలకట్ట గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరీసతీష్, భీమ్ భరత్ పాల్గొని భూమి పూజ నిర్వహించి. నక్కలపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం పేదల వథకం అని పేర్కొన్నారు. ప్రభుత్వం పేదల వక్షంలో నిలవడి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం పేదలకు వరంలాంటిదన్నారు. ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు ఐదు లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. పిల్లర్లు మొదట లక్షరూపాయలు, ఆతరువాత లక్ష, ఆతరువాత రెండు లక్షలు చివరగా లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షలు అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ పేరుతో ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి



రేవంత్రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు జరగడం లేదని ఆ పార్టీల నాయకులు విమర్శించకుండా పేదలు ఇండ్లు నిర్మించుకునేలా కృషి చేయాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుంటే ఓర్వలేక ఆయా పార్టీలు విమర్శలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికైనా అభివృద్ధి కోసం ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వంతో సహకరించానలి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానయ్య, కాంగ్రెస్ నాయకులు నిరంజన్, సత్యనారాయణ, సర్దార్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువతలో స్ఫూర్తిని నింపిన సావర్కర్ చిరస్మరణీయుడు



**తాండూరు, మే 28 (జనంసాక్షి) :** యువతలో స్ఫూర్తిని నింపిన సావర్కర్ చిరస్మరణీయుడని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం పేర్కొన్నారు. బుధవారం బీజేపీపట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం సమక్షంలో వీర సాస్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పులమాలలు వేసీనివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం తన జీవితాన్ని పణంగా పెట్టిన మహానీయుడు వీర సావర్కర్ అన్నారు. వీర సావర్కర్ కఠిన కారాగార శిక్ష అనుభవిస్తూ దేశ భవిష్యత్తుపై రచనలు చేస్తూ యువతలో స్ఫూర్తి నింపిన సావర్కర్ చిరస్మరణీయుడని కొనియాడారు. ధైర్యం, సాహసం ఆయన సొంతమని వెల్లడించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రజనీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మంతటి రాజు, ఉపాధ్యక్షులు చిదిరి ప్రకాష్ , ప్రహ్లాద్ జాదవ్, మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు షాబుద్దీన్ , కార్యదర్శిలు శివాజీ , బబ్లు , బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి తాండ్ర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తలను బెదిరిస్తే సహించేది లేదు

- బిజెపి రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్

**ఇబ్రహీంపట్నం, మే 28 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు ఎలిమినేడు గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు బిజెపి కార్యకర్తలకు ఫోన్ చేసి బెదిరింపులు చేశారు అనే సమాచారం తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కచం వెంకటేశ్వర్లు ద్రుష్టికి వెళ్లిన సందర్భంగా వెంకటేశ్వర్లు ఆదేశాలతో రాత్రి బీజేపీ కార్యకర్త మేదారం గణేష్ ఇంటికి వెళ్లి ఛాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్ రంగారెడ్డి జిల్లా బీజేపీ ప్రధానకార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డి, బిజెపి మాజీ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు శ్రీశైలంయాదవ్ , బీజేపీ మండల అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి శ్రీనివాస్ యాదవ్ , శ్రీనివాస్ రెడ్డి , హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో బీజేపీ కార్యకర్తలపై ఎవరైనా ఇష్టానుసారంగా మాట్లాడిన




బెదిరింపులు చెసిన పార్టీ తగిన చర్యలు తీసుకుంటుందని ప్రతి బీజేపీ కార్యకర్తకు బీజేపీ పూర్తిగా అన్నిరకాలుగా అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుండిగల్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా..

- ఎమ్మెల్యే కెపి వివేకానంద





**కుత్బుల్లాపూర్, మే 28 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరచడానికి తాను కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గండి మైసమ్మ మియాపూర్ బహదూర్ పల్లి కొంపల్లి రోడ్డు విస్తరణ పనులను త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తేవడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. మల్లంపేట రోడ్డు విస్తరణ పనులలో అడ్డంకి ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి వెంటనే పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, ట్రాఫిక్ ఏసిపి గిరిప్రసాద్, ఎమ్మార్వో మతిన్, ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# 10వ తరగతి సప్లమెంటరీకి పకడ్బందీ ఏర్పాట్లు

- జూన్ 3 నుంచి 13 వరకు పరీక్షలు
- జిల్లాలో 20 పరీక్ష కేంద్రాలు
- హాజరుకానున్న 5308 విద్యార్థులు
- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**వికారాబాద్ జిల్లా బ్యూరో, మే 28 (జనం సాక్షి) :** 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. బుధవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా, పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి జూన్ 13వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్



తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు సంబంధించి జిల్లాలో 20 పరీక్ష కేంద్రాల్లో 5308 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలో 20 కేంద్రాల్లో పరిగి-3, తాండూర్-7, కొడంగల్-1, వికారాబాద్-5, మోమిన్‌పేట్-2, కుల్కచర్ల-2 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనునట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని తెలిపారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. ఈ సమన్వయ సమావేశంలో డీఈఓ రేణుకాదేవి, డిఎంహెచ్ వెంకటరవణ, ఆర్టీసీ డిపో మేనేజర్ అరుణ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

● హెూరాహెూరీ పోరులో కెసిఆర్ కప్ క్రికెట్ విజేత బుదేరా
● వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**సంగారెడ్డి, మే 28 (జనం సాక్షి) :** క్రీడల్లో గెలుపోటములు సహజమేనని ఓడినవారు నిరాశ పడకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పెద్దగోపురం గ్రామంలో గత నెల రోజులు గా కేసీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతోంది. బుధవారం నిర్వహించిన ఫైనల్ పోటీలలో పెద్దగోపులారం బుదేర జట్ల మధ్య హెూరాహెూరీ పోటీ జరగగా చివరకు బుదేరా జట్టు విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చంటి రాహుల్ కిరణ్ లు మాట్లాడుతూ క్రీడల్లో ప్రతి జట్టు గెలవాలని కసితోనే పోటీలలో పాల్గొంటారని ఆ సందర్భంలో ప్రతిభ కనబరిచిన జట్టే విజేతగా నిలుస్తుంది అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఓడినవారు నిరాశ పడకుండా గెలిచేందుకు ప్రయత్నించాలని క్రీడాకారులకు సూచించారు.

**ప్రశాంతంగా జరిగిన క్రికెట్ పోటీలు..బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్**

గత నెల రోజులుగా పెద్ద గోపులారం గ్రామ శివారులో నిర్వహించిన కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రశాంతంగా ముగిసింది. నిర్వాహకులు ప్రతి జట్టుకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అన్ని మ్యాచ్‌లకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌తో పాటు బెస్ట్ బౌలర్, బెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ కీపర్‌లకు ప్రత్యేక మెమోటోలు అందజేయడం జరిగింది. క్రికెట్ పోటీలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన క్రీడాకారులకు, పెద్ద గోపులారం గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

**విజేత జట్టుకు రూ 50 వెలు**

కెసిఆర్ కప్పు క్రికెట్లో విజేతగా నిలిచిన బుదేరా జట్టుకు రూ. 50వేలు నగదు తో పాటు మెమొంటో, రన్నర్ పెద్దగోపులారం జట్టుకు రూ. 30వేలు నగదు తో పాటు మెమొంటోలను భూసారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మునిపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంతురి శశికుమార్ తన సొంత డబ్బులు అందించారు. విజేతలకు వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు రాహుల్ కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శైలజ శివశంకర్, మాజీ సర్పంచ్‌లు రమేష్, శంకర్, శ్రీనివాస్, యువత అధ్యక్షులు ఆనంద్,నాయకులు రాజిరెడ్డి, ఇంద్రారెడ్డి, హాఫిజ్, కార్తీక్, శ్రీనివాస్, పవన్ రెడ్డి, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువవికాసం లబ్ధిదారుల ఎంపిక త్వరగా పూర్తి చేయాలి

● రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లిస్ట్ సిద్ధంగా ఉంచాలి
● ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలి
● వర్షాల దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
● టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, మే 28 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీన రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి పేర్కొన్నారు. జిల్లాలో వివిధ సంక్షేమ కార్యక్రమాల పురోగతిపై అదనపు కలెక్టర్లు, గృహ నిర్మాణ, నీటిపారుదల, మున్సిపల్, మండల అభివృద్ధి అధికారులతో బుధవారం కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, ఈ పథకం అర్హత గల వారిని ఎంపిక చేయాలని అధికారులు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2న రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసే నేపథ్యంలో జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా, నిజాయితీగా నిర్వహించాలని తెలిపారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల లిస్ట్ ఫైనల్ చేసి బ్యాంకర్లకు పంపిణీ చేసి, బ్యాంకర్ల నుంచి అధికారులు లిస్ట్ తీసుకోవాలన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై మాట్లాడుతూ అర్హత గల పేదలందరికీ రెండో విడత ఇందిరమ్మ ఇల్లు అందించాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఎలాంటి ఇసుక కొరత లేదని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఉచితంగా ఇసుక అందిస్తున్నామని తెలిపారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల జాబితా త్వరితగతిన అందించాలని అధికారుల ఆదేశించారు. జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణలు ఎంతవరకు వచ్చాయి ..? రెండో విడతలు ఎంతమంది అర్హత సాధించారు. జిల్లావ్యాప్తంగా ఇంకెన్ని అవసరమవుతాయి అని జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముందుగానే ఋతుపవనాలు రావడం వల్ల వర్షాలతో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనాలని, వర్షాల వల్ల త్రాగునీరు విద్యుత్ లాంటి సమస్యలు రాకుండా ముందే చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. ఈ టెలి కాన్ఫరెన్స్ రెవిన్యూ, గృహ నిర్మాణ, నీటిపారుదల, మున్సిపల్, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్, మే 28 (జనం సాక్షి) :** ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారమే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ తెలిపారు. తూప్రాన్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో నిర్మిస్తున్న మోడల్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఇంటి లోపల డిజైన్, సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రతీకగా రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలో ప్రతి మండల కేంద్రంలో ఒక నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేపట్టి పూర్తి దశలో ఉన్నాయని జిల్లా గృహ నిర్మాణశాఖ అధికా రులు ఇళ్ల నిర్మాణాలు వెంటనే ప్రారంభించేలా చర్యలు చేపడుతున్నారు. ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఈ మోడల్ హౌస్ ను సందర్శించేలా చర్యలు తీసుకోవాలని, గృహ నిర్మాణ శాఖ పిడి మాణిక్యంకు ఆదేశించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు పూర్తి సబ్సిడీతో అందిస్తుందని, మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకున్నట్లయితే బిల్లులు త్వరితగతిన మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాణిక్యం, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శేషాద్రి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదు

● జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి బ్యూరో, మే 28 (జనంసాక్షి) :** రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి రైతులకు భరోసా ఇచ్చారు. బుధవారం ఉదయం శ్రీరంగాపూర్ మండలంలోని శేరిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించారు. ఇప్పటివరకు ఇంకా వరి కోతలు ప్రారంభించని రైతులు వెంటనే కోతలు ప్రారంభించి వడ్లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్‌లు అందుబాటులో ఉన్నాయని, వర్షానికి వడ్లు తడిచిపోకుండా కప్పి ఉంచాలని తెలియజేశారు. లారీల కొరత లేదని, తేమ శాతం 17 వరకు ఉన్నా వెంటనే తూకం వేసి లారీల్లో ఎక్కించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. హమాలిల కొరత లేకుండా చూసుకోవాలని ధాన్యం తరలింపు వేగంగా జరగాలని సూచించారు. ఒక్క శేరిపల్లి గ్రామానికి , ఒకేరోజు 10 లారీలు పెట్టడం జరిగిందని, అవసరమైతే ఇంకొన్ని లారీలు సమకూర్చుతామని రైతులకు భరోసా కల్పించారు.నైరుతి రుతుపవనాలు రాష్ట్రానికి 15 రోజులు ముందుగా రావడం వల్ల రైతులు కొంత ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ వాతావరణ మార్పు కు అనుగుణంగా రైతులు సైతం పంట కోతలు త్వరగా ప్రారంభించి కొనుగోలు కేంద్రాల్లో తూకం చేసే వరకు వడ్లు తడిచిపోకుండా టార్పాలిన్‌లు కప్పి ఉంచాలని రైతులను సూచించారు.అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, శ్రీరంగాపూర్ తహసిల్దార్ రాజు, రైతులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# రహదారి నిర్మాణంలో మార్పులు చేయాలని ఎంపీకి వినతి



**జడ్చర్ల, మే 28 (జనం సాక్షి) :** 167వ జాతీయ రహదారి నిర్మాణంలో మార్పులు చేయాలని బాదేపల్లి అఖిలపక్ష నాయకులు, మున్సిపాలిటీ పాలకవర్గం సంయుక్త ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ను మంగళవారం ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పట్టణంలో 167వ నెంబర్ జాతీయ రహదారి సమస్యను విన్నవించారు.వినతి పత్రం అందజేశారు. సిగ్నల్ గడ్డ రైల్వే వంతెన వద్ద పాత బస్టాండ్ రోడ్డు డిజైన్‌లో మార్పులు చేసి బస్సులు, భారీ వాహనాలు రాకపోకలు సాగించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అంబేద్కర్ చౌరస్తా నుంచి పాత బస్టాండ్ కు వెళ్లే సర్వీస్ రోడ్డు అండర్ పాస్ ఎత్తు తక్కువగా ఉండడంతో భారీ వాహనాలు రాకపోకలు సాగించే పరిస్థితి ఉండదని ఎంపీకి వివరించి, రోడ్డు నిర్మాణ డిజైన్ మార్చాలని కోరారు. ఇప్పటికే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని, అధికారులతో మాట్లాడుతున్నారని, అయితే జాతీయ రహదారి కావడం వల్ల ఎంపీ చొరవ తీసుకోవాలని కోరారు. స్పందించిన ఆమె వారి ముందే జాతీయ రహదారుల శాఖ డిఈతో ఫోన్లో మాట్లాడారు. ప్రజలకు ఇబ్బందులు కలిగేలా ఎలా రోడ్డు డిజైన్ చేస్తారని ప్రశ్నించారు. వెంటనే డిజైన్‌ను మార్చి ఇప్పుడున్నట్లుగానే పాత బజారుకు రాకపోకలు సాగించేలా రోడ్డుని వేయాలన్నారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. బాదేపల్లి నుండి తన వద్దకు ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష కమిటీ నాయకులు వచ్చారని, అలా ప్రజలకు ఎలా అన్యాయం చేస్తారని నిలదీశారు. విగ్రహాల తొలగింపు విషయం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సామరస్యంగా పరిష్కరించాలన్నారు. పాత బజార్ రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, నాయకులు సీతారాం, పి మురళి, హఫీజ్, రంజిత్ బాబు, వెంకటేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు, బిజెపి మహిళా మోర్చా నాయకురాలు సాహితీ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

● ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మాగనూర్, మే 28 (జనం సాక్షి) :** పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం మాగనూరు మండల తహసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను 35 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న దని అన్నారు.అందులో భాగంగా ఆడపిల్లల పెళ్లిళ్లకు కుల మతాలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం ద్వారా లక్ష రూపాయలు అందిస్తూ అండగా నిలుస్తున్న దని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్ కుమార్. ఎంపిడిఓ రహమ్మతుద్దీన్, అర్ఐ శ్రీశైలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరామిరెడ్డి,ఆనంద్, మాజి సర్పంచ్ రాజు, కొత్తపల్లి శంకర్ నరసింహ, వడ్వాట్ రవి,పెగడబండ నరసింహా రెడ్డి,పాండు తదితరులు పాల్గొన్నారు.

# సాహసవీరుడు సావర్కర్

● ఎంపీ డికే. అరుణ



**నారాయణపేట జిల్లా బ్యూరో, మే 28 (జనం సాక్షి) :** స్వతంత్ర సమర యోధుడు వీరసావర్కర్ సాహస వీరుడనీ పాలమూరు ఎంపి డికే. అరుణ పేర్కొన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో వీర సావర్కర్ విగ్రహానికి ఎంపి,బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపి.అరుణ,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ మాట్లాడుతు స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారిని సావర్కర్ గడగడ లాడించారని ఆయన ఒక వ్యక్తి కాదని ఒక శక్తి అని అన్నారు.అంతేకాకుండా హిందూ సమాజం ఐక్యత అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన మహనీయులనీ అన్నారు. సావర్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే. రతంగ్ పాండురెడ్డి, పి. శ్రీనివాసులు, జిల్లా బిజెపి అద్యక్షుడు సత్య యాదవ్,సిద్ధి వెంకట్ రాములు, మిర్చి వెంకటయ్య,బలరాం రెడ్డి,కర్ని స్వామి, జయనంద్ రెడ్డి,సుంకు ఉమేష్, పోషల్ వినోద్,మండల నాయకులు సాయిబన్న, జలాల్ పూర్ నారాయణరెడ్డి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వైతాళికుడు సురవరం

● సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్

**వనపర్తి బ్యూరో, మే 28 (జనంసాక్షి) :** తెలంగాణ గర్వించదగ్గ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. బుధవారం స్థానిక రేడియంట్ హై స్కూల్ లో సాహితీ కళా వేదిక ఆధ్వర్యంలో సురవరం 129వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ నిజాం పాలనను ధిక్కరిస్తూ తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవం కోసం తన ధన మాన ప్రాణాలను ఫణంగా పెట్టిన మహనీయుడు సురవరం ప్రతాపరెడ్డి అని కొనియాడారు.తెలంగాణ ప్రాంత విముక్తి కోసం ఆనాటి ప్రజలను చైతన్య పరచడానికి గోల్కొండ పత్రికను స్థాపించి నిజాం రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని అందులో ధైర్యంగా ప్రచురించారని తెలిపారు.సంస్కృతా%శీ%ధ ఉర్దూ భాషలలో మంచి ప్రవేశమున్న సురవరం ఆంధ్రుల సాంఘిక చరిత్ర, గోల్కొండ కవుల సంచిక,హైందవ ధర్మవీరులు,హిందువుల పండుగలు మున్నగు రచనలు చేశారని గుర్తుచేశారు.న్యాయవాద వృత్తితో పాటు వనపర్తి మొట్టమొదటి ఎంఎల్ ఎ గా సురవరం సేవలు మరువరానివని శంకర్ గౌడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు కందూరు నారాయణ రెడ్డి జనజ్వాల బైరోజు చంద్ర శేఖర్ గంధం నాగరాజు డి.రాములు మద్దిలేటి రమేష్ గోపి కృష్ణవేణి నికిత నుశ్రత్ వెంకటేష్



తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి



**నంగునూరు, మే 28 (జనం సాక్షి) :** గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్ మహిళా కానిస్టేబుల్ మమత, కానిస్టేబుళ్లు లక్ష్మీనారాయణ, ప్రవీణ్ సూచించారు. రాజగోపాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాలమాకుల గ్రామ శివారులో ఉపాధి హామీ కార్మికులు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సామాజిక రుగ్మతలపై బుధవారం అవగాహన కల్పించారు. మహిళలకు ఏ రకమైన ఇబ్బందులు జరిగిన మహిళలు మౌనం వీడి పోలీసులకు తెలియజేయాలని సూచించారు.మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు.సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అపరిచితుల వ్యక్తుల మాటలు నమ్మవద్దని తెలిపారు. ప్రజలు, మహిళల రక్షణ చట్టాలు, షీటీమ్ నిర్వహిస్తున్న విధులు, షీటీమ్ ద్వారా రక్షణ అనే అంశాలను వివరించారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ పోక్సో, షీ టీంలు, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, మాటలు నమ్మ వద్దన్నారు. సోషల్ మీడియాకు దూరం ఉంటే భవిష్యత్ మంచిగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత తమ ముఖ్య బాధ్యత అని చెప్పారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పాఠశాలకు వెళ్లే పిల్లల ప్రవర్తన గమనిస్తూ ఉండాలని తెలిపారు. సెల్ ఫోన్ ను అవసరం మేరకు మాత్రమే ఉపయోగించాలని చెప్పారు. వేసవి కాలంలో పిల్లలను అయినందున ఎటు పడితే అటు పంపవద్దని, ఈతకు వెళ్ళే పిల్లలతో సంరక్షకులు ఉండేలా చూసుకోవాలని సూచించారు. రాత్రి సమయాలలో ఇంటికి తాళం వేసి ఇంటి ముందర గానీ, దాబాపై గానీ పడుకునే అలవాటు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. మహిళలు వ్యవసాయ పనులకు ఒంటరిగా వెళ్లేటప్పుడు వంటిపై బంగారం ఉంటే దొంగతనం జరిగే అవకాశం ఉంటుందని, జాగ్రత్త పడాలన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసినా, అవ హేళనగా మాట్లాడినా వెంటనే డయల్ 100 కు గానీ, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు గానీ ఫోన్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు శ్రీనివాస్, ఉపాధి హామీ పథకం కూలీలు పాల్గొన్నారు.

# టీజేఎఫ్ రజతోత్సవ గోడ పత్రిక ఆవిష్కరించిన ఎంపీ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి, మే 28 (జనం సాక్షి) :** నారాయణపేట బుధవారంలో టిజేఎఫ్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ను పాలమూరు ఎంపి.డికె.అరుణ,నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ,మార్కెట్ ఛైర్మెన్ శివారెడ్డి,సామాజిక కార్యకర్త రాజ్ కుమార్ రెడ్డి,మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్, ఆర్టీవో జిల్లా మెంబర్ రాజేష్ ఆష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజేఎచ్ 143 జిల్లా అధ్యక్షుడు కాలల్ ఆనంద్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షుడు అవుటి రాజశేఖర్, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడొద్దు.. ప్రభుత్వం అండగా ఉంటుంది

- ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలి
- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్
- ధాన్యం కొనుగోళ్లు, సేకరణ రవాణాపై జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన



**మహబూబాబాద్ బ్యూరో, మే 28(జనం సాక్షి):** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు,సేకరణ రవాణా పై కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు, రైతులు అధైర్యపడవదని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ, ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. బుధవారం ఆయన జిల్లాలోనీ మరిపెడ మండలం తండ ధర్మారం, పెద్ద వంగర మండలం పోచంపల్లి, గంట్లకుంట , చిట్యాల, తొర్రూరు మండలం మాటేడు గ్రామలలోనీ ధాన్యం కొనుగోలు, కేంద్రాలలో ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం ఉత్పత్తి అయిన అందుకు అనుగుణంగా కేంద్రాల నిర్వహణ చేశామని, రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయిలో ధాన్యం కొనుగోలు చేయుటకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు, అదనపు కలెక్టర్, తాను స్వయంగా తిరగడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని ఎలాంటి ఆందోళనకు రైతులు గురి కావద్దని ఆయన సూచించారు. రానున్న ఒకటి రెండు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. టార్పాలిన్స్ అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, వర్షం పడ్డప్పుడు ఎలా వ్యవహరించాలో రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సివిల్ సప్లై, సహకార శాఖ, ఐకెపి, గిరిజన కార్పొరేషన్, హార్టికల్చర్ తదితర సంస్థల ఆధ్వర్యంలో నడిచే కొనుగోలు కేంద్రాలలో లక్ష్యానికి చెరువలో ఉన్నామని, రైతులు అనవసర వదంతులు నమ్మవద్దని కోరారు. ధాన్యం తరలింపుపై జాప్యం ఉన్నచోట సంబంధిత అధికారులతో ఆయన స్వయంగా మాట్లాడి వెంటనే ధాన్యాన్ని తరలించుటకు తగు ఆదేశాలు జారీ చేశారు.రైతులకు సంబంధించి వివరాలను ఆన్లైన్లో నమోదు చేసి డబ్బులు త్వరగా వారి ఖాతాల్లో జమ అయ్యేవిధంగా సంబంధిత శాఖ సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చివరి దశలో ఉన్న ధాన్యం కొనుగోళ్లు, సేకరణ రవాణా తదితర అంశాలపై అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, కేంద్రాల నిర్వహకులు నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత మండలాల తహసీల్దారులు సంబంధిత శాఖ సిబ్బంది ఉన్నారు.



## ఆపదలో అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

- సిఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి సీతక్క

**ములుగు ప్రతినిధి, మే 28(జనంసాక్షి) :** ఆపదలో ఆపద్బంధువులా ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతోందని మంత్రి సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ముఖ్య మంత్రి సహాయం నిధి చెక్కులను లబ్ధిదారులకు 24 లక్షల 53 వేల విలువ గల చెక్కులను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకొని ఎంతో ఇబ్బందులు పడి బయటకు వచ్చాక ఆ పేద ప్రజలకు ప్రభుత్వం నుండి సహాయం అందేలా వారికి అండగా ఉండేందుకు గాను హాస్పటల్ అయిన ఖర్చులో 70 శాతం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు ఇస్తున్నామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోళ్లు వేగవంతం చేయండి

- ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ఖానాపురం 28 మే 28(జనంసాక్షి):** రైతులు అధైర్యప డవదని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందనీ, అధికా రులు క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లు, రవాణా వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వరంగల్ జిల్లా ఖానాపూర్, మండల కేంద్రంతో పాటు పెద్దమ్మ గడ్డ, మనుబోతుల గడ్డ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను,ధాన్యం సేకరణ, రవాణా తదితర అంశాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పరిశీలించారు. జిల్లాలో అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతుల పండించిన వరి ధాన్యం పట్ల తడవకుండా తీసుకొంటున్న జాగ్రత్తలను కలెక్టర్ పరిశీలించి, సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం రైతుల నుండి ధాన్యం పక్కాగా సేకరించడం జరుగుతుందని, ఎలాంటి ఆందోళనకు రైతులు గురి కావద్దని కలెక్టర్ సూచించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు ఆదేశించారు. మాయచ్చర్ వచ్చిన ధాన్యాన్ని త్వరగా మిల్లులకు పంపించే ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రానున్న మూడు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి, తహసీల్దార్, మహిళా సంఘాల ప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

- నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి...



**చెన్నారావుపేట, మే 29(జనం సాక్షి):** మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య 16వ మహాజన సభ అధ్యక్షురాలు కడుదూరి హైమ అధ్యక్షతన మండల కేంద్రంలోని రైతు వేదికలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికి ఓ జీవనోపాధి కలిగి ఉండాలని పల్లెల నుండి పట్టణాలకు ఉత్పత్తులు ఎగుమతులు కావాలన్నారు. ప్రతి మహిళ సంఘంలో ఉండాలని ఆదాయ అభివృద్ధి కోసం, జీవనోపాదులను సృష్టించుకోవడానికి బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు పొందాలన్నారు. అడిగిన వెంటనే రుణం అందించడానికి బ్యాంకులు సిద్ధంగా ఉన్నాయని తిరిగి చెల్లించడంలో చెన్నారావుపేట నెంబర్ వన్ స్థానంలో ఉందని ఆర్థిక అభివృద్ధిని సాధించడానికి ప్రతి మహిళ ఏదో ఒక కుటీర పరిశ్రమతో అభివృద్ధి కావాలని పిలుపునిచ్చారు. సాంప్రదాయ వంటల నుండి రోజువారి వినియోగించుకునే వివిధ రకాల వస్తువులను తయారు చేసుకుని పల్లెల నుండి పట్టణాలకు ఎగుమతులు చేసే విధంగా మహిళా సంఘాల సభ్యులు పరిణతి చెందినప్పుడే రాష్ట్ర, దేశ ఆర్థిక ప్రగతిలో అద్భుతాలు జరుగుతాయన్నారు.ప్రతి కుటుంబం అభివృద్ధి పతంలో నడవాలని తెలిపారు. అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుకా దేవి మాట్లాడుతూ రూ.2కోట్ల 25 లక్షలకు సమైక్య నిధులు పెరిగాయని, 100 శాతం రికవరీతో సిఐఎఫ్ బ్యాంకు లింకేజీ, స్త్రినిధి, అంశాలలో జిల్లా స్థాయిలో సమైక్య ముందు ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూ. 12 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కును, రైసింగ్ నెంబర్ వన్ ట్రోఫీని పొందినందుకు ఎమ్మెల్యే మాధవరెడ్డి సిబ్బందిని అభినందించారు. 2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన చార్టెడ్ అకౌంటెంట్ నివేదికలను జనరల్ సెక్రెటరీ గోపు మమత చదివి వినిపించగా సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, తహసిల్దార్ ఫణికుమార్, ఎంపీడీవో శ్రీ వాణి, ఎస్ బి ఐ బ్యాంకు మేనేజర్ మోహన్ కాంత్, ఏపీఎం ముక్కెర ఈశ్వర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, సీసీలు మంజుల, మాణిక్యం, కట్టయ్య, శ్రీలత, సుజాత, రజిత, పాల్గొన్నారు.

## పర్వతగిరిలో దొంగనోట్ల కలకలం



**పర్వతగిరి, మే 28 (జనంసాక్షి) :** పర్వతగిరి మండల కేంద్రంలో దొంగ నోట్ల వ్యవహారం కలకలం సృష్టించింది. మండల కేంద్రానికి చెందిన దుర్గా శ్రీ వైన్స్ షాప్ లో గుర్తుతెలియని, వ్యక్తులు మద్యం కొనుగోలు చేశారని వారు ఇచ్చిన డబ్బులో, దొంగ నోట్లు వచ్చినట్లు మీడియాకు తెలిపారు మండల ప్రజలు వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని షాపు నిర్వాహకులు సూచించారు తమ వ్యాపారం లో వచ్చిన డబ్బులను బ్యాంకులో డిపాజిట్ చేయడానికి వెళ్లగా బ్యాంకు అధికారులు రెండు నకిలీ వంద రూపాయల నోట్లు ఒకటి 500 రూపాయలు నోటు గుర్తించినట్టు తెలిపారు నకిలీ నోట్లు మండలంలో చలామణి చేస్తున్నారని సమాచారం మండలంలో కలకలం రేపింది ప్రజలు రైతులు వ్యాపార వేత్తరు నోట్లు తీసుకునేటప్పుడు జాగ్రత్త వహించాలని పోలీసులు సూచించారు

## విద్యుద్ఘాతంతో రైతు మృతి

**చెన్నారావుపేట, మే 28 (జనం సాక్షి):** విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన మండలంలోని కాల్ నాయక్ తండ గ్రామంలో బుధవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు, తండవాసుల కథనం ప్రకారం... ఇదే గ్రామానికి చెందిన గుగులోతు బద్రు (48) అనే రైతు మంగళవారం మధ్యాహ్నం వేళలో తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లాడు. వ్యవసాయ భావి వద్ద ఉన్న విద్యుత్ మోటర్ నడవకపోవడంతో స్టార్టర్ ను మరమ్మతులు చేస్తున్నాడు. దీంతో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై పక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన చుట్టుపక్కల వారు వ్యవసాయ బావిలో నుండి మృతదేహాన్ని బయటకి తీశారు. మృతుడి కుమారుడు గుగులోతు విజేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి బుధవారం తెలిపారు.

## కాళేశ్వర ఆలయ పుష్కరాల ఆదాయం 2 కోట్ల 83 లక్షలు



**కాళేశ్వరం , మే 28 (జనం సాక్షి) :** సరస్వతి పుష్కరాలు సందర్భంగా ఆలయానికి కుండీల ద్వారా వచ్చిన కానుకలను బుధవారం లెక్కించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి మహేష్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా సహాయ కమిషనర్ ఆర్.సునీత సమీక్షంలో హుండీలు విప్పి డబ్బులు లెక్కించడం జరిగినది. హుండీల పర్యవేక్షణాధికారిగా ఇన్స్పెక్టర్ నందనం కవిత పాల్గొన్నారు. సరస్వతీ పుష్కరాలు 12 రోజులతో సహా మొత్తం 64 రోజులకు గాను 1,36,28,099/- రూపాయల ఆదాయం వచ్చింది. పుష్కరాల సందర్భంగా గదుల ద్వారా 171000/-, హెూమముల ద్వారా 123000/-, శీఘ్రదర్శనం ద్వారా 560000/-, ప్రసాదముల ద్వారా 13836552/-, హుండీలాదాయం 13628099/- మొత్తం కలిపి 28318651/- ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. మిశ్రమ బంగారు 15 గ్రాములు మిశ్రమ వెండి 1-750 గ్రాములు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, పుష్కరాల ఉత్సవ కమిటీ సభ్యులు మరియు యూనియన్ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, అన్నమయ్య సేవా ట్రస్ట్ కరీంనగర్ సభ్యులు, శ్రీ రాజరాజేశ్వర సేవా సమితి సభ్యులు కామారెడ్డి, శ్రీ వల్లి సేవా ట్రస్ట్ కరీంనగర్ సభ్యులు పాల్గొన్నారు. కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

# సరస్వతీ పుష్కరాలు ఫుల్ సక్సెస్

- అన్ని శాఖలు సమన్వయంతో పని చేశాయి..
- 30లక్షలకు పైగా భక్తులు తరలివచ్చారు..
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాం..
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ..



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సరస్వతి పుష్కరాలు అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం అయ్యాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సరస్వతి పుష్కరాలు విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుష్కరాలకు 30లక్షలకు పైగా భక్తులు వచ్చారని తెలిపారు. పుష్కరాలు ఏర్పాట్లు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమీక్షలు నిర్వహించి, దిశానిర్దేశం చేసిన ప్రకారం జిల్లా యంత్రాంగాన్ని సర్వం సన్నద్ధం చేయడం జరిగిందని చెప్పారు. సరస్వతి ఘాట్ వద్ద సరస్వతి మాతా విగ్రహం ఏర్పాటు చేసి, హారతి ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసి, ప్రతి రోజు కాశీ పూజారులచే సరస్వతి నవరత్న మాలా హారతి నిర్వహించడం విశేషమన్నారు. భక్తులు నదిలోపలికి వెళ్లకుండా బారికేడింగ్ ఏర్పాటు చేసి, ప్రతి 50 మీటర్లకు ఒక గజ ఈతగాళ్లను పెట్టి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. సింగరేణి రెస్క్యూ టీము, ఎస్డీఆర్ఎఫ్, టీములు ఏర్పాటు చేసి జాగ్రత్తలు పాటించమని వివరించారు.నట్లు తెలిపారు. 200 డార్మెటరీ, ఫుడ్ కోర్టు, కిడ్స్ ప్లే జోన్, వాహన పార్కింగ్ ఏర్పాట్లు, తాత్కాలిక బస్ స్టాండ్ ఏర్పాటు చేసి, భక్తులను ఘాట్ వరకు, ఘాట్ నుండి బస్ స్టాండ్, దేవాలయం సమీపం వరకు మిని బస్సుల్లో ఉచితంగా తరలించి సేవలు అందించినట్లు తెలియజేశారు. మెడికల్ క్యాంపుల ద్వారా అత్యవసర వైద్య సేవలు అందించామని, వర్షం వల్ల అవాంతరాలు వచ్చినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేశామని తెలిపారు. ఉచితంగా మంచినీరు, స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు మజ్జిగ, క్యూ లో ఉన్న భక్తుల సౌకర్యార్థం కూలర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి జరిగిన సరస్వతి పుష్కరాల నిర్వహణ చాలా సంతృప్తిని ఇచ్చినట్లు చెప్పారు. ఈ అనుభవం రాబోవు గోదావరి పుష్కరాల నిర్వహణకు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు. ఎస్పి కిరణ్ ఖరే మాట్లాడుతూ పుష్కరాలకు 3 వేల మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాళేశ్వరంకు లక్షల్లో భక్తులు వచ్చినా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చేశామన్నారు. 90 మినీ బస్సులు ఏర్పాటు చేసి భక్తులను ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందని, తీవ్రవాద ప్రభావిత ప్రాంతమని ప్రతిష్టాత్మకంగా తీసుకుని బందోబస్తు నిర్వహించామన్నారు. మహారాష్ట్ర, ఛత్తీస్ ఘడ్ సరిహద్దులలో పటిష్ట పోలీస్ పహారా నిర్వహించామని అన్నారు. అటవీ ప్రాంతం కావడం, మధ్యలో వర్షం రావడం జరిగిందని, తద్వారా రవాణాకు ఇబ్బందులు ఎదురైనా, అధిగమించామని అన్నారు. అటవీ ప్రాంతం కావడం వల్ల పార్కింగ్ ఏరియాలు ఏర్పాటు చేయుటకు ఇబ్బందులు వచ్చాయని అన్నారు. అధిక ఉష్ణోగ్రతలు, వర్షం వల్ల ఇబ్బందులు వచ్చినా 24 గంటలు పనిచేశామని తెలిపారు. నా ఎనిమిది సంవత్సరాలు సర్వీస్ లో ఇదొక మంచి అనుభవంగా ఉపయోగపడుతుందని తెలిపారు. వివిఐపిలు, వీఐపీలు వచ్చారని అయినా పటిష్ట బందోబస్తు నిర్వహించామని అన్నారు. సరస్వతి పుష్కరాలకు మీడియా విస్తృత ప్రచారం కల్పించినట్లు ఆయన అభినందించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ బోనాల కిషన్, డిపిఆర్ఓ శ్రీనివాస్, కాటారం డిఎస్పీ రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ బ్యూరో, మే 28 (జనంసాక్షి) :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సారంగాపూర్, జామ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పిఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ధాన్యం తూకం, లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలి ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న హమాలీలతో పాటు ప్రతి కేంద్రంలో మరో 20 మంది అదనపు కూలీలను సమకూర్చి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం జామ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ధాన్యపు తేమ శాతం, తూకం ప్రక్రియలను పరిశీలించారు. మిల్లర్లు ధాన్యంలో కోత విధిస్తున్నారని రైతుల నుంచి ఫిర్యాదు రావడంతో, కలెక్టర్ మిల్లర్‌తో మాట్లాడి అటువంటి చర్యలు తగవని స్పష్టంచేశారు. ధాన్యంలో ఎటువంటి కోతలూ లేకుండా, తూకం వేసి, తక్షణమే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, జిల్లా మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ శ్రీదేవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేవీకే మామునూరు ఆధ్వర్యంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్

**వరంగల్ ఎంజీఎం, మే 28(జనంసాక్షి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ మరియు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి వారి ఆధ్వర్యంలో వికసిత కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కేవీకే మామునూరు సమన్వయ కర్త డా న్. రాజన్న పేర్కొన్నారు. మే 29 నుండి జూన్ 12 వ తేదీ వరకు 15 రోజులు పాటు 2025 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ముందస్తు వ్యవసాయ ప్రణాళికగా కెవికె బృందం, ఇతర శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి వరంగల్ మరియు హనంకొండ జిల్లాలోని 14 మండలాలను రోజు నాలుగు బృందాలు సందర్శించనున్నట్లు తెలిపారు. రైతులతో వ్యవసాయం మరియు ఇతర రంగాలపై చర్చించడం జరుగుతుందన్నారు. గ్రామాలలో ఇఫ్కో వారి సహకారంతో డ్రోన్ స్ప్రేయింగ్ ప్రదర్శన చేపట్టనున్నట్లు వివరించారు. కె.వి.కె మామునూరు సమన్వయకర్త డాక్టర్ న్. రాజన్న , కేవికే శాస్త్రవేత్తలు మరియు పరిశోధనా స్థానాల నుంచి వచ్చే శాస్త్రవేత్తలు నేరుగా రైతులతో వివిధ పంటలలో కొత్తరకం వంగడాలు, సాంకేతికతలపై చర్చ చేపట్టనున్నట్లు తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇతర రంగాలైన పశు సంపద, విలువ ఆధారిత ఉత్పత్తులు, సేంద్రీయ వ్యవసాయం మొదలగు అంశాల మీద కూడా చర్చ మరియు సందర్శనలు చేపడతామని వివరించారు. వివిధ పంటలను సందర్శించి చీడపీడలను, ఇతర సమస్యలను గుర్తించి నివారణా మార్గాలను సూచించడం జరుగుతుందన్నారు. కొత్త సమస్యలకు పరిశోధన చేపట్టడానికి కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల పైన, భూసార పరీక్షల పంటల వైవిధ్యకరణ మరియు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహనను శాస్త్రవేత్తలు కల్పిస్తారు . కేంద్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనాలని కోరారు.

## ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరుపై ఎమ్మెల్యే హర్షం



**ఖానాపూర్ మే 28 (జనం సాక్షి) :** రాష్ట్రవ్యాప్తంగా 20 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు చేసిన ప్రభుత్వం ఖానాపూర్ నియోజక వర్గానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలను కేటాయిం చడంపై ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ హర్షం వ్యక్తం చేశారు. గిరిజన నియోజకవర్గమైన ఖానాపూర్ నియోజకవర్గాన్ని గుర్తించి ప్రాధాన్యతను కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కలకు ఆయన నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పాఠశాల నిర్మాణానికి సంబంధించి 200 కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం నిధులను వెచ్చించనున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల మంజూరిపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇన్చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాయిలు పంచుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ బాధ్యులు, శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org | గురువారం 29 మే 2025

# బంగారం షాపులో చోరీ చేసిన అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

- సుమారు 132 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం
- తెలుగు రాష్ట్రాలలో సుమారు 35 షాపులకు పైగా బంగారు నగల చోరీ



**మణుగూరు, మే 28 (జనంసాక్షి) :** మణుగూరు మండలంలో వరుస చోరీలు జరుగుతున్న నేపథ్యంలో మణుగూరు మండలంలో ప్రధాన రహదారి పక్కన ఉన్న శ్రీ వారి జువెల్లరీ దుకాణంలో నగలు చోరీ చేసిన దొంగను మణుగూరు పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు 132 గ్రాముల బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు.అందులో చైన్లు 6,ఉంగరాలు 5, నల్లపూసలు 1, అలాగే వరంగల్ జిల్లాలోని గణేష్ జువెల్లరీ దుకాణంలో సుమారు 30 గ్రాములు అపరించినట్లు తెలిపారు. ఇతర జిల్లాలో కూడా చోరీ చేసినట్లు పోలీసులు గుర్తించారు. బుధవారం మణుగూరు సబ్ డివిజన్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి రవీందర్ రెడ్డి వివరాలను వెల్లడించారు. దేవతా శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మణుగూరు మండలంలో వరుస చోరీలు గురవుతున్న నేపథ్యంలో మణుగూరు పోలీసులను మూడు బృందాలుగా ఏర్పడి వెతకడం ప్రారంభించారు. ఎస్సై ప్రసాద్ తన సిబ్బంది రామారావు, కొర్ర బాలు లతో హనుమాన్ టెంపుల్ వద్ద మంగళ వారం వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి పోలీసు వారిని చూసి భయపడి పారిపోవుటకు ప్రయత్నించగా అతనిని వెంబడించి, పట్టుకొని విచారించగా తన పేరు గొర్రెల సత్యనారాయణ, ఆకివీడు గ్రామం, భీమవరం జిల్లా ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన వాడని తాను మణుగూరు శ్రీవారి జువెలరీ షాప్ లో దొంగతనం చేసినట్లుగా ఒప్పుకున్నారు. ఇతను రెండు రాష్ట్రాలలో 35 బంగారు షాపులలో దొంగతనాలకు పాల్పడి కేసులు నమోదు అయ్యాయని తెలిపారు.అతను దొంగతనాలు చేసినట్టు నేరాలు ఒప్పుకోవడంతో నిందితున్ని మణుగూరు కోర్టులో ప్రవేశ పెట్టనున్నామని తెలిపారు.ఇట్టి కేసు ఛేదించిన వారిలో ఈ బయ్యారం సి ఐ వెంకటేశ్వర్లు, మణుగూరు ఎస్ ఐ ప్రసాద్, సి సి ఎస్ ఎస్ ఐ రామారావు, మణుగూరు సిబ్బంది రామారావు, బాలు సి సి ఎస్ సిబ్బంది వెంకట్ నారాయణ, విజయ్ లను అభినందించడం జరిగింది.

### పోలీస్ వారి హెచ్చరిక

ఇటీవల కాలంలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నందున ఎవరైనా ఊరు వెళ్తున్నప్పుడు పోలీస్ లకు సమాచారం అందించాలని అదేవిధంగా ఇంట్లో విలువైన వస్తువులు, ఆభరణాలు సురక్షిత ప్రదేశాలను భద్రపరుచుకోవాలని సూచించారు. ప్రజలందరూ వారి ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అలాగే మీ ఏరియాలో ఎవరైనా అనుమానితులుగా గుర్తిస్తే దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలని తెలిపారు.

## కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, మే 28 (జనం సాక్షి) :** జిల్లాలో కల్తీ ఎరువులు, నకిలీ విత్తనాలు అమ్మిన, అధిక ధరలకు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ అనుసంధానంతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లాలోని ఎరువుల డీలర్స్, విత్తన డీలర్స్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారులు, తో ఆయిల్ ఫామ్ సాగుపై రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాన కాలం సీజన్ ప్రారంభమవుతున్నందున అందుకు అనుకూలంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతులకు నకిలీ విత్తనాలు, ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఫర్టీలైజర్ షాపుల యాజమానులు షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డి ఏ పి, తదితర పురుగుల మందులు స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలన్నారు. లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఈ-పాస్ మిషన్లు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డీలర్లకు అందజేశారు. తదుపరి ఆయిల్ ఫామ్ సాగు అనే పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్,ఉద్యాన శాఖ అధికారి సుభాషిణి, ఎ డి ఎ నీలిమ, మండల వ్యవసాయ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక ఉన్నతిని కాంక్షిస్తూ జిరాక్స్ సెంటర్ల కేటాయింపు



**ఖమ్మం/రఘునాథపాలెం, మే 28 (జనంసాక్షి) :** ప్రతి మండల కేంద్రంలో దివ్యాంగ మహిళలచే షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం రఘునాథపాలెం మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకం లో మహిళల అర్థిక ఉన్నతిని కాంక్షిస్తూ గార్లపాటి రమాబాయి కి మంజూరైన షీ రాక్స్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భద్రత కల్పిస్తూ, దివ్యాంగులకు ఉపాధి కల్పించేలా షీ రాక్స్ పేరిట ప్రభుత్వ కార్యాలయాల వద్ద కంప్యూటర్ తో కూడిన జిరాక్స్ సెంటర్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని, ఇందులో భాగంగా రఘునాథ పాలెం మండలం తహసిల్దార్ కార్యాలయం వద్ద షీ రాక్స్ సెంటర్ ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల వద్ద జిరాక్స్ షాపు కు మంచి డిమాండ్ ఉందని, దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉపాధి పొందే అవకాశం ఉందని అన్నారు. సిటిజన్ సర్వీస్ సెంటర్, స్కానింగ్, నామినేషన్ వంటి సౌకర్యాలతో భవిష్యత్తులో విస్తరణకు కూడా అవకాశం ఉంటుందని అన్నారు. సిటిజన్ సర్వీస్ సెంటర్, జిరాక్స్ షాపులను ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద దివ్యాంగులైన మహిళలకు ప్రతి మండల కేంద్రంలో తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ముందుగా దివ్యాంగులకు కేటాయించి జిరాక్స్ కేంద్రాలు ప్రారంభిస్తామని, అనంతరం దశల వారీగా మహిళలకు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో షీ రాక్స్ సెంటర్ లను కేటాయిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, రఘునాథ పాలెం మండల తహసీల్దార్ శ్వేత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు రూపాయలకు కిలో బియ్యం సృష్టికర్త ఎన్టీఆర్

- బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**కోటగిరి, మే 28 (జనం సాక్షి) :** పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని అమలు చేసిన సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఎన్టీఆర్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులను అర్పించారు. అనంతరం పోచారం మాట్లాడుతూ ఎన్టీఆర్ వల్ల ఎంతోమంది రాజకీయాలలోనికి వచ్చారని అయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికంగా అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ఆయన హయాంలోనే జరిగిందన్నారు. అయన ప్రప్రథమంగా ప్రవేశపెట్టిన రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రజలు ఇప్పటికీ మరవకపోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ సంఘం అధ్యక్షుడు శ్రీధర్, రమేష్ బాబు, ఉదయ్ భాస్కర్, నాయకులు, విండో చైర్మన్ కూచి సిద్ధు, మండల అధ్యక్షుడు శంకర్, కొట్టం మనోహర్, ఎజాజ్ ఖాన్, పత్తి లక్ష్మణ్, హాఖీమ్, అనిల్, జుబేర్ తదితరులున్నారు.

## ముగిసిన మదన్‌లాల్ అంత్యక్రియలు

- వద్దిరాజు, పువ్వాడ, పల్లా, సండ్ర హాజరు



**రఘునాథపాలెం, మే 28 (జనంసాక్షి) :** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తదితర ప్రముఖులతో కలిసి మదన్ లాల్ అంతిమయాత్రలో పాల్గొన్నారు, అంత్యక్రియలకు హాజరయ్యారు.వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, ఆయన అంత్యక్రియలు స్వగ్రామం ఖమ్మం జిల్లా రఘునాథ పాలెం మండలం ఈర్లపూడిలో వేలాదిమంది అశ్రునయనాల మధ్య బుధవారం మధ్యాహ్నం జరిగాయి.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి అజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే వెంకటవీరయ్య, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు బొమ్మెర రాంమూర్తి,రాకేష్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరై దివంగత మదన్ లాల్ పార్థివదేహంపై పూలదండలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆ తర్వాత మదన్ లాల్ అంతిమయాత్ర సందర్భంగా ఆయన భౌతికకాయాన్ని ఉంచిన పాడేను ఎంపీ వద్దిరాజు, మాజీ మంత్రి పువ్వాడ తదితరులు తమ భుజాలపై మోశారు.డప్పు చప్పుళ్లు,టపాకాయలు కాలుస్తూ బీఆర్ఎస్ శ్రేణులు,ఈర్లపూడి,దాని పరిసర ప్రాంతాల వాసులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు,అభిమానులు దివంగత మదన్ లాల్ పార్థివదేహంపై పూలుజల్లుతూ అశ్రునయనాలతో తుది వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా “అమర్ హై అమర్ హై మదన్ లాల్ అమర్ హై,”జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్”అనే నినాదాలు హెూరెత్తగా ఈర్లపూడి వీధుల గుండా అంతిమయాత్ర సుమారు రెండున్నర గంటల పాటు సాగింది. ఎంపీ రవిచంద్ర, మాజీ మంత్రి అజయ్ కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే వెంకటవీరయ్య తదితర ప్రముఖులు దగ్గర ఉండి మదన్ లాల్ వ్యవసాయ క్షేత్రంలో కుమారుడు మృగేందర్ లాల్ చేత అంతిమ సంస్కారాలు జరిపించారు.

## ప్రభుత్వ ఉద్యోగులు నిజాయితీగా పని చేయాలి

- పారిశుధ్య కార్మికులతోనే గ్రామాల పరిశుభ్రత
- దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**కొండమల్లేపల్లి, మే 28 (జనంసాక్షి) :** ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, పరిశుభ్రతకు నిత్యం కృషి చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సేవలు అభినందనీయమని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అందజేయడంలో, గ్రామ పంచాయతీల అభివృద్ధిలో పంచాయతీ సెక్రెటరీల భాగస్వామ్యం ఎంతో కీలకమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులతో కలిసి డంపింగ్ యార్డును సందర్శించి అనంతరం రైతు వేదికలో డిఎల్పిఓ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గ పంచాయతీ సెక్రటరీలు, పారిశుద్ధ్య కార్మికుల శిక్షణా సదస్సుకు ఎమ్మెల్యే బాలునాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, ఎంపిఓలు, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, వంగాల ప్రతాప్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, తేరా గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, ఈఓ డాకు నాయక్, యజ్ఞ నారాయణ, పంచాయతీ కార్యదర్శులు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హత కలిగిన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం



**దేవరకొండ, మే 28 (జనం సాక్షి) :** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గుడిసెలో నివసిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఇందిరమ్మ ఇళ్లను కట్టించి ఇస్తున్నదని దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ తెలిపారు. బుధవారం నల్గొండ జిల్లా, దేవరకొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో పదేళ్లలో ఒక్కరికి ఇండ్లు ఇవ్వలేదని, అలాంటిది తాము ఇచ్చిన వాగ్దానం ప్రకారం లబ్ధిదారులందరికీ ,ముఖ్యంగా అత్యంత పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఐదు వందలు చొప్పున ఇండ్లు కట్టించి ఇస్తున్నామని, పేదల్లో అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని, రానివారు అధైర్య పడాల్సిన అవసరం లేదని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రం పొందిన లబ్ధిదారులు 30 రోజులలో గృహాల నిర్మాణాన్ని ప్రారంభించాలని, లేనట్లయితే మంజూరు రద్దవుతాయని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం లో 2346 మంజూరు ఉత్తర్వులను బుధవారం ఇస్తున్నట్లు ఆమె వెల్లడించారు. అంతకుముందు జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, విధివిధానాలు, తదితర అంశాలను వెల్లడించారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి , తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ప్రజా ప్రతినిధులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ లబ్ధిదారులకు మంజూరు ఉత్తర్వులను పంపిణీ చేశారు.

## బాన్సువాడలో భగ్గుమన్న వర్గపోరు


- ఆందోళనలో ఏనుగు వర్గం
- అధికారంలో పోచారం వర్గం



**నిజామాబాద్ జిల్లా బ్యూరో, మే 28 (జనం సాక్షి) :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో గల వర్గాపోరు మరోసారి బహిర్గతమైంది. తమ నాయకుడే బాన్సువాడ నియోజకవర్గానికి పార్టీ ఇంచార్జి అని ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం ఆందోళన చేయగా, తమ నాయకుడు బాన్సువాడ ఎమ్మెల్యేగా ఉన్నందున అధికారం తమదేనని పోచారం వర్గం పేర్కొనడం గమనార్హం. బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస గార్డెన్ లో బుధవారం బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల అబ్జర్వర్లు సత్యనారాయణ గౌడ్, వేణుగోపాల్ యాదవ్, అగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ బాలరాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పార్టీ కార్యకర్తలను ఉత్తేజ పరిచేందుకు, పార్టీ బలోపేతం చేసేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశామని, అందులో బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సమావేశానికి హాజరు కావడానికి సమాచారం లేదని మాజీ నియోజక వర్గాల నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు, నియోజకవర్గ ఇంఛార్జ్ కు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా సమావేశం నిర్వహిస్తున్నారని ఆరోపించారు. దీంతో సజావుగా సమావేశం ఒక్కసారిగా వేడెక్కింది. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డిని కలిసేందుకు ప్రయత్నం చేయగా వారిని పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు రోడ్డుపై బైఠాయించారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, వారి వద్దకు చేరుకొని రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. పార్టీ కొరకు కష్టపడే ప్రతి కార్యకర్తలను కలుపుకొని వెళ్లేందుకు కృషి జరుగుతుందని హామీ ఇవ్వడంతో వారు వెను తిరగడం జరిగింది. అనంతరం జరుగుతున్న సమావేశంలో నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజల సమస్యలు, పార్టీ కార్యాచరణ వంటి అంశాలపై చర్చించారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని విజయతీరాలకు చేర్చడానికి కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పని చేయాలని స్థానిక సంస్థల్లో విజయ బావుటా ఎగరేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొబైల్ ఫోన్ల రికవరీలో జిల్లాకు ప్రథమ స్థానం





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, మే 28 (జనం సాక్షి) :** స్పెషల్ డ్రైవ్ ద్వారా 107 మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారి ఫోన్ల ను రికవరీ చేయడం జరిగిందని, బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లు పొందవచ్చని మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమస్థానంలో నిలిచిందని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, బుదవారం వెల్లడించారు. సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరికి గురైన 107 మొబైల్ ఫోన్లను సుమారు 15 లక్షల విలువగల వాటిని స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ మొబైల్ రికవరీలలో రాష్ట్రంలోని జిల్లాలలో కమిషనరేట్లను మినహాయిస్తే, కామారెడ్డి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని ఇప్పటివరకు 3150 మొబైల్ ఫోన్లు రికవరీ చేయడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలని మరియు సిమ్ కార్డ్ బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త సిమ్ తీసుకోవాలని. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐఎంఈ వివరాలు సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులబంగా దొరికే అవకాశం ఉందన్నారు. జిల్లా పోలీసు కార్యాలయములో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ ఎస్ ఐ, 10 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. గత 7 రోజులలో ఈ టీం అధికారులు 107 ఫోన్ లను రికవరీ చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా 107 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన టీం సబ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగుతుంది. వారు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి ఆర్ఎస్ఐ. బాలరాజ్ ని సంప్రదించి 8712686114 ఫోన్ కు సంభంధించిన వివరాలు చూపించి తీసుకొనగలరు.




# డీలా పడ్డ ఓలా!..

**• ఊహించని రీతిలో..**




**జనంసాక్షి:**అమ్మకాల్లో అగ్రగామిగా దూసుకెళ్లిన దేశీయ దిగ్గజం ఓలా ఎలక్ట్రిక్.. మే నెలలో కొంత వెనుకపడింది. టీవీఎస్ మోటార్ అగ్రస్థానంలోనూ.. బజాజ్ ఆటో తరువాత స్థానంలోనే నిలవడంతో..ఓలా ఎలక్ట్రిక్ మూడోస్థానంలో నిలిచింది. చాలా రోజుల నుంచి భారీ అమ్మకాలతో తిరుగులేని కంపెనీగా నిలిచిన ఓలా ఎలక్ట్రిక్ మార్కెట్ వాటా తగ్గుముఖం పట్టింది. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని ఓలా ఎలక్ట్రిక్.. మే నెల మొదటి 26 రోజుల్లో 20 శాతం మార్కెట్ వాటాను కలిగి ఉంది. ఏప్రిల్‌లో నెలతో పోలిస్తే ఈ వాటా చాలా తక్కువ. మే 1వ తేదీ నుంచి 26వ తేదీ మధ్యకాలంలో కంపెనీ 15,211 వాహనాలను రిజిస్ట్రేషన్ చేసింది. 2024 మే నెలలో కంపెనీ 37,388 యూనిట్ల రిజిస్ట్రేషన్లను నమోదు చేసింది. దీన్ని బట్టి చూస్తే.. 2024తో పోలిస్తే 2025లో సేల్స్ 60 శాతం తగ్గినట్లు స్పష్టంగా తెలుస్తోంది. ఈ నెలలో టీవీఎస్ మోటార్ 25 శాతం మార్కెట్ వాటాను నమోదు చేయగా.. బజాజ్ ఆటో 22.6 శాతం వాటాను నమోదు చేశాయి. ఈ కంపెనీల సేల్స్ కొంత తగ్గినప్పటికీ.. ఓలా ఎలక్ట్రిక్ కంటే కూడా ముందంజలో ఉన్నాయి. ఏథర్ ఎనర్జీ మార్కెట్ వాటా కూడా మే నెలలో 14.9% నుంచి 13.1%కి తగ్గింది, ఈ కాలంలో వాహన రిజిస్ట్రేషన్లు 13,287 యూనిట్ల నుంచి 9,962 యూనిట్లకు తగ్గాయి. తొలి 5,000 మంది కస్టమర్లకు రూ.10,000 ఆఫర్‌తో రోడ్‌స్టర్ ఎక్స్ పోర్ట్‌ఫోలియో మోటార్ సైకిళ్ల డెలివరీలను ప్రారంభించినట్లు ఓలా ఎలక్ట్రిక్ వెల్లడించింది. "మోటార్ సైకిల్ విభాగంలోకి ప్రవేశించే క్రమంలో 'రోడ్‌స్టర్ ఎక్స్' అనేది ఒక సాహసోపేతమైన ముందడుగు. ఈ డెలివరీతో ద్విచక్రవాహన కేటగిరిలో ఈవీ సామర్థ్యం అన్‌లాక్ అవుతుంది. ఈవీల వినియోగం, మరింత పుంజుకుంటుంది" అని ఓలా ఎలక్ట్రిక్ చైర్మన్ ఎండీ భవీష్ అగర్వాల్ తెలిపారు. ఓలా కంపెనీ రోడ్‌స్టర్ ఎక్స్ సిరీస్‌లో మోటార్‌సైకిల్స్‌ను 2.5కేడబ్ల్యూహెచ్, 3.5కేడబ్ల్యూహెచ్, 4.5కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ వేరియంట్‌లలో అందిస్తోంది. వీటి ధరలు వరుసగా రూ.99,999, రూ.1,09,999, రూ.1,24,999గా ఉన్నాయి. రోడ్‌స్టర్ ఎక్స్ ప్లస్‌లో సిరీస్‌లో 4.5కేడబ్ల్యూహెచ్ వేరియంట్ ధర రూ.1,29,999, మరో వేరియంట్ 9.1కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ మోటార్ సైకిల్ ధర రూ.1,99, 999గా ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఈవీల జోరు పెరగడం.. ఎక్కువ మంది ఎలక్ట్రిక్ స్కూటర్లను ఎంచుకోవడంతో టూవీలర్ విభాగం పుంజుకోవడానికి దోహదపడుతోందని పరిశ్రమవర్గాలు పేర్కొంటున్నాయి. 2025 – 26లో అమ్ముడైన మొత్తం టూవీలర్లలో ఈవీల వాటా 6 శాతానికి పైగా నమోదైంది. 'రాబోయే కాలంలో ఈవీల ధరలు దిగొచ్చే అవకాశం ఉండటం, ప్రభుత్వ ప్రోత్సాహం వంటి అంశాలతో స్కూటర్ పరిశ్రమలో ఈవీల వాటా మరింత పెరగడం ఖాయం. ఇప్పటికే ఈ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది' అని అన్నారు

# నష్టాల్లో ముగిసిన సూచీలు..

## రాణించిన ఎల్ఐసీ షేర్లు

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలున్నప్పటికీ.. బ్లాక్‌డీల్స్, ప్రైమరీ మార్కెట్‌లో పెరిగిన యాక్టివిటీ మూలంగా నిధులు తరలివెళ్లాయి. దీంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాల్లో ముగిశాయి. రోజంతా ఓ మోస్తరు స్థాయిలో కదలాడి చివరికి నష్టాల్లో స్థిరపడ్డాయి. ఎఫ్ఎంసీజీ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. సెన్సెక్స్ ఉదయం 81,457.61 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,551.63) ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,244.02 – 81,613.36 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 239 పాయింట్ల నష్టంతో 81,312.32 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 73.75 పాయింట్ల నష్టంతో 24,752.45 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం 85.37గా ఉంది.



సెన్సెక్స్ 30 సూచీలో ఐటీసీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 64.61 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,317 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఎల్ఐసీ షేర్లు పైకి: ఎల్ఐసీ షేర్లు నేడు దూసుకెళ్లాయి. మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.19,013 కోట్ల నికర లాభాన్ని (38 శాతం) కంపెనీ నమోదు చేసిన నేపథ్యంలో కంపెనీ షేర్లు ఉదయం 9 శాతం మేర లాభపడ్డాయి. చివరికి బీఎస్ఈలో రూ.69.30 లాభంతో (7.96 శాతం) రూ.940 వద్ద ముగిశాయి. ఎన్ఎస్ఈలో రూ.69.50 (7.98 శాతం) లాభంతో రూ.940.75 వద్ద స్థిరపడ్డాయి. ఐటీసీ షేర్లు పతనం: ఐటీసీలో బ్రిటీష్ మల్టీనేషనల్ బీఏటీ పీఎల్‌సీ 2.3 శాతం మేర తన వాటాలను బ్లాక్ డీల్ ద్వారా విక్రయించిన నేపథ్యంలో కంపెనీ షేర్లు పతనం అయ్యాయి. ఆరంభంలో 5 శాతం మేర క్షీణించాయి. చివరికి ఎన్ఎస్ఈలో 2.97 శాతం నష్టంతో రూ.421 వద్ద ముగిశాయి.

# బీఎస్ఎన్ఎల్‌కు లాభాల పంట

**• క్యూ4లో రూ.280 కోట్లు**

**• క్యూ3లోనూ రూ.262 కోట్లు**

**జనంసాక్షి:**ప్రభుత్వ రంగ టెలికం దిగ్గజం బీఎస్ఎన్ఎల్ గతేడాది(2024-25) చివరి త్రైమాసికంలోనూ టర్న్‌అరౌండ్ ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి(క్యూ4)లో నష్టాలను వీడి రూ.280 కోట్ల నికర లాభం ఆర్జించింది. అంతక్రితం ఏడాది(2023-24) ఇదే కాలంలో రూ. 849 కోట్ల నికర నష్టం నమోదైంది. గతేడాది క్యూ3(అక్టోబర్-డిసెంబర్)లోనూ రూ.262 కోట్ల నికర లాభం ఆర్జించిన సంగతి తెలిసిందే. వెరసి 2007 తదుపరి వరుసగా రెండో త్రైమాసికంలోనూ లాభాలు ప్రకటించినట్లు కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. గత 18ఏళ్ల తరువాత నిర్వహణ లాభం, సానుకూల మార్జిన్లు, నికర లాభాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఫలితంగా మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర నష్టం భారీగా(58 శాతం) తగ్గి రూ.2,247 కోట్లకు పరిమితమైంది. 2023-24లో రూ.5,370 కోట్ల నష్టం నమోదైంది. నిర్వహణ ఆదాయం 8 శాతం ఎగసి రూ.20,841 కోట్లను తాకింది. మొత్తం ఆదాయం 10 శాతం బలపడి రూ.23,400 కోట్లకు చేరగా.. 2023-24లో నమోదైన 3 సర్కిళ్లతో పోలిస్తే సుమారు 10 సర్కిళ్లలో నికర లాభాలు సాధించినట్లు సింధియా వెల్లడించారు. గతేడాది కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా రూ.24, 432 కోట్ల పెట్టుబడులు వెచ్చించినట్లు తెలియజేశారు. ఆదాయంలో మొబిలిటీ నుంచి 6 శాతం వృద్ధితో రూ.7,499 కోట్లు లభించగా.. ఫైబర్ టు హోమ్ బిజినెస్ 10 శాతం అధికమై రూ.2,923 కోట్లు అందుకుంది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.15 | ₹ 5.17 |

## బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 89,350 (22 క్యారెట్లు) | ₹ 97,480 (24 క్యారెట్లు) |

## వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్

₹ 1,11,000

# కొత్త ఈపీఎఫ్‌వో.. ఫిక్స్‌డ్ డిపాజిట్లు

## జూన్ 1 నుంచి కీలక మార్పులు

**జనంసాక్షి:**మే నెల ముగింపునకు వచ్చేసింది. మరి కొన్ని రోజుల్లో జూన్ నెల ప్రారంభం కాబోతోంది. దేశంలో అనేక ముఖ్యమైన ఆర్థిక మార్పులు జూన్ 1 నుంచి అమలులోకి రానున్నాయి. ఇవి మీ పొదుపు, క్రెడిట్ కార్డు వాడకం, ప్రావిడెంట్ ఫండ్ రాబడిని ప్రభావితం చేస్తాయి. జూన్ 1 నుంచి ఏయే మార్పులు అమల్లోకి రానున్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం..ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ జూన్ 1 నుంచి అప్‌గ్రేడ్ చేసిన నూతన ఈపీఎఫ్ఓ 3.0 వ్యవస్థను ప్రారంభించనుంది. పీఎఫ్ ఉపసంహరణలను సులభతరం చేయడం, కేవైసీ అప్‌డేట్‌లను క్రమబద్ధీకరించడం, క్లెయిమ్ ప్రాసెసింగ్‌ను వేగవంతం చేయడం ఈ కొత్త విధానం లక్ష్యం. ఈపీఎఫ్ నిధులను సులభంగా, వేగంగా పొందేందుకు వీలుగా ఏటీఎం తరహా కార్డులను ప్రవేశపెట్టడం ఇందులో ప్రధాన ఆకర్షణ. యాక్సిస్ బ్యాంక్ జూన్ 20 నుంచి క్రెడిట్ కార్డు లావాదేవీల వర్గీకరణలో సవరణలు చేయనుంది. రివార్డ్ పాయింట్లు, ఫీజు మినహాయింపులు ఏ లావాదేవీలకు వర్తిస్తాయో కొత్త అప్ డేట్ స్పష్టం చేస్తుంది. కోటక్ మహీంద్రా బ్యాంక్ తన క్రెడిట్ కార్డ్ రివార్డ్ ప్రోగ్రామ్‌లు, ఫీజులలో జూన్ 1 నుండి మార్పులను అమలు చేస్తుంది. ఖర్చు కేటగిరీలలో సంపాదించిన రివార్డ్ పాయింట్లపై కొత్త పరిమితులు రానున్నాయి. అలాగే కొన్ని క్రెడిట్ కార్డ్ ఫీజులు పెరుగుతాయి. ఇవి కార్డు రకాన్ని బట్టి మారుతాయి. సవరించిన బెనిఫిట్ లు, ఖర్చులకు అనుగుణంగా కార్డుదారులు తమ కార్డు వినియోగాన్ని మార్చుకోవాలి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి బ్యాంకులు ఇప్పటికే తమ ఎఫ్‌డీ వడ్డీ రేట్లను తగ్గించాయి. మరిన్ని బ్యాంకులు జూన్ 1 నుండి వడ్డీ రేట్లను తగ్గించవచ్చు. ప్రస్తుత రేట్లు 6.5 శాతం నుంచి 7.5 శాతం మధ్య




ఉన్నందున, రేట్ల కోతకు ముందు అధిక రాబడిని పొందడానికి ఇన్వెస్టర్లు తమ డిపాజిట్లను ఇప్పుడే లాక్ చేసుకోవాలని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) జూన్ 1 నుండి ఓవర్ నైట్ మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్ (ఎంఎఫ్ఓఎస్) కటాఫ్ సమయాలను సవరించనుంది. ఈ మార్పు క్లయింట్ ఫండ్స్ తాకట్టు ఆధారిత అప్ స్ట్రీమింగ్‌ను క్రమబద్ధీకరిస్తుంది. ఒక రోజులో మెచ్యూరిటీ అయ్యే రిస్క్ లేని ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టే ఓవర్‌నైట్ ఫండ్‌లు సర్దుబాటు చేసిన రిడంప్షన్, లావాదేవీ సమయాలను కలిగి ఉంటాయి. ఇది నెట్ అసెట్ వాల్యూ (ఎన్‌ఏవీ) లెక్కలను ప్రభావితం చేస్తుంది.

# అందాల రాణికి బిగ్ షాక్..

## రాచెల్ గుప్తా కిరీటం వెనక్కి!

మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2024 రాచెల్ గుప్తాకు బిగ్ షాక్ తగిలింది. ఆమె తన టైటిల్‌ను వదులుకుంటున్నట్లు ప్రకటన చేసింది. అయితే ఈలోపు నిర్వాహకులే ఆమెను టైటిల్ నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించి ట్విస్ట్ ఇచ్చారు. ఇండియన్ మోడల్ రాచెల్ గుప్తాఇన్‌స్టాగ్రామ్‌లో సంచలన పోస్ట్ చేశారు. విషపూరితమైన వాతావరణంలో తాను ఇంతకాలం ఉన్నానని, ఇక మౌనంగా భరించడం తన వల్ల కాదని, రాజీనామా నిర్ణయం కష్టమే అయినా తప్పట్లేదని, ఇంతకాలం తనకు మద్దతుగా నిలిచిన వాళ్లను నిరుత్సాహపరుస్తున్నందుకు క్షమించాలని ఓ పోస్ట్ చేశారు. ""వాస్తవాలు త్వరలోనే బయటకు వస్తాయి" అంటూ త్వరలో ఓ వీడియో ద్వారా పూర్తి వివరాలను వెల్లడిస్తానని అన్నారామె. అయితే ఈలోపు మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ నిర్వాహకులు ఆమె పోస్టునకు పూర్తి విరుద్ధంగా స్పందించారు. గుప్తాను అధికారికంగా తొలగిస్తున్నట్లు ఓ ప్రకటన విడుదల చేశారు. "ఆమె తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నాలు చేశారని, సొంత వ్యవహారాలకు ప్రాధాన్యం ఇచ్చారని, గ్వాటెమాలా అధికారిక పర్యటనకు నిరాకరించార"ని పేర్కొంది. మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2024 టైటిల్‌ను తొలగిస్తున్నామని, 30 రోజుల్లో కిరీటం తమ కార్యాలయంలో అప్పగించాలని ఆమెను ఆదేశించారు. నిబంధనల ప్రకారం.. ఫిలిప్పీన్స్‌కి చెందిన సీజే ఓపియాజాకు కిరీటం వెళ్లే అవకాశాలు ఉన్నాయిపంజాబ్ జలంధర్‌కు చెందిన 21 ఏళ్ల రాచెల్ గుప్తా కిందటి ఏడాది ఆగష్టులో మిస్ గ్రాండ్ ఇండియా టైటిల్ దక్కించుకుంది. ఆపై అక్టోబర్ 25వ తేదీ బ్యాంకాక్‌లో జరిగిన పోటీల్లో 70 దేశాలకు చెందిన అందెగత్తెలను వెనక్కినెట్టి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ టైటిల్‌ను గెల్చుకుంది.



## ఆ సీనియర్ తప్ప తాగి.. నాతో అనుచితంగా ప్రవర్తించారు


ఆయనో సీనియర్ పార్లమెంటేరియన్. చట్ట సభకు సంబంధించిన ఓ కార్యక్రమం జరుగుతోంది. ఆ ఈవెంట్‌లో పీకల దాకా తాగారు. అంతటితో ఆగకుండా అక్కడే ఉన్న యువ సభ్యురాలితో అనుచితంగా ప్రవర్తించారు. ఇది ఫిర్యాదు దాకా వెళ్లింది. సీనియర్ సభ్యుడొకరు తనను బాగా ఇబ్బంది పెట్టారని ఆస్ట్రేలియా స్వతంత్ర సెనేటర్ ఫాతిమా పేమన్ ఆరోపణలకు దిగారు. ఈ మేరకు పార్లమెంటరీ వర్క్‌ప్లేస్ సపోర్ట్ సిస్టమ్ లో ఆమె ఫిర్యాదు కూడా చేశారు. "పార్లమెంట్ వ్యవహారాలకు సంబంధించిన కార్యక్రమంలో ఆయన బాగా తాగారు. నన్ను కూడా తాగి.. టేబుల్ ఎక్కడి డ్యాన్స్ చేయమంటూ బలవంతం చేయబోయారు. అయితే అందుకు నేను ఒప్పుకోలేదు... నాకంటూ కొన్ని హద్దులు ఉన్నాయి అంటూ కటువుగానే ఆయనకు సమాధానం ఇచ్చా" ఆమె తన ఫిర్యాదులో ప్రస్తావించారు. సదరు సీనియర్ సెనేటర్ పేరును ఆమె మీడియాకు ప్రస్తావించలేదు. అయితే ఆ వ్యాఖ్యలు మతపరంగా తన మనోభావాలను దెబ్బతీయడంతో పాటు లైంగిక వేధింపుల కిందకు వస్తుందంటూ ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై సత్వరమే స్పందించిన పీడబ్ల్యూఎస్ విచారణ జరుపుతామని ఆమెకు హామీ ఇచ్చింది.




## 'కొత్త సీఈఓ నియామకానికి పకడ్బందీ ప్రక్రియ అవసరం'

**జనంసాక్షి:**ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లో అకౌంటింగ్ సంబంధిత వ్యత్యాసాలు బయటపడుతున్న నేపథ్యంలో బ్యాంకుకు కొత్త సీఈఓను నియమించేందుకు ఆర్‌బీఐ మరింత పకడ్బందీ ప్రక్రియ చేపట్టాలని పరిశ్రమ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కొత్త సీఈఓ నియామకం కోసం బ్యాంక్ బోర్డు ఆర్‌బీఐకి చేసిన ప్రతిపాదనలకు అనుగుణంగా బ్యాంకు నామినేషన్ అండ్ రెమ్యునరేషన్ కమిటీ (ఎన్‌ఆర్సీ) నేతృత్వంలో స్వతంత్ర ఉప సంఘం సీఈఓ పేర్లను పరిశీలిస్తే మేలని తెలిపారు. 'బ్యాంక్‌లో భారీ అవకతవకలు చోటు చేసుకుంటున్నట్లు వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఎన్ఆర్సీ స్వతంత్ర ఉపసంఘం ఆధ్వర్యంలో సీఈఓ అభ్యర్థి సిఫార్సులకు అధిక ప్రాముఖ్యత ఉంటుంది' అని ఉన్నత స్థాయి నియామకాలతో సంబంధం ఉన్న ఒక సీనియర్ బ్యాంకర్ తెలిపారు. జూన్ 30లోగా కొత్త సీఈఓ నియామకానికి ప్రతిపాదనలు సమర్పించాలని ఆర్‌బీఐ ఇప్పటికే బ్యాంకుకు సూచించింది. సీఈఓ ఎంపిక ప్రక్రియలో తమ బ్యాంక్ బోర్డు అడ్వాన్స్‌డ్ స్టేజ్‌లో ఉందని, నిర్ణీత గడువుకు ముందే సిఫార్సులను ఆర్‌బీఐకి సమర్పిస్తామని బ్యాంక్ తెలిపింది. గ్లోబల్ సెర్చ్ సంస్థలు షార్ట్ లిస్ట్ చేసిన పేర్లను బ్యాంకింగ్ రంగంలో అపార అనుభవం కలిగినవారు, రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్‌లతో కూడిన ప్యానెల్ క్షుణ్ణంగా పరిశీలించాలని బ్యాంకింగ్ నిపుణులు తెలుపుతున్నారు. అకౌంటింగ్ అవకతవకల నేపథ్యంలో ఇండస్‌ఇండ్ బ్యాంక్ ఎండీ, సీఈవో సుమంత్ కథ్పాలియా ఇటీవల రాజీనామా చేశారు. అంతకన్నా ముందే డిప్యూటీ సీఈవో అరుణ్ ఖురానా తన స్థానం నుంచి తప్పుకున్నారు. దానికంటే ముందే బ్యాంక్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ (సీఎఫ్‌వో) గోవింద్ జైన్ వైదొలిగారు.

## 51 రాష్ట్రంగా చేరితే గోల్డెన్ డోమ్ ఫ్రీ



అవసరం లేదు. ఈ ఆఫర్‌ను వారు పరిగణనలోకి తీసుకుంటారని అనుకుంటున్నా" అని ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో రాసుకొచ్చారు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై కెనడా నుంచి ఇంకా స్పందన రాలేదు. ఇజ్రాయెల్ 'ఐరన్ డోమ్' తరహాలో అమెరికా కోసం 'గోల్డెన్ డోమ్' క్షిపణి రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు ట్రంప్ ఇటీవల ప్రకటించారు. ఈ వ్యవస్థ నిర్మాణానికి 175 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.15 లక్షల కోట్లు) ఖర్చవుతుందని పేర్కొన్నారు. దీంతో అమెరికా ఇక అంతరిక్షంలోనూ ఆయుధాలను మోహరించనుంది. 2029 చివరి నాటికి ఈ వ్యవస్థను అందుబాటులోకి తెస్తామని ఆయన వెల్లడించారు. ఈ ప్రకటన తర్వాత కెనడా ప్రధాని మార్క్ కార్నీ స్పందిస్తూ.. తాము కూడా ఈ వ్యవస్థలో చేరేందుకు సిద్ధమేనని అన్నారు. ఇందుకోసం అగ్రరాజ్యంతో ఉన్నత స్థాయి చర్చలు జరుపుతామన్నారు. ఈ క్రమంలోనే తాజాగా ట్రంప్ దీనిపై పోస్ట్ చేయడం గమనార్హం. కాగా.. అమెరికా అధ్యక్ష ఎన్నికల నాటి నుంచే కెనడా 51వ రాష్ట్రంగా చేరాలని ట్రంప్ డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. దీన్ని కెనడా సర్కారు ఖండిస్తూ వస్తోంది. తమ దేశం అమ్మకానికి లేదంటూ గట్టిగా చెప్పింది. ఈ క్రమంలోనే అధికారంలోకి వచ్చిన తర్వాత పొరుగు దేశంపై ట్రంప్ సుంకాలతో విరుచుకుపడ్డారు. ప్రతిగా కెనడా కూడా టారిఫ్‌లు విధించింది.


# ట్విటర్ బంపర్ ఆఫర్..

## ఇండో-అమెరికన్ సీఈవోకి గూగుల్ రూ. 855 కోట్ల ఆఫర్

**జనంసాక్షి:**భారత సంతతికి చెందిన సీఈవో, యూ ట్యూబ్ సీఈఓ నీల్ మోహన్ ఇటీవల కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ప్రముఖ సెర్చ్ ఇంజిన్ గూగుల్‌ను వీడి ట్విటర్‌లో చేరకుండా ఉండేందుకు గ్లోబల్ టెక్ దిగ్గజం గూగుల్ భారీ మొత్తంలో ఆఫర్ చేసిందట. జెరోధా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ పాడ్‌కాస్ట్‌లో నీల్ మోహన్ తన అనుభవాలను, విశేషాలను పంచుకున్నారు. %గ్గవతీశీనష్ఠు% సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ ఇటీవల తన పాడ్‌కాస్ట్ తాజా ఎపిసోడ్‌లో నీల్ మోహన్‌తో సంభాషించారు. రాజకీయాలపై సోషల్ మీడియా ప్రభావం నుండి ప్లాట్‌ఫామ్ అల్గోరిథంను ఛేదించే చిట్కాల వరకు ఇద్దరూ అనేక అంశాలపై చర్చించారు. సుదీర్ఘకాలంగా యూట్యూబ్‌లో ఎగ్జిక్యూటివ్‌గా సేవలు అందించి 2023నుంచి గూగుల్‌కు చెందిన వీడియో షేరింగ్ ప్లాట్‌ఫాం సీఈవోగా ఉన్న ఇండియన్ అమెరికన్ నీల్ మోహన్ గూగుల్ యాడ్స్, యూట్యూబ్ వ్యూహంలో కీలక పాత్ర పోషిస్తున్న సంగతి తెలిసిందే. ట్విటర్ (ఎక్స్)లో చేరకుండా ఉండేందుకు 2011లో 15 ఏళ్ల క్రితం గూగుల్ మీకు 100 మిలియన్ డాలర్లు (దాదాపు 855 కోట్ల రూపాయలు) చెల్లించిదటగా అని ప్రశ్నించాడు నిఖిల్ కామత్ వాదనను ఖండించకపోవడంతో ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్‌గా మారింది. అయితే 2011 టెక్ క్రంచ్ నివేదిక ప్రకారం అనేక సంవత్సరాలు కొనసాగే పరిమిత స్టాక్ యూనిట్ల రూపంలో , గూగుల్ ఆఫర్ ఇచ్చిందట నీల్‌మోహన్‌కు. అలా నీల్ మోహన్‌కు దూకుడు కళ్లెం వేసిందని తెలిపింది. అప్పటికే గూగుల్ ఉత్పత్తి అభివృద్ధి వ్యూహంలో కీలకంగా ఉన్న నీల్‌మోహన్‌ను వదులుకోవడానికి ఇష్టపడని గూగుల్ యూట్యూబ్ భవిష్యత్తు దృష్ట్యా ఇలాంటి సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ చర్య దీర్ఘకాలంలో గూగుల్‌కు మంచి ఫలితాలను అందించింది. అంతేకాదో సుందర్ పిచాయ్‌ను బోర్డులోకి తీసుకురావడానికి ట్విటర్ ప్రయత్నించిందట. దీంతో పిచాయ్‌కి కూడా 50 మిలియన్ల స్టాక్ గ్రాంట్ ఆఫర్ ఇచ్చింది గూగుల్. స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ, స్టాన్‌ఫోర్డ్ గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ఎంబీఏ చేశారు. ఆ తరువాత నీల్ మోహన్, ఆండర్సన్ కన్సల్టింగ్ (ఇప్పుడు యాక్సెంచర్)లో తన కెరీర్‌ను ప్రారంభించారు. అ?క్కడినుంచి అంచలంచెలుగా ఎదుగుతూ చివరికి బిజినెస్ ఆపరేషన్స్ వైస్ ప్రెసిడెంట్ అయ్యారు. ఆ తరువాత . 2007లో గూగుల్ డబుల్ క్లిక్‌ను 3.1 బిలియన్‌డాలర్లకు కొనుగోలు చేయడంతో గూగుల్ యాడ్స్ విభాగంలో ముఖ్యమైన ఎగ్జిక్యూటివ్ అయ్యారు. 2023లో సుసాన్ వోజ్సికి తర్వాత నీల్ మోహన్ యూట్యూబ్ సీఈవోగా నియమితులయ్యారు. తన తండ్రి ఇండియాలో ఐఐటీలో చదివి పీహెచ్‌డీ కోసం అమెరికా వెళ్లారని మోహన్ తెలిపారు. తన తల్లిదండ్రులు గ్రాడ్యుయేట్ విద్యార్థులుగా ఉన్నప్పుడే తాను పుట్టానని, తన బాల్యంలో ఎక్కువ భాగం అమెరికాలో గడిచిందని చెప్పుకొచ్చారు. అయితే 1986లో భారతదేశానికి తిరిగి వచ్చా.. ఆ సమయంలో లక్నోలోని సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్‌లో చేరినపుడు చాలా భయం వేసింది. ఎందుకంటే నాకు హిందీమీద అంత పట్టు లేదు, ఏడో తరగతిలో అదో పెద్ద సవాల్ అంటూ గుర్తు చేసుకున్నారు.



## పెట్రోల్, డీజిల్ విక్రయాలకు ప్రత్యేక అవుట్‌లెట్లు




**జనంసాక్షి:**ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) అనుబంధ సంస్థగా ఉన్న చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (సీపీసీఎల్) రిటైల్ ఇంధన మార్కెట్లోకి ప్రవేశించడానికి పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు లభించాయి. దీంతో సీపీసీఎల్ ప్రత్యేకంగా తన సొంత బ్రాండెడ్ అవుట్లెట్ల ద్వారా పెట్రోల్, డీజిల్‌ను విక్రయించనుంది. ప్రస్తుతం సీపీసీఎల్ చెన్నైలోని మనాలిలో సంవత్సరానికి 10.5 మిలియన్ టన్నుల (ఎంటీపీఏ) సామర్థ్యంతో క్రూడాయిల్ రిఫైనరీని నిర్వహిస్తోంది. ఇప్పటివరకు కంపెనీ మొత్తం ఉత్పత్తులను రిటైల్ అమ్మకాలను నిర్వహించే ఐఓసీకి సరఫరా చేసింది. సొంత రిటైల్ అవుట్లెట్లను ఏర్పాటు చేయడం ద్వారా ఐఓసీ, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), రిలయన్స్, షెల్, నయారా ఎనర్జీ వంటి ప్రధాన ఇంధన రిటైలర్లతో సీపీసీఎల్ పోటీ పడనుంది. కంపెనీ ఉత్పత్తుల పంపిణీ కోసం గతంలో ఐఓసీపై ఆధారపడిన సీపీసీఎల్ రిటైల్ రంగంలోకి ప్రవేశించడం దాని సొంత ఇంధన ధరలు, అమ్మకాల వ్యూహాలను నియంత్రించడం ద్వారా లాభాలు ఆర్జించనుంది. భవిష్యత్తులో ప్రీమియం ఇంధన ఆఫర్లు, ప్రత్యామ్నాయ ఇంధన పరిష్కారాలను విస్తరించడానికి ఈ చర్యలు వీలు కల్పిస్తున్నాయి. అయితే సీపీసీఎల్ తన రిటైల్ అవుట్లెట్ల సంఖ్యను, వాటి లోకేషన్లను ఇంకా ఖరారు చేయాల్సి ఉంది.





# పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

- అక్రమ నివారణ కోసం ఎనిమిది చెక్ పోస్టులు
- క్రయవిక్రయాలు చేస్తే రసీదు తప్పనిసరి
- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో మే 28 (జనం సాక్షి):**
బక్రీద్ పండుగను పునస్కరించుకొని ఎవరైనా పశువులను అక్రమ రవాణా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వికారాబాద్ ఎస్పీ నారాయణ రెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి, ఆద్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు మరియు పశుసంవర్ధక శాఖ అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి జిల్లాలోని పోలీసు అధికారులు పశుసంవర్ధక శాఖకు చెందిన ముఖ్య అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ, జూన్ 7వ తేదీన జరగబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో పశువుల అక్రమ రవాణాను నిరోధించడానికి తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు.అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా వ్యాప్తంగా వ్యూహాత్మకంగా మొత్తం 8 ప్రత్యేక తనిఖీ కేంద్రాలు (చెక్ పోస్టులు) ఏర్పాటు చేయబడ్డాయని ఎస్పి తెలిపారు. ఈ చెక్ పోస్టుల వద్ద 24 గంటలూ పోలీసు సిబ్బంది పర్యవేక్షిస్తూ ఉంటారని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తారని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా చట్టవిరుద్ధంగా పశువులను రవాణా చేయడానికి ప్రయత్నిస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని ఆయన హెచ్చరించారుపశువుల క్రయ విక్రయాలు జరిపే రైతులు వ్యాపారులు సంబంధిత గ్రామ పంచాయతీ లేదా మునిసిపల్ అధికారులచే ధృవీకరించబడిన అసలు రశీదులను తప్పనిసరిగా కలిగి ఉండాలని ఎస్పి సూచించారు. సరైన ధృవీకరణ పత్రాలు లేని పక్షంలో, అది అక్రమ రవాణాగా పరిగణించబడుతుందని సంబంధిత వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేయబడతాయని ఆయన స్పష్టం చేశారు.అంతేకాకుండా, ఎవరైనా పశువుల అక్రమ రవాణాకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిస్తే, వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని ఆయన తెలిపినారు.ఈ సమావేశంలో జిల్లా వెటర్నరీ అధికారి సదానందం మాట్లాడుతూ, పశువుల ఆరోగ్య సంరక్షణ వాటి గుర్తింపునకు సంబంధించిన నిబంధనల గురించి వివరించారు.వికారాబాద్, తాండూర్ మరియు పరిగి డివిజన్ల డీఎస్పీ లు ఇతర సంబంధిత శాఖల అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మైత్రేయినగర్‌లో పార్కును కాపాడిన హైడ్రా





**ఘట్‌కేసర్‌లో రహదారుల ఆక్రమణలు తొలగింపు**

**హైదరాబాద్, మే 28 (జనంసాక్షి) :**
ప్రజావాణి ఫిర్యాదులపై హైడ్రా చర్యలు తీసుకుంది. ఘట్‌కేసర్ లోని జయపురి కాలనీలో రహదారులను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను తొలగించగా.. శేరిలింగంపల్లి మండలం చందానగర్‌లోని మైత్రేయినగర్‌లో ఎకరం పార్కుకు కబ్జాల చెర నుంచి విముక్తి కల్పించింది. ఈ పార్కు స్థలాన్ని ప్లాట్లుగా చేసి కబ్జాదారుడు విక్రయించేయగా.. వివాదం వివిధ కోర్టుల్లో నలుగుతోంది. కోర్టులలో పార్కు స్థలం అని నిర్ధారణకు వచ్చినా లిటిగేషన్లతో వివాదం పరిష్కారం కాకుండా కబ్జాదారుడు ప్రయత్నాలు కొనసాగిస్తున్నాడని స్థానికులు వాపోయారు. పార్కు స్థలం ముల్ల పొదలతో నిండిపోయి స్థానికులకు ఇబ్బందిగా పరిణమించింది. ఆ ముల్ల పొదల నుంచి పాములు కాలనీలోని ఇళ్లకు వస్తున్నాయని.. పిల్లలు అటువైపు వెళ్లడానికి వీలు లేని పరిస్థితి నెలకొందని ప్రజావాణి ఫిర్యాదులో మైత్రేయినగర్ కాలనీ ప్రతినిధులు పేర్కొన్నారు. లే ఔట్ ప్రకారం పార్కు ఉండడంతో హైడ్రా చర్యలు తీసుకుంది. ముల్ల పొదలతో పాటు ఎవరూ నివాసం లేని చిన్న షెడ్డులను తొలగించి పార్కును అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో మైత్రేయినగర్ వాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఎకరం పార్కును కబ్జాల చెర నుంచి విముక్తి చేయించి రూ. 40 కోట్ల ఆస్తిని కాపాడారంటూ కొనియాడారు.

**ఘట్‌కేసర్‌లో తొలగిన అడ్డుగోడలు**

ఘట్‌కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు పక్కన సర్వీస్ రోడ్డుకు ఆనుకొని సర్వే నంబరు 559, 563, 566లో జయపురి కాలనీ పేరిట 1968లో లే-అవుట్ వేశారు. ఇందులో ఇరవై ఏళ్ల క్రితం కొందరు ప్లాట్లు కొనుగోలు చేశారు. లే ఔట్ ఉండగా.. దానిని వ్యవసాయ భూమిగా చూపించి పాసు పుస్తకాలను సృష్టించారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసి ఆ పాసు పుస్తకాలను రద్దు చేయించారు. అయినా కబ్జా దారులు ఈ భూమి మాదంటూ లే-అవుట్ లో పబ్లిక్ రోడ్లను కబ్జా చేసి, గోడలు నిర్మించారు. ప్లాట్ల యజమానులు మామిడి సోమయ్య, ఏనుగు రామారావు, జగన్ తదితరులు హైడ్రా ప్రజావాణిలోలో ఫిర్యాదు చేశారు. కమిషనర్ ఏవీ రంగనాథ్‌గారి ఆదేశాల మేరకు ఈ ఫిర్యాదులను పరిశీలించిన హైడ్రా అధికారులు.. రహదారులకు అడ్డుగా నిర్మించిన ప్రహరీలను బుధవారం తొలగించారు.



# కార్మికుల పాలిట కాల'నాగు'

## దరఖాస్తు మొదలు మంజూరీ వరకు కాసుల వేట

- కార్మిక శాఖలో పెట్రేగుతున్న దళారుల దందా
- ఓ ఎర్ర జెండా అనుబంధ సంఘ నాయకుడి హవా
- సూత్రధారిగా వ్యవహరిస్తున్న కార్యాలయంలో ఓ అధికారి

**ఏం జరుగుతుందో ఏమో.. : డిప్యూటీ లేబర్ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి**

"ఎక్కడ ఏం జరుగుతుందో ఏమో తెలియడం లేదు.. అంతకు ముందు బ్రోకర్లు, దళారులు కార్యాలయానికి విచ్చలవిడిగా వచ్చేవారు.. నేను విధులు చేపట్టాక ఎవరిని రానివ్వడం లేదు.." అని డిప్యూటీ లేబర్ కమిషనర్ విజయభాస్కర్ రెడ్డి వివరణ ఇవ్వడం గమనార్హం.

**ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి (జనంసాక్షి) :**
ఒక్క నోటు కళ్ళ చూడటానికి రోజంతా రెక్కలు ముక్కలు చేసుకునే కార్మికుల కష్టాలు చూస్తే ఎవరికైనా హృదయం ద్రవిస్తుంది. వారిని చూసి అయ్యో పాపం.. ఎంత కష్టం.! అనని నాలుక ఉండదు. అయితే అలాంటి వారి కష్టాన్ని కూడా దోచు కోవాలని కాపు కాస్తున్న రాబందులను ఏ భాషలో తిట్టాలి.? ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్మిక శాఖలో ఇదే జరుగు తోంది. "మేము పేదల పక్షం" అని చెప్పుకునే ఒక ఎర్ర జెండా పార్టీ అనుబంధ సంఘానికి చెందిన ఓ నాయకుడి నిర్వాకం ఆ శాఖ కార్యాలయంలో అంతా ఇంతా కాదు. నిత్యం శ్రమతోనే కడుపు నింపుకుంటున్న కార్మికుల పాలిట కాల"నాగు"గా మారిన తీరు విస్మయం కలిగిస్తోంది.

ఖమ్మం జిల్లా కార్మిక శాఖ కార్యాలయం ఖమ్మం సమీకృత కలెక్టర్ లో ఉంది. ప్రభుత్వపరంగా కార్మికులకు సంబంధించిన అన్ని రకాల సేవలను ఈ కార్యాలయం నుంచే అందించాల్సి ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 40 వేల మంది కార్మికులుగా నమోదై ఉన్నారు. వివాహ కానుక, ప్రసూతి సహాయం, ప్రమాద మరణం, శాశ్వత అంగవైకల్యం, సహజ మరణం, తాత్కాలిక ఆశక్తత, కార్మికులు మరణిస్తే అంత్యక్రియలు వంటి సేవలు ఈ కార్మిక శాఖ ద్వారా కార్మికులకు అందించాల్సి ఉంది. అయితే ఈ సేవలను నిరక్షరాస్యులైన కార్మికులు నేరుగా పొందడంలో అవగాహనలేమి కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరిగ్గా ఇక్కడే దళారులు కాపు కాస్తున్నారు. "మేము నిరుపేదల పక్షపాతులం" అని చెప్పే ఓ ఎర్ర జెండా పార్టీ అనుబంధ సంఘ నాయకుడు కార్మికుల పాలిట కాల"నాగు"గా మారాడు. మీ సేవలో దరఖాస్తు చేసే దగ్గర్నుంచి మంజూరీ అయ్యే వరకు కాసుల వేట సాగిస్తున్నాడు. ఇద్దరు ఆడ పిల్లలు పుడితే రూ.30వేల ఆర్థిక సాయం కార్మికుని కుటుంబానికి అందుతుంది. అయితే మీ సేవలో దరఖాస్తు చేసేటప్పుడు రిసిప్ట్ ధర చెల్లించిన తర్వాత కూడా రూ.500 పిండుతున్నారు.

ఆ తర్వాత ఆ పని చేసేందుకు ఆ కాల"నాగు" రూ.3 వేలు పుచ్చుకుంటున్నాడు. ఆ తర్వాత ఆఫీస్ ఛార్జ్ అంటూ రూ.5వేలు వసూలు చేస్తున్నారు. ఇవన్నీ ఆయా కార్మికుల నుంచి ముందే ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్న తీరు విస్మయం కలిగిస్తోంది. జిల్లా సమీకృత కలెక్టరేట్ సాక్షిగా సాగుతున్న ఈ తతంగానికి ఆ కార్యాలయంలోనే పని చేస్తున్న ఓ అధికారి సూత్రధారిగా వ్యవహరిస్తున్న వైనం విస్తుగొలుపుతోంది.

# శిఖం కనిపిస్తే ఖతం

- పది ఎకరాలలో ప్లాట్ల దందా
- ఈ విషయపై కలెక్టర్‌కు పిర్యాదు



**నిజామాబాద్ బ్యూరో, మే 28 (జనం సాక్షి) :**
సారంగాపూర్ గ్రామం శిఖం భూముల కబ్జాకు ఆది నుండి పునాది అయ్యింది. నిజామాబాద్ రూరల్ మండలం సారంగాపూర్ శివారు భూమిలో ఆక్రమణలు, అక్రమ రిజిస్ట్రేషన్ల బాగోతం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్, బోధన్ జాతీయ రహదారి 63 కు ఆనుకొని ఉన్న చెరువు శిఖం భూమిలో 10 ఎకరాలలో ప్లాట్ల దందా ప్రారంభమైంది. ఆ ప్రాంతంలో ఇటీవల హద్దురాళ్ళను పాతి, ప్లాట్ల విక్రయాలను కొంతమంది ప్రారంభించారు. గత కొన్ని సంవత్సరాలుగా శిఖం భూమిలో ప్రభుత్వ భూమిగా గుర్తించి, దశాబ్ద కాలం అక్కడ సీఆర్పీఎఫ్ బెటాలియన్ ను నిర్వహించారు. ఆతర్వాత 2021లో కూడా అక్కడ కొందరు ప్లాట్లను విక్రయించారు. దీంతో అక్కడ స్థానికుల ఫిర్యాదుతో అప్పటి రెవెన్యూ యంత్రాంగం 10 ఎకరాల శిఖం భూమి సర్వే నంబర్ 231 నందు కందకాన్ని తవ్వారు. తాజాగా అక్కడ ప్రభుత్వ భూమిలో మరోసారి వెంచర్ ఏర్పాటు చేస్తూ ప్లాట్ల విక్రయానికి ఒడిగట్టారు. దానిపై తాజాగా మజ్లీస్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ కు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన మైనార్టీ కాంగ్రెస్ లీడర్ ఒకరు దశాబ్ధాల కాలంగా రియల్ దందాలో ఉండి, ఆయన హయంలో 231 సర్వే నంబర్ పక్కన ఉన్న ప్రైవేట్ భూమి ఎకరం 28 గుంటల భూమికి సంబంధించిన పట్టా భూమితో వెంచర్ ను ఏర్పాటు చేసి, సంబంధిత భూమి హద్దులు పత్రాలతో కొత్తగా ప్లాట్లను ఏర్పాటు చేసి వెంచర్ మాదిరిగా అమ్మకాలు చేశారు. 2021లో జరిగిన ఈ తతంగం తెలిసిన రెవెన్యూ అధికారులు సంబంధిత చెరువు శిఖం భూమి కబ్జాలో జరిగిన వెంచర్ ప్లాట్ల విక్రయాలను అడ్డుకునేందుకు కందకాలను తవ్వి వదిలేశారు. ఆనాడు అక్కడ ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు సంబంధిత కాంగ్రెస్ లీడర్ ఇంటి ఎదుట ధర్నా సైతం నిర్వహించారు. కరోనా రెండవ సీజన్ లో జరిగిన ఈ తతంగం మహమ్మారి కారణంగా బహిర్గతం కాలేదని, తర్వాత కాలంలో సంబంధిత లీడర్ మరణించడంతో ఆయన కుమారుడు సంబంధిత భూమి అమ్మకాలు, సంబంధిత పోజిషన్ కోసం ప్రయత్నాలను కొనసాగించారు. దీంతో ఈ సంవత్సరం జనవరి 19,20,21 తేదీలలో నిజామాబాద్ జిల్లా కేంద్రంగా ముస్లీంల బహిరంగ సదస్సును నిర్వహించారు. ఇస్తేమగా పేరొందిన సంబంధిత సదస్సుకు దేశ వ్యాప్తంగా ఉన్న ముస్లీం మతపెద్దలు విచ్చేశారు. ఇస్తేమ సదస్సు 231 సర్వే నంబర్ లోని చెరువు శిఖం భూమిలో నిర్వహించారు. అప్పుడు ఇస్తేమ కోసం ప్రజల రాకపోకలకు అనుకూలంగా రెవెన్యూ శాఖ తవ్విన కందకాలను కూల్చివేసి రాకపోకలకు అనుకూలంగా చేశారు. రెండు నెలల తర్వాత అక్కడ తిరిగి పట్టా భూమికి సంబంధించి ఎకరం 28 గుంటల పత్రాలను ప్రాతిపదికగా మళ్ళీ శిఖం భూమి అమ్మకాలకు తెర లేచింది. కాంగ్రెస్ యువనాయకుడు. తాజాగా కొందరినీ భాగస్వాములుగా చేసుకుని అక్కడ మళ్లీ ప్లాట్ల విక్రయాలు, రిజిస్ట్రేషన్లకు తెర లేపారు. తాజాగా ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ విషయంలో సానుకూలంగా ఉండడంతో దానిని అనుకూలంగా చేసుకుని శిఖం భూమిని అమ్మేందుకు ప్రయత్నాలు చేపట్టాడు. ఈ విషయంపై మజ్లిస్ జిల్లా అధ్యక్షులు అహ్మద్ ఫయాజుద్దీన్, నగర అధ్యక్షులు షకీల్ హైమద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మంగళవారం నిజామాబాద్ రూరల్ మండల తహసీల్దార్, ల్యాండ్ సర్వే అధికారులు సంబంధిత భూమిని పరిశీలించి అది శిఖం భూమిగానే తేల్చి చెప్పడంతో ముస్ముందు ఆ భూమి వ్యవహారం ఎక్కడి వరకు వెళ్తుందో వేచి చూడాల్సిందే.

# ఏసీబీ వలలో ఇబ్రహీంపట్నం ఆర్ఐ

**ఇబ్రహీంపట్నం, (జనం సాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తహశీల్దార్ ఆఫీసులో విధులు నిర్వర్తిస్తున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ జి. కృష్ణను ఏసీబీ రంగారెడ్డి యూనిట్ వారు ఫిర్యాదు దారుని నుండి 12 లక్షలు లంచం డిమాండ్ చేసినందుకు అరెస్టు చేశారు, ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 355 లోని ఫిర్యాదుదారుడి తండ్రి పట్టాదార్ పాస్ బుక్‌లో 7 గుంటల భూమిని జోడించే పనిని ప్రాసెస్ చేసినందుకు మరియు ఆర్డిఓ కార్యాలయంలో ఫైల్ ప్రాసెస్ అయ్యేలా చూసుకోవడానికి మరియు తాసిల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయంలోని తన ఉన్నతాధికారులను ప్రభావితం చేసినందుకు అరెస్ట్ చేసినట్లు తెలిపారు.ఆర్ ఐ కృష్ణను హైదరాబాద్‌లోని నాంపల్లిలోని ఏసీబీ కేసుల అదనపు ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరుపరుస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉంది.
ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగిన సందర్భంలో, చట్ట ప్రకారం చర్య తీసుకోవడానికి ప్రజలు ఏసీబీ యొక్క టోల్ ఫ్రీ నంబర్‌ను అంటే 1064 ను సంప్రదించాలని అభ్యర్థించారు. ఏసీబీ, తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు వాట్సాప్ 9440446106, ఫేస్బుక్ (తెలంగాణ ఏసీబీ), X ద్వారా @TelanganaACB) ద్వారా కూడా సంప్రదించవచ్చు. బాధితుడు/ఫిర్యాదుదారుడి పేరు మరియు వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# ప్రవక్త గౌరవం ముస్లింలకు ప్రాణంకంటే విలువైంది

**మహమ్మద్ ప్రవక్తను కించపరిచిన చిలుక ప్రవీణ్‌పై పిడి యాక్ట్ పెట్టాలి**

**ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ డిమాండ్**




**కరీంనగర్, మే 28 (జనంసాక్షి) :**
మహనీయ మహమ్మద్ ప్రవక్త గౌరవం ముస్లిం సమాజానికి ప్రాణం కంటే ప్రియమైనదని, ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యూట్యూబర్ చిలుక ప్రవీణ్ పై, తక్షణమే అరెస్టు చేయాలని, పిడి యాక్ట్ పెట్టాలని మజ్లీస్ తహఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని బుధవారం ఒక ప్రకటనలో కోరారు. చిలుక ప్రవీణ్ అనే వ్యక్తి కేవలం మత విద్వేషాలు రెచ్చగొట్టడమే పనిగా, మహనీయ ఇస్లాం ప్రియ ప్రవక్త ముహమ్మద్ పై, కనీస అవగాహన లేకుండా, సోషల్ మీడియాలో ఫేమస్ కావడం కోసం తన యూట్యూబ్ వ్యూస్ పెరగడం కోసం, అసత్య ప్రచారానికి దిగి, అసభ్యకరమైన పదజాలాన్ని వినియోగించాడని, ఇలాంటి చర్యలను ఇస్లామిక్ ధార్మిక పండితులమంతా ముక్తకంఠంతో ఖండిస్తున్నామని చెప్పారు. ఇతడు యూన్యూస్ పేరుతో యూట్యూబ్ ఛానెల్‌ను నడుపుతూ, మత విద్వేషాన్ని రెచ్చగొట్టేలా, ముస్లిం సమాజాన్ని అవమానపరిచేలా..ఇస్లాం ప్రియ ప్రవక్త గురించి అశాస్త్రీయంగా, అవమానకరంగా మాట్లాడుతున్నాడని ఇతడికి తగిన గుణపాఠం చెప్పాలని సీఎం రేవంత్ రెడ్డికి డిజిపి కి, సిపికి విజ్ఞప్తి చేశారు. ఇతని వ్యాఖ్యలు కేవలం ముస్లింలనే కాకుండా, దేశంలోని మత సామరస్యాన్ని పూర్తిగా భంగపరచే ప్రమాదంలో నెట్టేలా ఉన్నాయని, పరారీలో ఉన్న చిలుక ప్రవీణ్ ను తక్షణమే అరెస్టు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రశాంతంగా ఉన్న తెలంగాణ రాష్ట్రంలో చిలుక ప్రవీణ్ అనే వ్యక్తి తన వ్యాఖ్యలతో కొత్త అలజడిని సృష్టించి మతసామరస్యాన్ని దెబ్బతీసే విధంగా ప్రయత్నించాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మతతత్వ శక్తులకు చోటు లేకుండా నియంత్రించాలని, ఒకసారి కఠిన చర్యలు తీసుకుంటే ఇంకొకరు పరమతాలను అవమానపరిచే వ్యాఖ్యలు చేయరని ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామన్నారు.

# వరి ధాన్యాన్ని మిల్లర్లకు చేరవేయండి


- లారీలు హమాలీల కొరత లేకుండా చూడండి
- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో మే 28 (జనం సాక్షి) :** వరి ధాన్యం తడిసి రైతులకు నష్టం వాటిల్లకుండా ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.బుధవారం కలెక్టర్ తన చాంబర్ లో వరి ధాన్యం సేకరణ, ధాన్యాన్ని మిల్లర్లకు చేరవేయటం, రవాణా సదుపాయం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రుతుపవనాలు ముందుగానే వచ్చినందున వర్షాలు కురియడం జరుగుతుందని దీనివల్ల ధాన్యాన్ని ఆరబెట్టడం ఇబ్బంది అవుతుందన్నారు. తేమ శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ రైతులకు నష్టం వాటిల్లకుండా వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు చేరవేసేందుకు అదనంగా లారీలను, హమాలీలను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లర్లకు చేరవేయాలని అధికారులకు సూచించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ డిఎంసిఎస్ రాము, జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి, పౌరసరఫరాల అధికారులు, ట్రాన్స్పోర్టర్లు పాల్గొన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ కలిసి దారు వ్యవసాయ మార్కెట్ గిడ్డంగి ఆవరణలో, పెద్దేముల్ మండలం మంబాపూర్ వరి కొనుగోలు కేంద్రాల లో ఆరబెట్టిన వరి ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులకు నష్టం జరగకుండా ధాన్యాన్ని మిల్లులకు చేర్చే విధంగా చర్య తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# అవినీతి మచ్చలేని నాయకునిగా సేవలందించిన జువ్వాడి

**తెలంగాణ ప్రాంత అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ఎంతో కృషి**



**కరీంనగర్ బ్యూరో, మే 28 (జనంసాక్షి) :**
మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ మంత్రి జువ్వాడి చొక్కారావు వర్ధంతి సందర్భంగా బుదవారం కరీంనగర్ డిసిసి కార్యాలయంతో పాటు నగరంలోని వన్ టౌన్ చౌరస్తా వద్ద గల చొక్కా రావు విగ్రహం వద్ద కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదట కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాసి రెడ్డి తో పాటు పలువురు నాయకులు హాజరై జువ్వాడి చొక్కా రావు చిత్రపటానికి పూలమాలు ఘన నివాళులు అర్పించారు. అనంతరం నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో చొక్కా రావు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమానికి నగర కాంగ్రెస్ అధ్యక్షులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కర్ర రాజశేఖర్, ముల్కల ప్రవీణ్ తో పాటు పలువురు నాయకులు హాజరై చొక్కా రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి మాట్లాడుతూ... నీతికి, నిజాయితీకి నిలువుటద్దంలా, తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతోపాటు తెలంగాణ ప్రాంత అభివృద్ధి కమిటీ చైర్మన్ గా మూడుసార్లు ఎంపీగా, నాటి ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వంలో పలు కీలక మంత్రి పదవులు చేపట్టి అటు ప్రజలకు ఇటు కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన జువ్వాడి చొక్కా రావు వారి జీవితంలో అవినీతి మచ్చ లేకుండా సుపరిపాలన చేసి రాజకీయాలకు వన్నెతెచ్చిన గొప్ప నాయకుడిగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. వారు చూపిన బాటలో నడవడం, వారి ఆశయాల సాధన కోసం, వారు కన్న కలలను సాకారం చేయడం కోసం జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులమైన మేమంతా అంకితభావంతో పనిచేస్తామని, చివరి వరకు విలువలతో కూడిన రాజకీయం చేసిన ఆ మహనీయున్ని కరీంనగర్ ప్రజలు ఎన్నటికీ మరువలేరని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయకులు సుంకరి గణపతి, వంగల విద్యాసాగర్, ఎలగందుల మల్లేశం, నెల్లి నరేష్, నాగుల సతీష్, వెన్నం రజిత రెడ్డి, గంగుల దిలీప్, మాదాసు శ్రీనివాస్, కుర్ర పోచయ్య, పడిశెట్టి భూమయ్య, మహేష్, శ్రీరాముల రమేష్, తోట అంజయ్య, పర్వత మల్లేశం, రాచర్ల పద్మ, అనరసు కుమార్, మూల జైపాల్, చింతల కిషన్, కన్నం అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న హుండీ ఆదాయము రూ కోటీ 44 లక్షలు



**వేములవాడ :** శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తులు తమ కానుకలను హుండీ లో వేస్తారు. హుండీ లెక్కింపును బుధవారము ఆలయ ఓపెన్ స్లాబ్‌లో నిర్వహించారు.13 రోజుల హుండీ ఆదాయం రూ1,44, 25, 031కాగా, బంగారం 107 గ్రాములు,వెండి 7 కిలోల 900 గ్రాములు వచ్చినట్టు ఆలయ ఈవో వినోద్ రెడ్డి తెలిపారు. సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఎస్పీఎఫ్ సిబ్బంది హోమ్ గార్డు సిబ్బంది భద్రతా ఏర్పాట్లను చూసారు.హుండీ లెక్కింపులో ఏసీ కార్యాలయ పరిశీలకులు సత్యనారాయణ, ఏఈఓలు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది, శ్రీ శివరామకృష్ణ భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **Srinath Shetkar, S/o Shiva Rao Shetkar,** residing at H.No: 1-4-126, Ram Mandir Gali, Narayankhed, Medak, Telangana - 502286, hereby declare that I have changed my name to Suresh Kumar Shetkar. Hence forth, I shall be known as **Suresh Kumar Shetkar,** residing at H.No: 1-4-126, Ram Mandir Gali, Narayan khed, Sangareddy, Telangana - 502286, for all legal, official, and personal purposes. All concerned are requested to note my new name.

## మళ్లీ ప్రాక్టీస్ మొదలు పెడతా

### లఖ్‌నవూ కెప్టెన్ రిషభ్ పంత్

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ ఈ సీజన్‌లో పెద్దగా ఆకట్టుకోలేదు. తాజాగా బెంగళూరుతో మ్యాచ్‌లో సెంచరీ మినహా, పంత్ చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. భారీ అంచనాలతో దిగిన పంత్ 14 మ్యాచ్‌ల్లో 24. 45 సగటుతో కేవలం 269 పరుగులే చేసి, అభిమానులను తీవ్ర నిరాశ పర్చాడు. ఇక లఖ్‌నవూ మ్యాచ్‌లు ముగిశాయి. వచ్చే నెలలో టీమ్ఇండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్ల నుంది. ఈ నేపథ్యంలో రిషభ్ పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించడం మానేస్తానని అన్నాడు. కాస్త బ్రేక్ తీసుకొని, ఇంగ్లాండ్‌తో ఐదు టెస్టుల సిరీస్ కోసం మళ్లీ ప్రాక్టీస్ మొదలు పెడతానని చెప్పాడు. కాగా, ఈ సిరీస్‌కు బీసీసీఐ ఇటీవల భారత జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్, పంత్ వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. ఈ సిరీస్ జూన్ 13 నుంచి ఆగస్టు 04 వరకు జరగనుంది.

'ఐపీఎల్ టోర్నీ త్వరలోనే ముగుస్తుంది. ఆ తర్వాత టీమ్ఇండియా, ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నేను కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించను. ఆ తర్వాత ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌కు ప్రిపేర్ అవుతాను. ప్రతి మ్యాచ్‌లోనూ బాగా ఆడాలనే అనుకుంటాను.దీన్ని భారీ ఇన్నింగ్స్‌గా మార్చాలి అనుకున్నా. నేను ఇప్పటికీ ఉత్తమ ప్లేయర్ల నుంచి నేర్చుకుంటూనే ఉంటున్నాను' అని పంత్ ఆర్సీబీ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు.

# అగ్రస్థానం వైభవ్‌దే



- తన శతకంలో 93% పరుగులు బౌండరీల ద్వారానే
- 58 మందిలో జాబితాలో సూర్యవంశీ అత్యధికం

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ సంచలన ప్రదర్శనతో క్రికెట్ ప్రపంచాన్ని అబ్బురపరిచాడు. కేవలం 14 ఏళ్ల వయసులో గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్‌లో అతను చేసిన శతకం ఎన్నో రికార్డులను బద్దలు కొట్టింది. ముఖ్యంగా, తన శతకంలో అతను బౌండరీల ద్వారా సాధించిన పరుగుల శాతం ప్రపంచంలోనే అత్యధికంగా నిలిచి, 58 మంది సెంచరీ హీరోల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వైభవ్ సూర్యవంశీ కేవలం 38 బంతుల్లో 101 పరుగులు (7 ఫోర్లు, 11 సిక్సర్లతో) సాధించి, ఆర్ఆర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 94 పరుగులు కేవలం బౌండరీల ద్వారానే రావడం విశేషం. అంటే, తన శతకంలో 93% పరుగులు బౌండరీల ద్వారానే సాధించాడు. ఇది ఐపీఎల్ చరిత్రలో ఏ బ్యాట్స్‌మెన్ సెంచరీలోనైనా బౌండరీల ద్వారా సాధించిన అత్యధిక పరుగుల శాతంగా మారింది.ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 58 మంది బ్యాట్స్‌మెన్ సెంచరీలు సాధించారు. ఈ 58 మందిలో వైభవ్ సూర్యవంశీ తన శతకంలో అత్యధిక బౌండరీ పర్సంటేజీతో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ రికార్డును సాధించడం ద్వారా అతను తన సహచర ఆటగాడు యశస్వి జైస్వాల్ రికార్డును బద్దలు కొట్టాడు.

## మనసు గెలుచుకున్న పంత్..

ఐపీఎల్ 2025 లీగ్ దశలో చివరి మ్యాచ్ ఉత్కంఠభరితంగా ముగిసింది. లక్నోలో జితేష్ శర్మ ఆర్‌సిబిని టాప్-2కి తీసుకెళ్లాడు. 33 బంతుల్లో 85 పరుగులు చేసిన అతని ఇన్నింగ్స్ మొత్తం మ్యాచ్ గమనాన్నే మార్చేసింది. కానీ అంతకు ముందు ఒక చిన్న చిలిపి సన్నివేశం అందరి దృష్టిని ఆకర్షించింది. లక్నో సూపర్ జెయింట్స్ స్పిన్నర్ దిగ్వేష్ రాఠి నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో అతనిని మన్కడ్ చేయడానికి ప్రయత్నించాడు. కానీ కెప్టెన్ రిషబ్ పంత్ తరువాత అప్పీల్‌ను ఉపసంహరించుకున్నాడు. దిగ్వేష్ రతి జితేష్ శర్మను మన్కడేట్ చేశాడు. రిషబ్ పంత్ అప్పీల్‌ను విత్ డ్రా చేసుకున్నాడు కానీ విరాట్ కోహ్లీ ఈ చర్యపై చాలా సీరియస్ అయ్యాడు.

### క్వాలిఫయర్-1లో గెలవాలంటే

## 2 మార్పులు చేయండి

### ఆర్సీబీ మాజీ హెడ్ కోచ్ సంజయ్ బంగర్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో లీగ్ మ్యాచ్‌లు ముగిశాయి. ప్లేఆఫ్స్ మే 29 నుంచి ప్రారంభమవుతున్నాయి. క్వాలిఫయర్-1లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు ముల్లన్‌పూర్‌లో తలపడనున్నాయి. మంగళవారం రాత్రి ఆర్సీబీ లక్నో జట్టును 6 వికెట్ల తేడాతో ఓడించి క్వాలిఫయర్-1లో తమ స్థానాన్ని సంపాదించుకుంది. ఈ నేపథ్యంలో క్వాలిఫయర్-1కి ముందు ఆర్సీబీ వారి ప్లేయింగ్ ఎలెవన్‌లో రెండు కీలక మార్పులు చేయాలని ఆర్సీబీ మాజీ హెడ్ కోచ్ సంజయ్ బంగర్ జట్టుకు సలహా ఇచ్చారు. స్టార్ స్పోర్ట్స్‌లో జరిగిన చర్చ సందర్భంగా సంజయ్ బంగర్ మాట్లాడుతూ.. ఆర్సీబీ ప్లేయింగ్ ఎలెవన్‌లో నువాన్ తుషారాను కొనసాగించాలని సలహా ఇచ్చారు. దీనితో పాటు లియామ్ లివింగ్‌స్టోన్, రొమారియో షెపర్డ్ స్థానంలో జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్‌లను తిరిగి తీసుకురావాలని ఆయన సిఫార్సు చేశారు. ఆర్సీబీకి వ్యతిరేకంగా బలమైన పంజాబ్ కింగ్స్ జట్టు ఉందని.. వారు ఈ సీజన్లో ఆరు లేదు ఏడు సార్లు 200 పరుగుల మార్కును దాటిందని అన్నారు. విదేశీ బ్యాటర్‌గా ఆడుతున్న లివింగ్‌స్టోన్ ఈ సీజన్‌లో పరుగులు సాధించలేకపోతున్నాడని.. కాబట్టి ఆర్సీబీ వారి బౌలింగ్ ను పూర్తిగా బలోపేతం చేసుకోవాలని సూచించాడు. ఈ కలయికను తయారు చేయవచ్చని తాను భావిస్తున్నానన్నారు.ఆర్సీబీ జట్టులోకి జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ లాంటి మ్యాచ్ విన్నర్ ఆటగాళ్లు క్వాలిఫయర్-1లో తిరిగి వస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. వారిద్దరు జట్టులో చేరితే ఆర్సీబీ మరింత బలంగా మారనుంది. ఐపీఎల్ 2025లో భాగంగా 70వ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు లక్నో సూపర్ జెయింట్స్ జట్టును 6 వికెట్ల తేడాతో ఓడించింది. ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ ఐపీఎల్ చరిత్రలో అతిపెద్ద లక్ష్యాన్ని ఛేదించింది. దీనితో పాటు ఆర్సీబీ ప్రత్యర్థి జట్ల సొంత మైదానాల్లో 7 మ్యాచ్‌లను గెలిచిన మొదటి జట్టుగా కూడా నిలిచింది.

# ముంబయి జట్టులోకి బెయిర్ స్టో



025 ఐపీఎల్ ప్లేఆఫ్స్ మ్యాచ్‌లపై క్లారిటీ వచ్చేసింది. క్వాలిఫయర్ 1లో పంజాబ్- ఆర్సీబీ, ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్- ముంబయి తలపడనున్నాయి. నాలుగు జట్లు ఛాంపియన్‌గా నిలవడమే లక్ష్యంగా ప్లేఆఫ్స్ బరిలో దిగనున్నాయి. ఈ నేపథ్యంలో ముంబయి ఇండియన్స్‌కు కాస్త ఊరటనిచ్చే వార్త.ప్లేఆఫ్స్ పోరులో ముంబయి జట్టులో టీ20 స్టార్ ప్లేయర్ బరిలో దిగనున్నాడు. ఆల్‌రౌండర్ విల్ జాక్స్ స్థానాన్ని ఇంగ్లాండ్ ప్లేయర్ బెయిర్ స్టో భర్తీ చేయనున్నాడు. ఇప్పటికే ముంబయి క్యాంప్‌లో చేరిన బెయిర్ స్టో, నెట్స్‌లో తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ముంబయి తమ సోషల్ మీడియా అకౌంట్‌లో పోస్ట్ చేసింది. మే 30న గుజరాత్‌తో జరగనున్న ఎలిమినేటర్ మ్యాచ్‌లో బెయిర్ స్టో బరిలో దిగడం పక్కా ఇది ముంబయికి కలిసొచ్చే అంశం. దీంతో ముంబయి ఫ్యాన్స్ ఫుల్ ఖుషి అవుతున్నారు.సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మతో కలిసి బెయిర్ స్టో ఓపెనింగ్ చేసే ఛాన్స్ ఉంది. తొలి బంతి నుంచే హిట్టింగ్ ప్రారంభించే రోహిత్‌తో బెయిర్ స్టో జతకట్టనుండడం అభిమానుల్లో అంచనాలు పెంచేస్తోంది. అటు రోహిత్- ఇటు బెయిర్ స్టో ధనాధన్ ఇన్నింగ్స్‌తో జట్టుకు మంచి ఆరంభం ఇవ్వాలని ముంబయి ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కాగా, గతేడాది జరిగిన మెగా వేలంలో బెయిర్ స్టో అన్‌సోల్డ్‌గా మిగిలి పోయాడు. వేలంలో అతడిని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. తాజాగా ఈ టోర్నీలో ఆడే ఛాన్స్ దక్కింది. విల్ జాక్స్‌కు రిప్లేస్‌మెంట్‌గా ముంబయి బెయిర్ స్టోను తీసుకుంది. అతడు రూ. 5.25 కోట్లకు ముంబయి జట్టుతో చేరాడు.కాగా, ముల్లాన్‌పుర్ వేదికగా మే 30న గుజరాత్- ముంబయి మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లో నెగ్గిన జట్టు క్వాలిఫయర్ 2కు అర్హత సాధిస్తుంది. ఓడిన టీమ్ టోర్నీ నుంచి ఎలిమినేట్ అవుతుంది.

# ఆర్‌సీబీ..కొత్త ఆశలు



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచి, క్వాలిఫైయర్ 1 ఆడేందుకు అర్హత సాధించింది. ఆర్‌సీబీ చరిత్రను పరిశీలిస్తే, ప్రతిసారి పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచిన సందర్భంలో ఫైనల్‌కు చేరుకుంది. ఇది ఆర్‌సీబీ అభిమానుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.ఆర్‌సీబీ ఐపీఎల్ చరిత్రలో మూడుసార్లు (2009, 2011, 2016) ఫైనల్‌కు చేరుకుంది. ఈ మూడు సందర్భాల్లోనూ లీగ్ దశలో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచింది. ఆర్‌సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, డెక్కన్ ఛార్జర్స్ (అప్పటి హైదరాబాద్ ఫ్రాంచైజీ)తో ఫైనల్‌లో తలపడింది. 2011 సీజన్: ఆర్‌సీబీ లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచి, చెన్నై సూపర్ కింగ్స్ తో ఫైనల్‌లో ఆడింది. 2016 సీజన్: ఆర్‌సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, సన్‌రైజర్స్ హైదరాబాద్ తో ఫైనల్‌లో పోటీపడింది.ఈ మూడు సందర్భాల్లోనూ ఆర్‌సీబీ టైటిల్ గెలవలేకపోయినా, ఫైనల్‌కు చేరుకుంది. ఈసారి కూడా టాప్ 2లో నిలవడంతో, ఆర్‌సీబీ ఫైనల్‌కు చేరుకుంటుందనే అంచనాలు బలంగా ఉన్నాయి.ఆర్‌సీబీ ఇప్పుడు పంజాబ్ కింగ్స్ తో క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఆర్‌సీబీ నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఒకవేళ ఓడినా, క్వాలిఫైయర్ 2లో ఎలిమినేటర్ విజేతతో మరో అవకాశం లభిస్తుంది. ఆర్‌సీబీ అభిమానులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ట్రోఫీ ఈసారి దక్కుతుందేమో చూడాలి. టాప్ 2లో నిలిస్తే ఫైనల్‌కు చేరుకునే ఆర్‌సీబీ చరిత్ర ఈసారి టైటిల్ గెలిచి కొత్త చరిత్ర సృష్టిస్తుందో లేదో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాలి.

## లక్నో చెత్త రికార్డు నమోదు

ఐపీఎల్ 2025 చివరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఆర్సీబీ చేతిలో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. 227 పరుగులు చేసినప్పటికీ రిషబ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో జట్టు ఈ దారుణమైన ఓటమిని చవిచూసింది. ఈ క్రమంలో లక్నో జట్టు బౌలింగ్ ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ఐపీఎల్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇంత పెద్ద లక్ష్యాన్ని ఛేదించడం ఇదే తొలిసారి. అదే సమయంలో ఈ మ్యాచ్‌లో ఓటమి తర్వాత ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు పేరు మీద చెత్త రికార్డు నమోదైంది.ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. అయితే తాజాగా ఆర్సీబీపై 227 పరుగులు చేసిన తర్వాత కూడా లక్నో జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది.ఈ మ్యాచ్ లో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన కెప్టెన్ రిషబ్ పంత్ తన ఐపీఎల్ కెరీర్‌లో రెండో సెంచరీని సాధించాడు. ఐపీఎల్‌లో ఈ అద్భుతమైన సెంచరీని రిషబ్ పంత్ ఏడేళ్ల తర్వాత చేశాడు. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ తరఫున ఆడుతున్నప్పుడు రిషబ్ పంత్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై సెంచరీ చేశాడు. ఆర్సీబీపై 61 బంతుల్లో 118 పరుగులు చేసి రిషబ్ పంత్ అజేయంగా నిలిచాడు. ఇందులో 11 ఫోర్లు, 8 సిక్సర్లు రిషబ్ పంత్ బ్యాట్ నుంచి వచ్చాయి.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- కల్తీ విత్తనాలు అరికట్టేందుకు టాస్క్ పోర్స్ ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం అర్వపల్లి మండల కేంద్రంలో గల మన గ్రోమోర్ సెంటర్ , సూర్యాపేట మార్కెట్ లో ఉన్న ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్తీ విత్తనాలు అరికట్టి నాణ్యమైన ఎరువులు, విత్తనాలు రైతులకు అందించాలని వ్యవసాయ అధికారులకి సూచించారు.రైతులకు ఖరీఫ్ సీజన్ కి సరిపడా కాంప్లెక్స్ ఎరువులు, యూరియా, ఎన్ పికె లాంటి ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ఏ రకం పత్తి విత్తనాలపై ఆసక్తి చూపిస్తున్నారనే విషయాన్ని ఆరా తీశారు.సూర్యాపేట పట్టణం మార్కెట్ లో ఉన్న ఎరువుల దుకాణాలను పరిశీలించి మాట్లాడుతూ గుర్తింపు పొందిన డీలర్లు ఈ పాస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలని తెలిపారు.కల్తీ విత్తనాలు అరికట్టెందుకు జిల్లాలో వ్యవసాయ, రెవిన్యూ, పోలీస్ అధికారులతో టాస్క్ పోర్స్ ఏర్పాటు చేయటం జరిగిందని అన్నారు.జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు చేసి నకిలీ విత్తనాలు అమ్మేవారిని గుర్తించటం జరుగుతుందని అన్నారు. రైతులకి సక్రమంగా ఎరువులు,విత్తనాలు పంపిణీ చేసేలా సూచనలు చేయడం జరిగిందన్నారు. గుర్తింపు పొందిన డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన కమిషన్ తీసుకొని రైతులకు నాణ్యమైన ఎరువులు విత్తనాలు విక్రయించాలని సూచించారు.రైతులు ఎక్కడపడితే అక్కడ కాకుండా గుర్తింపు పొందిన డీలర్ల నుండే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఆర్డీవో వేణుమాధవ్,ఎంపిడిఓ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### అంతర్జాతీయంగా చేనేత

## ఎగుమతులను పెంపొందించుకోవాలి

### టై అండ్ అసోసియేషన్ అధ్యక్షులు భారత లవ కుమార్




**భూదాన్ పోచంపల్లి, మే 28(జనం సాక్షి):** పోచంపల్లి టై అండ్ డై అసోసియేషన్, తెలంగాణ స్టేట్ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ జగదీష్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎగుమతులపై ఉత్పత్తులపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నాడు భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని టై అండ్ డై ఫంక్షన్ హాల్ లో నిర్వహించగా, ఈ సమావేశానికి అధ్యక్షులుగా జగదీష్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈవో ఎస్ దీపిక వ్యవహరించారు. సంస్థ డిప్యూటీ సీఈవో బి హేమలత ర్యాంపు ప్రధాన వాక్యతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా టై అండ్ అసోసియేషన్ అధ్యక్షులు భారత లవ కుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ ఎగమతులు పై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా చేనేత వస్త్రాలకు వ్యాపారులకు వ్యాపారంతో పాటు అభివృద్ధి చేకూరుతుందని ఇలాంటి అవకాశాలపై వ్యాపారులు అవగాహన కల్పించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిస్టిక్ ఇండస్ట్రియల్ సెంట్రల్ సూపరిండెంట్ జంగయ్య, టిఐఎస్సిఓ ప్రతినిధులు, బ్యాంకింగ్ ప్రతినిధులు, అంతర్జాతీయ ఎగుమతుల ఎక్స్పర్ట్స్ డా. శ్రీదేవి, శివకుమార్, డా. బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఓ మధ్య తరగతి మహిళా దేశభక్తికి ప్రతీక

- రూ.10 లక్షల విరాళం అందజేసిన సింగంసెట్టి అనురాధ
- సైనికుల త్యాగానికి కృతజ్ఞతగా విరాళం, సైనికాధికారుల ప్రశంస

**అల్వాల్, మే 28 (జనంసాక్షి):** వీరజవాన్ల త్యాగానికి విలువ చెప్పలేం. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన సైనికుల సేవలను గుర్తిస్తూ ఓ మధ్య తరగతి మహిళ అరుదైన ఉదారతను చూపించారు. ఓల్డ్ అల్వాల్ వజ్రా ఎన్క్లేవ్‌కు చెందిన శ్రీమతి సింగంసెట్టి అనురాధ, 'ఆపరేషన్ సిందూర్' సందర్భంగా వీరమరణం పొందిన సైనికుల జ్ఞాపకార్థంగా రూ.10 లక్షల విరాళాన్ని అందజేశారు. పింఛన్‌పై ఆధారపడి జీవించే ఆమె, ఈ మొత్తాన్ని తన సొంత జమల నుంచే సమకూర్చారు. బుధవారం ఉదయం ఆమె ఈ విరాళాన్ని డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో తెలంగాణ అండ్ ఆంధ్ర సబ్ ఏరియా బృందాధిపతి బ్రిగేడియర్ నంజుండేశ్వర ఎన్.వి, కర్నల్ వీ. సురేష్ గౌడ్‌లకు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా బ్రిగేడియర్ మాట్లాడుతూ – "ఇలాంటి ఉదాహరణలు సైనికుల్లో మానసిక బలాన్ని పెంపొందిస్తాయి. దేశ ప్రజల మద్దతు, గౌరవం మనకు ఇదే ద్వారా స్పష్టంగా తెలుస్తోంది" అని తెలిపారు. అనురాధ మాట్లాడుతూ "ఇది కేవలం విరాళం కాదు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన సైనికుల పట్ల నా మనస్సులో ఉన్న గౌరవానికి ఇది చిన్న సూచిక మాత్రమే. ప్రతి పౌరుడు సైనికుల పట్ల బాధ్యతతో వ్యవహరించాలి. దేశ సేవాభావం మన సంస్కృతిలో భాగం కావాలి" అని అన్నారు. అనురాధ ఔదార్యానికి అధికారులు, కాలనీ వాసులు, పలువురు సామాజిక వేత్తలు హర్షం వ్యక్తం చేశారు. సామాన్య స్థితిలో ఉండి, ఈ స్థాయిలో విరాళం ఇవ్వడం అరుదైన ఉదాహరణగా అభివర్ణించారు. ఆమె దేశభక్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచేలా ఉంది.

# ప్రణాళికాబద్ధంగా బాక్స్ కల్వర్ట్ పనులు పూర్తి చెయ్యాలి

### హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్



శేరిలింగంపల్లి, మే 28 (జనంసాక్షి) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోగల లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద చేపడుతున్న పనులను ప్రణాళికాబద్ధంగా కొనసాగించి పూర్తి చేయాల్సిన అవసరం ఉందని హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శేరిలింగంపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద కొనసాగుతున్న కల్వర్టు పనులను శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా, యుద్ధప్రతిపాదకన బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులను పూర్తి చేసి వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని అందించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచించారు. బాక్స్ కల్వర్టు కాల్వ నిర్మాణం పనులలో భాగంగా స్థానిక కార్పొరేటర్ రాగంతో కలిసి జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగిందని హైడ్రా కమీషనర్ తెలిపారు. శేరిలింగంపల్లి ప్రాంతంలో గట్టిగా వర్షం పడిన ప్రతిసారి లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జి వరద నీటితో నిండిపోవడం సర్వ సాధారణంగా జరిగిపోతుందని, తద్వారా పరిసర ప్రాంత ప్రజలకు, వాహనదారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం అందించాలన్న సంకల్పంతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ చొరవతో లింగంపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జివద్ద వరదనీటి కాల్వ, బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు కొనసాగుతున్నాయన్నారు. పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువవచ్చి ముంపు సమస్య పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని, దీంతో వర్షాకాలపు ముప్పు రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి రెగ్యులర్ ప్రయాణికులకు తొలగుతుందని వారి ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక గోపి చెరువును హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితరులు సందర్శించి చెరువులో ఉన్న మురికి నీటిని తొలగించమని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిసర ప్రాంతాల మురుగునీరు అంతా గోపీ చెరువులో వచ్చి చేరుతుందని, డ్రైనేజీ నీటి వల్ల చెరువులో గుర్రపుడెక్క పేరుకుపోయిందని హైడ్రా కమిషనర్ వివరించారు. గుర్రపు డెక్కను తొలగించిన పక్షంలో మురుగు నీరు అంతా బయటకు వెళ్ళిపోయి దోమల ఎదుగుదల తగ్గిపోతుందని తద్వారా దోమలబారి నుండి చెరువు పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపశమనం లభిస్తుందని భరోసాని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హైడ్రా విభాగం అధికారులు, సందయ్య నగర్ అధ్యక్షులు బస్వరాజ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, నటరాజ్, స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో మొదటి జాతీయ పేపర్ ఎక్స్‌పో

### హైదరాబాద్‌లో జూన్ 6 నుంచి 8 వరకు..



**హైదరాబాద్, మే 28 (జనంసాక్షి) :** భారతదేశంలో మొట్టమొదటి జాతీయ పేపర్ ఎక్స్‌పో హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో జూన్ 6 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు పాపైరస్ ఎక్స్‌పో ఎల్ఎల్‌పీ సీఈఓ నిర్మల్ కుహాద్ తెలిపారు. ఈ వివరాలు తెలిపేందుకు బేగంపేటలోని ది ప్లాజాలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ కుహాద్ మాట్లాడుతూ మేము స్థాపించిన పేపర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొదటి ఎక్స్‌పో ఇదన్నారు. దేశవ్యాప్తంగా కాగిత వినియోగాన్ని ప్రోత్సహించడం, అభివృద్ధి చేయడం లక్ష్యమన్నారు. ప్రపంచంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో భారత్ ఒకటన్నారు. అయినా, కాగిత వినియోగం పరిమితంగానే ఉందన్నారు. ఆ పరిస్థితిని మార్చే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఎక్స్‌పోలో పేపర్ పరిశ్రమలోని అన్ని విభాగాలు పాల్గొంటాయన్నారు. ఇది దేశంలో అతి పెద్ద, సమగ్ర పేపర్ పరిశ్రమ సమావేశంగా నిలవనుందని చెప్పారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా సతియా మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అజయ్ సతియా, ఎమామీ పేపర్ మిల్స్ సీఎంఓ సౌమ్యాజిత్ ముఖర్జీ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ (ఐఐపీ) డిప్యూటీ డైరెక్టర్ నటరాజ్, ఎఫ్టీసీసీఐ అధ్యక్షుడు డాక్టర్ సురేష్ కుమార్ సింఘాల్, ప్రాంప్ట్ ప్యాకేజింగ్ సోహన్‌లాల్ దయామా, శ్రీ పేపర్ బోర్డ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రుషభ్ షా, జానీ సేల్స్ డైరెక్టర్ అబైలి జానీ తదితరులు విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎక్స్‌పోకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్యాకేజింగ్ (ఐఐపీ), ఇండియన్ పల్ప్ అండ్ పేపర్ టెక్నికల్ అసోసియేషన్ (ఐపీపీటీఏ), ఫెడరేషన్ ఆఫ్ పేపర్ ట్రేడర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్పీటీఏ) తదితర సంఘాల మద్దతు ఉందన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
29 మే 2025

# సంక్షేమ హాస్టళ్లలో పిల్లలతో వెట్టి

- శానిటేషన్ సిబ్బందిని తొలగింపు
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై కవిత మండిపాటు



**హైదరాబాద్, మే 28 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమశాఖ గురుకుల పాఠశాలలో సంక్షేమం కొరవడిందని, పిల్లలే టాయ్‌టెల్‌ఉ శుభ్రం చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ఉన్న పరిస్థితిపై బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. స్వీపింగ్, శానిటేషన్ కోసం ఒక్కో గురుకుల పాఠశాలకు ప్రతి నెల బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ . 40,000 కేటాయిస్తే నలుగురు తాత్కాలిక ఉద్యోగులు పనిచేసేవారని కవిత గుర్తు చేశారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో చదివే పిల్లలు ఏమైనా పోష్ బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చారా? వెళ్లి కూర్చోగానే టేబుల్ పైకి ఫుడ్ రాదు అనడం.. ఎందుకు ఇలాంటి పనులు చేయరు చేయాల్సిందే అని ఒక ఐఏఎస్ అనడం దుర్మార్గమని తెలిపారు. ఈ వివక్షల నుండి తప్పించడానికే కదా ఈ పిల్లలకు సాంఘిక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు- చేయించి చదివించేది. ఇది డిగ్నిటీ- ఆఫ్ లేబర్ నేర్పడం కాదు. కుల వివక్ష, శ్రమ దోపిడీ మాత్రమే అని కవిత అన్నారు. దీంతో పాటు- 240 మంది అసిస్టెంట్ కేర్ టేకర్‌లను తొలగించడం కూడా. గతంలో లాగానే పిల్లలు క్వాలిటీ మాత్రమే తనిఖీ చేసుకునే ఏర్పాటు- ఉండాలి. అంతే కానీ పిల్లలతో పూర్తిస్థాయి వార్డెన్, శానిటేషన్ వర్కర్స్ చేయించే పని చేయించడం కరెక్ట్ కాదు. నలుగురు శానిటేషన్ వర్కర్స్ ఒక వార్డెన్ మొత్తంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ గురుకులాలలో కలిపి 1200 మంది ఉద్యోగులను తొలగించడం అన్యాయం. ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పడం మరోవైపు అత్యవసరమైన చోట వారిని తొలగించి ఆ పని భారం విద్యార్థుల మీద ఉంచడం తప్పు అని కవిత పేర్కొన్నారు. పోష్ పిల్లలు కాకపోయినా అందరూ పిల్లలు సమాజం దృష్టిలో, ప్రభుత్వం దృష్టిలో సమానమే అన్న సంకేతాలను పంపాల్సిన గురుకుల పాఠశాలలు వివక్ష కేంద్రాలుగా మారకూడదు. ఎస్సీ వర్గాల పిల్లలు ప్రధానంగా చదివే గురుకుల పాఠశాలలో ఈ నిర్ణయం మానవతావాదులు ముక్తకంఠంతో ఖండించవలసింది. కాంగ్రెస్ ప్రభుత్వ పేదల వ్యతిరేక ఆలోచన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను, తక్షణమే ఆ అధికారిని తప్పించాలి, నెలకు మెయింటెనెన్సు డబ్బులు పాఠశాలలకు ఇవ్వాలి. పిల్లలతో పనిచేయించటం ఆపివేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# పిల్లల అక్రమ రవాణా, దత్తత ముఠా అరెస్ట్

- 13 మంది సభ్యులను అదుపులోకి తీసుకున్న సూర్యాపేట పోలీసులు
- 10 మంది పిల్లల గుర్తింపు..సంరక్షణ కేంద్రానికి తరలింపు
- నిందితులు...పిల్లల వాస్తవ తల్లిదండ్రుల కోసం దర్యాప్తు
- సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు జువెనల్ జస్టిస్ ఆక్ట్ 2015 ప్రకారం కేసు నమోదు
- సూర్యాపేట జిల్లా నరసింహ వెల్లడి




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** పిల్లల అక్రమ రవాణా చేస్తూ అక్రమంగా దత్తత తీసుకుని పిల్లలు లేని వారికి అమ్మేస్తున్న ఓ ముఠాను సూర్యాపేట పోలీసులు అరెస్టు చేశారు. సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పిల్లల అక్రమ రవాణా కేసు వివరాలు జిల్లా ఎస్పీ నరసింహ వెల్లడించారు. పిల్లలను అక్రమంగా దత్తత తీసుకోవడం నేరమని అన్నారు. పిల్లలు లేని వారు దత్తత తీసుకోవడానికి చట్టప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.హిందూ అడాప్షన్ అండ్ మెంటెనెన్స్ యాక్ట్ 1956 ప్రకారం, జువెనాల్ జస్టిస్ కేర్ అండ్ ప్రొటెక్షన్ 2015 ప్రకారం దత్తత తీసుకోవచ్చని తెలిపారు. పిల్లలు లేని తలిదండ్రులు అడాప్షన్ రిసోర్స్ అథారిటీకి దరకాస్తు చేసుకుంటే సంబంధిత సంస్థ వారు ఎంక్వరి చేసి దత్తత తీసుకోవడానికి అవకాశాలు ఉంటే తల్లిదండ్రులు చట్టప్రకారం దత్తత తీసుకోవచ్చని అన్నారు.పిల్లల అక్రమ రవాణా, అక్రమ దత్తత కేసును జిల్లా చైల్డ్ ప్రొటెక్ష్ అధికారులు, సూర్యాపేట రూరల్ పోలీసు, సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా చేధించినట్లు తెలిపారు. బుధవారం 13 మంది సభ్యులు కలిగిన పిల్లల అక్రమ రవాణా, అక్రమ దత్తత ముఠాను అరెస్టు చేయడం జరిగిందన్నారు.సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు చెందిన వివిధ గ్రామాల నుండి ఏడుగురు మగ శిశువులు, ముగ్గురు ఆడ శిశువులను సంరక్షించడం జరిగిందన్నారు. టేకుమట్లలో ఇద్దరు మగ శిశువులు, సూర్యాపేట పట్టణంలో ఇద్దరు ఆడ శిశువులు, పెన్‌పహాడ్ లో ఒక మగ శిశువు, ఉప్పలపహాడ్ లో ఇద్దరు మగ శిశువులు, నల్గొండ జిల్లాకు చెందిన చిన్న సూరారం ఒక ఆడ శిశువు, హైదరాబాద్ లో ఒక మగ శిశువులను రక్షించినట్లు తెలిపారు.పిల్లలందరినీ నల్గొండలోని బాలల సంక్షేమ కేంద్రానికి అప్పగించినట్లు తెలిపారు.13 మంది నింధితులను రిమాండ్ కు తరలించినట్లు చెప్పారు.సూర్యాపేట పట్టణంలోని యాదగిరి, ఉమా రాణి అనే ఒక వ్యక్తి గుడ్ల పంపిణీ వృత్తిని చేస్తూ పిల్లలు లేని తల్లిదండ్రుల గురించి తెలుసుకొని ఆడ మగ శిశువులను బట్టి వారి కమీషన్ 10 వేల నుండి 2 లక్షల వరకు కలిపి మొత్తం 5 నుండి 10 లక్షల వరకు బేరం కుదుర్చుకొని అక్రమంగా దత్తత తీసుకున్న పిల్లలను వారికి అందించేవారని తెలిపారు.పై గ్రామాలను సందర్శించి, ఏ3 నిందితుల ద్వారా మద్యవర్తిత్వం ద్వారా పిల్లలు లేని తల్లిదండ్రులకు పిల్లలను అక్రమంగా దత్తత ఇచ్చేవారన్నారు. మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రం మూలాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఏ6, ఏ8, ఏ9, ఏ10, ఏ11 నిందితులపై గతంలో మేడిపల్లి, మునగాల, మంగళగిరి, జనగాం, సీఐడీ ముంబాయి లలో ఇలాంటి కేసులు ఉన్నట్లు తెలిపారు.బుధవారం ఉదయం 10 గంటలకు అక్రమ దత్తతలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం మేరకు అక్రమంగా దత్తత తెసుకున్న దత్తత తీసుకున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి ఒప్పుకోలు ఆధారంగా నిందితులు ఏ1, ఏ2 లను అరెస్టు చేసినట్లు చెప్పారు.అక్రమ దత్తత గురించి చర్చించడానికి శిశువుల అక్రమ రవాణా ముఠా బృందం సూర్యాపేటకు వచ్చారని, వారు సూర్యాపేటలోని హైటెక్ బస్ స్టాండ్‌లో అందుబాటులో ఉన్నారని తెలుపగా వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు నిందితులు ఏ3 నుండి ఏ 13 వరకు అరెస్టు చేయడం జరిగిందన్నారు.వారిని జెఎఫ్ సీఎం కోర్టు, సూర్యాపేట ముందు హాజరు పరుచడం జరుగుతుందన్నారు. ఇంకా ఈ కేసులో దీని వెనుక ఉన్న నింధితులను, వాస్తవ తల్లిదండ్రుల గుర్తించడానికి దర్యాప్తు కొనసాగుతుందన్నారు.సూర్యాపేట డిఎస్పీ నేతృత్వంలో పై నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపర్చిన సీసీఎస్ సూర్యాపేట పోలీస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్,సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, రూరల్ ఎస్ఐ బాలు నాయక్, సిసిఎస్ ఎస్ఐ హరికృష్ణ, పెన్ పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ, చివ్వెంల ఎస్ఐ మహేష్,సీసీఎస్ సిబ్బందిని అభినందించారు.ఈ సమావేశంలో డిఎస్పి ప్రసన్నకుమార్, డిడబ్ల్యూఓ నరసింహారావు, డిసిపిఓ సుబ్బలక్ష్మి,సీఐ రాజశేఖర్,సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, ఎస్సైలు బాలునాయక్, గోపికృష్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్టులో ఇరుక్కున్న కుమారుడు

- తట్టుకోలేక గుండెపోటుతో తండ్రి మృతి

**భోపాల్, మే 28 (జనంసాక్షి) :** మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో దారుణ సంఘటన చోటు చేసుకుంది. కుమారుడు లిఫ్ట్‌లో ఇరుక్కుపోవడంతో తనని కాపాడుకోలేననే భయంతో తండ్రి గుండెపోటుతో మృతి చెందారు. భోపాల్‌లోని జత్కేడి ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో రిషిరాజ్ భట్నాగర్(51) తన భార్య, పిల్లలతో నివసిస్తున్నారు. సోమవారం కుమారుడిని వెతుక్కుంటూ కిందకు వచ్చారు. కుమారుడు కనిపించడంతో అతన్ని ఇంటికి వెళ్లమని సూచించిగా.. ఎనిమిదేళ్ల పిల్లాడు లిఫ్ట్ ఎక్కాడు. వెంటనే పవర్‌కట్ కావడంతో లిఫ్ట్‌లో ఆ పిల్లాడు ఇరుక్కుపోయాడు. దీంతో రిషిరాజ్ తీవ్ర ఆందోళనకు గురి కావడంతో అయనకు గుండెపోటు వచ్చింది. కొన్ని నిమిషాల్లో పవర్ రావడంతో పిల్లాడు సురక్షితంగా బయటకు వచ్చాడు. అయితే అప్పటికే పడిపోయిన రిషిరాజ్‌ను అపార్ట్‌మెంట్ వాసులు ఆస్పత్రికి తీసుకువెళ్లారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. రిషిరాజ్‌ను పరీక్షించిన వైద్యులు ఆయన మృతి చెందినట్లు- నిర్ధారించారు. సోమవారం రాత్రి 10 గంటల సమయంలో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

# రాజ్యసభకు కమలహాన్ పేరు ఖరారు


- నాలుగు సీట్లలో ఒకటి ఇచ్చేందుకు డిఎంకె ఓకే



**చెన్నై, మే 28 (జనంసాక్షి) :** మక్కల్ నీది మయ్యం (ఎంఎన్‌ఎమ్) పార్టీ అధినేత , ప్రముఖ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్‌ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. ఈ విషయాన్ని డీఎంకేఎంఎన్‌ఎం ఖరారు చేశాయి. ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడుకు చెందిన అన్బుమణి రామదాస్, ఎం.షణ్ముగమ్, ఎన్. చంద్రశేగరన్, ఎం.మహమ్మద్ అబ్దుల్లా, పి. విల్సన్, వైగో ఎగువసభ పదవీ కాలం జులై 25తో ముగిసింది. ప్రస్తుతం ఆ రాష్ట్ర అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్‌ఎల్‌ఎలు ఉన్నారు.దాంతో నాలుగు స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంటుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. విపక్ష ఇండియా కూటమిలో ఎంఎన్‌ఎం భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే , కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రం లోని 39 లోక్‌సభ స్థానాలు , పుదుచ్చేరి లోని ఒక స్థానంలో ఎంఎన్‌ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువ సభ ఎన్నికల్లో ఎంఎన్‌ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వం లోని కూటమి అంగీకరించింది. ఆయన 2018లో ఎంఎన్‌ఎం పార్టీని స్థాపించారు. అవినీతి, వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు గ్రామాల సాధికారత కోసం దీనిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అన్నాడీఎంకేకు ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల బలంతో ఒక్క రాజ్యసభ ఎంపీ గెలుస్తుంది. ఒకవేళ మరో అభ్యర్థిని కూడా గెలిపించు కోవాలని భావిస్తే అది బీజేపీ, పీఎంకే ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. బీజేపీ ప్రస్తుతం అన్నాడిఎంకే పక్షానే ఉంది. తప్పకుండా ఇరు పార్టీలు సహకరించుకునే అవకాశం ఉంది.

# ఏపీలో పెరుగుతున్న కరోనా కేసులు

- మరో ఇద్దరికి పాజిటివ్‌గా గుర్తింపు



**విజయవాడ, మే28 (జనంసాక్షి) :** కరోనా వైరస్ మరోసారి కలవరపెడుతోంది.. ప్రపంచవ్యాప్తంగా విజృంభించి.. ఎన్నో లక్షలమంది ప్రాణాలు తీసిన ఈ వైరస్.. మరోసారి విరుచుకుపడుతోంది.. అయితే ఈ కొత్త వేరియంట్ డేంజర్కాదని వైద్యులు అంటున్నా, జాగ్రత్తగా ఉండాల్సిందేనని సూచిస్తున్నారు. దేశవ్యాప్తంగా క్రమంగా పాజిటివ్ కేసుల సంఖ్య పెరుగుతూనే ఉంది.. ఇప్పటికే పాజిటివ్ కేసుల సంఖ్య వెయ్యి దాటిపోయినట్టు అధికారిక లెక్కలే చెబుతున్నాయి.. అయతే, ఏపీలోనూ కోవిడ్ 19 కేసులు వెలుగు చూస్తున్నాయి.. రాష్ట్రంలో తాజాగా, మరో మూడు కరోనా పాజిటివ్ కేసులు బయటపడ్డాయి. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని మణిపాల్ ఆస్పత్రిలో పరీక్షల అనంతరం ఏలూరుకు చెందిన భార్యాభర్తలకు కరోనా సోకినట్లుగా తేల్చారు వైద్యులు.. మరోవైపు, తెనాలికి చెందిన 83 ఏళ్ల వృద్ధుడు కరోనా బారినపడ్డారు. వృద్ధుడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెబుతున్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు ఇద్దరికి కరోనా నిర్ధారణ కాగా, దేశవ్యాప్తంగా కేసులు వెయ్యి దాటినట్టు అధికారులు వెల్లడించారు. అయితే, కరోనా బారినపడకుండా.. ప్రజలు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# 8న చేపప్రసాదం పంపిణీ

- నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహణ
- ఫిషరీస్ డిపార్ట్మెంట్ నుండి లక్షా 50 వేల చేప పిల్లలు అందుబాటులో..
- గతేడాది కంటే అదనంగా మరిన్ని ఏర్పాట్లు చేయాలి
- మెడికల్, అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి
- హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మే 28 (జనంసాక్షి) :** జూన్ 8న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో చేయాల్సిన ఏర్పాట్ల పై సచివాలయంలో హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. హైదరాబాద్ లో 185 సంవత్సరాలుగా ఉబ్బస వ్యాధిగ్రస్తులకు బత్తిని సోదరులు పంపిణీ చేస్తున్న చేప ప్రసాదం పై ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని, లక్షలాది మంది పాల్గొనే చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమంలో పోలీసులు పకడ్బందీ భద్రతా చర్యలు తీసుకోవాలని లా అండ్ ఆర్డర్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈసంవత్సరం చేప ప్రసాదం పంపిణీ కోసం 1.5 లక్షల చేప పిల్లలను ఏర్పాటు చేసినట్లు ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు తెలిపారు. చేప పిల్లల ఖర్చును నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటీ భరించాలని సూచించారు. వచ్చే భక్తులకు క్యూ లైన్ లో ఇబ్బందులు లేకుండా బారికేడ్లు ఏర్పాటు చేయాలని ,మహిళలకు వృద్ధులకు ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వీఐపీ పాస్ లు లిమిట్ గా పెట్టడం వల్ల సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని సూచించారు. చేప ప్రసాదం కోసం బయట రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉండడంతో వారికి సరిపడ తాగునీటి సౌకర్యాలు , టాయిలెట్స్ ఏర్పాటు , స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసే భోజన సౌకర్యాలకు ఇబ్బందులు లేకుండా వారికి జీహెచ్‌ఎంసీ నుండి సహకారం అందించాలని పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ కి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్ చుట్టూ పది పార్కింగ్ ప్రదేశాలు ఏరోటి చేసినట్టు వెల్లడించారు. చేప ప్రసాదం పంపిణీ జరిగే ప్రదేశాల్లో వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ,నాలుగు హెల్త్ క్యాంపులు ,నాలుగు అంబులెన్స్ లు ఏర్పాటు చేస్తున్నట్టు వైద్యాధికారులు తెలిపారు. చేప ప్రసాదం వేసే వాలంటీర్లకు సీపీఆర్ శిక్షణ ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. చేప ప్రసాదం కోసం టోకెన్ లకు అదనపు కౌంటర్ లు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఐ అండ్ పీఆర్ ఎప్పటికప్పుడు ప్రకటనలు ఇవ్వడం చేప ప్రసాదం కోసం వచ్చే సౌకర్యాలు తదితర వాటిపై చూసుకోవాలని తెలిపారు. లయన్స్ క్లబ్ , ఎన్‌సీసీ నుండి వాలంటీర్ లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. అన్ని డిపార్ట్మెంట్ లను కోఆర్డినేట్ చేసుకోవడానికి 20 ప్రాంతాల్లో ఒక ఆర్డీవో,ఒక అడిషనల్ కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. సమీక్షా సమావేశంలో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అడిషనల్ సిపి విక్రమ్ సింగ్ మాన్, సెంట్రల్ జోన్ డీసీపీ శిల్పవల్లి,రెవెన్యూ ,హెల్త్,ఫైర్, వాటర్ వర్క్ ఆర్ అండ్ బి , బత్తిని కుటుంబ సభ్యులు బత్తిని అమరనాథ్ గౌడ్ , గౌరీ శంకర్ ,చంద్రశేఖర్ ,శివ శంకర్ , సంతోష్ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహుడి దయతోనే ఇంతగా ఎదిగా

- ఆలయ పునఃప్రతిష్టలో పాల్గొన్న భట్టి



**ఖమ్మం, మే28 (జనంసాక్షి) :** ఖమ్మంజిల్లా ముదిగొండ మండలం యడవల్లి గ్రామంలో శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ పున:ప్రతిష్ఠ మహోత్సవం అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భూమి పూజ నిర్వహించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ. 4 కోట్ల 74 లక్షల 50 వేల రూపాయలను కేటాయించారు. పున:ప్రతిష్ఠ కార్యక్రమం అనంతరం డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. దశాబ్దాలుగా లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం ఆరాధ్యదైవంగా ఉందన్నారు. ప్రతి ఎన్నికల సమయంలో ప్రచారం ఇక్కడ నుంచే మొదలు పెడతా అని, స్వామి వారి ఆశీస్సులతోనే తాను ఈస్థాయిలో ఉన్నానని చెప్పారు. దశాబ్దాలుగా లక్ష్మీనర సింహ స్వామి దేవాలయం ఆరాధ్యదైవంగా ఉంది. ప్రతి ఎన్నికల సమయంలో ప్రచారం ఇక్కడ నుంచే మొదలు పెడతా. రూ. 4 కోట్ల 74 లక్షల రూపాయలు దేవాలయ అభివృద్ధి కి కేటాయించాము. మీరందరూ గెలిపిస్తేనే నేను ఉప ముఖ్య మంత్రిని అయ్యాను. రాష్ట్ర ప్రజలం దరూ చల్లగా ఉండాలని ప్రజా ప్రభుత్వం మంచి పాలన అందిస్తుంది. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ పోతుంది. రాష్ట్రంలో ఉన్న మహిళలకు వడ్డీ లేని రుణం కింద 20 వేల కోట్ల రూపాయలు ఇస్తుంది. 22 వేల కోట్ల రూపాయలు రెండు లక్షల లోపు రైతులకు రుణమాఫీ చేశాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వారికి రూ.12 వేలు ఇస్తున్నాం' అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి ఎన్నికల కార్యక్రమం ఇక్కడి నుంచే మొదలు పెట్టా. శ్రీయోగనంద లక్ష్మిూ నరసింహ స్వామి ఆశీస్సులతో నేను ఈస్థాలో ఉన్నా. లక్ష్మిూ నరసింహ స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలకు ఉండాలి. ప్రజా సంక్షేమం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుంది. పేద ప్రజలకు గ్యాస్, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్ లాంటి పథకాలు ఈ ప్రభుత్వం అందజేస్తుంది. రైతు భరోసా, రుణమాఫీ, ఆత్మీయ భరోసా పథకాలను ప్రభుత్వం అందజేస్తుంది. పేద ప్రజలకు ఇందిరా గిరి ఆవాస్ యోజన పథకం కూడా ఉంది' అని డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

# సరిహద్దు రాష్ట్రాల్లో నేడు మాక్ డ్రిల్స్

- హర్యానాలో రాత్రికి బ్లాక్ అవుట్

**న్యూఢిల్లీ, మే 28 (జనంసాక్షి) :** సరిహద్దు రాష్ట్రాల్లో మరోమారు గురువారం మాక్ డ్రిల్స్ నిర్వహించ బోతున్నారు. పాక్‌తో యుద్ధం ఆగినా.. రెండు దేశాల మధ్య పరిస్థితులు మాత్రం నివురుగప్పిన నిప్పులాగే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే మాక్ డ్రిల్స్ మళ్లీ మొదలవ్వనున్నాయి. గురువారం పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. గుజరాత్, రాజస్థాన్, పంజాబ్, జమ్మూకాశ్మీర్‌లలో అధికారులు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. హర్యానా ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ' ఆపరేషన్ షీల్డ్' పేరిట మాక్ డ్రిల్స్ నిర్వహించనుంది. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి మాక్ డ్రిల్ మొదలవుతుంది. మొత్తం 22 జిల్లాల్లో అధికారులు మాక్ డ్రిల్స్ నిర్వహించ నున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితులకు సిద్ధంగా ఉండటం కోసం ఈ మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. హర్యానాలోని కీలక ప్రాంతాల్లో రాత్రి 8 గంటల సమయంలో 15 నిమిషాల పాటు- బ్లాక్ అవుట్ ఉండనుంది. విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో నిలిచిపోనుంది. అయితే, హాస్పిటల్స్, ఫైర్ స్టేషన్స్, పోలీస్ స్టేషన్స్‌కు ఇందులో మినహాయింపు ఉంది.పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదులకు, వారికి సాయం చేస్తున్న పాకిస్తాన్‌కు సరైన విధంగా బుద్ధి చెప్పడానికి భారత ప్రభుత్వం సిద్ధమైంది. భారత ప్రజలకు యుద్ధం జరగొచ్చంటూ హింట్ ఇచ్చేసింది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించింది. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదుల ఏరివేత మొదలెట్టింది. మే 7వ తేదీన పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై ఎయిర్‌ఫోర్స్ దాడులు చేసింది. దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు చనిపోయారు. ఉగ్రవాదుల్ని చంపటంతో పాకిస్తాన్ తట్టుకోలేకపోయింది. యుద్ధానికి కాలు దువ్వింది. 3 రోజుల పాటు యుద్ధం జరిగింది. రెండు దేశాల మధ్య జరిగిన ఈ యుద్ధంలో పాక్ దారుణంగా దెబ్బతింది. చివరకు కాళ్ల బేరానికి వచ్చింది.



# ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ నివాళి

- ఘాట్ వద్ద పలువురు శ్రద్ధాంజలి

**హైదరాబాద్, మే28 (జనంసాక్షి) :** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్‌రామ్‌లు నివాళి అర్పించారు. తెలుగు ప్రజలకు ఆయన చేసిన సేవలను వారు గుర్తుచేసుకున్నారు. ప్రముఖుల రాక సందర్భంగా ఎన్టీఆర్ ఘాట్ వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు- చేశారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద నందమూరి రామకృష్ణ, సినీ దర్శకుడు వైవీఎస్ చౌదరి నివాళి అర్పించారు. నందమూరి అభిమానులు, తెదేపా నేతలు అక్కడికి తరలివచ్చారు. తండ్రికి నివాళి సందర్భంగా తనయుడు రామకృష్ణ ఉద్వేగానికి లోనయ్యారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి పురస్కరించుకుని పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. హైదరాబాద్ ఎన్టీఆర్ ఘాట్ వద్ద మాజీ టిడిపి నేతలు శ్రద్ధాంజలి ఘటించారు. ప్రపంచ ఖ్యాతి గడించిన ఏకైక తెలుగు బిడ్డ ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎన్టీఆర్‌కు భారతరత్న వచ్చేలా కృషి చేస్తామన్నారు. రాజకీయాల్లో, సినిమాల్లో ఆయనకు తారాస్థాయిలో అభిమానులున్నారు. మరోవైపు ఎన్టీఆర్ జయంతి వేళ ఆయన అభిమానులు, తెదేపా కార్యకర్తలు ఎన్టీఆర్ ఘాట్ వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. ఆయన సమాధిపై పుష్పగుచ్ఛాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఎన్టీఆర్ అంటే ఓ ప్రభంజనం అని.. ఆయనో సంచలనం అని అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... తెలుగు దేశం పార్టీ స్థాపించి దేశ రాజకీయాల్లో తెలుగు వారి సత్తా చాటిన రాజకీయ యోధుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగు జాతి చరిత్ర ఉన్నంత కాలం ఎన్టీఆర్ చరిత్ర నిలిచిపోతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.

# పోలీసుల కళ్లుగప్పి రిమాండ్ ఖైదీ పరార్

**జగిత్యాల, మే 28 (జనంసాక్షి) :** పోలీసులను ఓ రిమాండ్ ఖైదీ బురడీ కొట్టించాడు. కోర్టు ఆవరణలో కుటుంబసభ్యులతో మాట్లాడుతూనే.. పోలీసుల కండ్లుగప్పి పరారయ్యాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లాలో చోటు చేసుకుంది. పరారీలో ఉన్న నిందితుడు కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. కుటుంబసభ్యులను వివరాలు అడిగి పలు ప్రాంతాల్లో వెతుకుతున్నారు. కస్టడీ నుంచి ఖైదీ తప్పించుకోవడం జగిత్యాల జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జగిత్యాల సబ్ జైలులో పెగడపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన జున్ను ప్రసాద్ రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. గల్ఫ్ పంపిస్తానని మోసం చేసిన కేసుల్లో అరెస్ట్ అయి జగిత్యాల సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఇటీవలే అతడిపై కొడిమ్యాల పోలీస్ స్టేషన్‌లో మరో కేసు నమోదైంది. జగిత్యాల సబ్ జైలులో ఉన్న ప్రసాద్‌ను విచారణలో భాగంగా మంగళవారం కొడిమ్యాల పోలీసులు పీటీ వారెంట్‌తో తీసుకెళ్లి జగిత్యాల కోర్టులో హాజరుపర్చారు. కేసు పరిశీలించిన మెజిస్ట్రేట్ నిందితుడు ప్రసాద్‌కు రిమాండ్ విధించారు.

# 4కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం, మే28 (జనంసాక్షి) :** తెలంగాణలో డ్రగ్స్, గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా.. నిత్యం ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉంది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా.. వీటి రవాణా మాత్రం ఆగడంలేదు. ఈజీ మనీకి అలవాటు పడ్డ వారు గంజాయిని రవాణా చేస్తున్నారు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. పక్కా సమాచారంతో బుధవారం జూలూరుపాడు మండలంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి 8.30 క్వింటాళ్ల గంజాయి పట్టుకున్నారు. అనంతరం తొమ్మిది మంది సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన గంజాయి ధర మార్కెట్ లో రూ.4 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయి ముఠాపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370